# శివసహస్రనామాలు

రచయిత

దేవరకొండ శేషగిరిరావు

ప్రచురణ

**కార్యనిర్వహణాధికారి**

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.**

**2021**

# SIVA SAHASRANAMALU

By
**Devarakonda Seshagiri Rao**

T.T.D. Religious Publications Series No.265

© All Rights Reserved.

First Edition: 2004
Re-print: 2016, 2021

Copies: 2,000

**Published by :**
**Dr. K.S. Jawahar Reddy, I.A.S.,**
Executive Officer.
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

**Printed at :**
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati.

# ముందుమాట

మహాభారతం, అనుశాసనిక పర్వంలో విష్ణు సహస్రనామాలతో పాటు శివ సహస్రనామాలను కూడా వేదవ్యాస మహర్షి పొందుపరచినాడు. విష్ణు సహస్రనామాలను భీష్ముడు ధర్మరాజుకు శ్రీకృష్ణుని సమక్షంలో బోధించాడు. శివ సహస్రనామాలను శ్రీకృష్ణుడు భీష్ముని ఎదుట ధర్మరాజుకు ఉపదేశించినాడు. అలా చెప్పడానికి కారణం శ్రీకృష్ణుడు గొప్ప శివభక్తుడగుటయే! కనుకనే శ్రీకృష్ణుని మించిన శివభక్తుడు, పరమశివుని మించిన విష్ణుభక్తుడు లేడని జగత్ప్రసిద్ధి.

ఒకే పర్వంలో విష్ణు, శివ సహస్రనామాలను క్రోడీకరించడం హరిహరులకు అభిన్నత్వం, ఏకత్వం చూపడానికే భక్తులు ఎవరి ఇష్టాన్ని బట్టి వారు సాధన చేసుకోవడం ఈ హైందవ ధర్మంలోని విశిష్టత. భక్తులు శివ సహస్రనామాలను, విష్ణు సహస్రనామాలను రెండింటిని పఠించి తరించాలని వేదవ్యాస భగవానుని ఆశయం.

భగవానుని సాకార, సగుణ ఉపాసనలో శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం – అనే తొమ్మిది పద్ధతులు చెప్పబడినాయి. అందులో ఈ సహస్రనామ పారాయణం కీర్తనంలోకి వస్తుంది. పరమేశ్వరుని యొక్క అనంత గుణగణాల్ని నోరారా కీర్తించే భాగ్యం భక్తునికి కల్గుతుంది!

శ్రీకృష్ణ పరమాత్ముడు ఉచ్చరించిన ఈ సహస్రనామాలను ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ వేళైనా పఠించవచ్చు – పారాయణం చేయువచ్చు. ప్రతినామం అత్యంత మహిమాన్వితమైన ఒక్కొక్క మహామంత్రం, వేయినామాల ఈ మహామంత్ర ప్రయోజనం అవ్యక్తం, అనిర్వచనీయం, అనంతం కూడ.

ధర్మాచరణలో లోపాలు జరిగి పరమేశ్వరుని పట్ల అపరాధం జరిగినా, ఆ దోషాలనుండి రక్షించేది భగవన్నామ స్మరణమని చైతన్య మహాప్రభువులన్నారు. భగవన్నామాన్ని ఉచ్చరించడంలో పొరపాటు జరిగినా భావశుద్ధి ఉంటే ఫలం వస్తుందని తులసీ గోస్వామి వారన్నారు. వాల్మీకి 'రామ'కు బదులు 'మరా' అని తలక్రిందుగా ఉచ్చరించినా ఫలితం సిద్ధించి పరమ పుణ్యప్రదమైన మహాకావ్యాన్ని సంతరించ గలిగాడు.

యజ్ఞాలలో జపయజ్ఞాన్ని నేనని గీతలో శ్రీకృష్ణపరమాత్మ సెలవిచ్చాడు. నామ మహిమ వల్లనే విషం కూడా అమృతంగా మారిన కథ మీరాబాయి జీవితంలో జరిగింది. సముద్రాన్ని ఆంజనేయుడు దాటినా, వానరులు సేతువుని కట్టినా నామ జప ప్రభావం వల్లనే కదా!

రామదాసు, త్యాగరాజు, తులసీదాసు, కబీర్, నానక్, తుకారామ్ మొదలైనవారు నామ జపంవల్ల తరించిన వారుగా జగత్ప్రసిద్ధులు. ఇంకా అన్నమయ్య, క్షేత్రయ్య, పురందరదాసు ఇట్లా ఎందరో మహనీయులు నామామృతాన్ని కడుపార జుర్రిన పరమ భాగవతోత్తములు.

మహామనీషియైన నీలకంఠ పండితుని సంస్కృత శివ సహస్రనామ వ్యాఖ్యానానికి శ్రీ దేవరకొండ శేషగిరిరావుగారు తెనుగు అనువాదం చేశారు. ఈ శివ సహస్రనామాలను భక్తి ప్రపత్తులతో పారాయణం చేస్తూ, మనస్సనే కల్వంలో నూరుతూ, జన్మలను సార్థకం చేసికొందాం!

**కార్యనిర్వహణాధికారి**

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి.

# శివ సహస్రనామాలు

## జపయజ్ఞం

"యజ్ఞానాం జపయజ్ఞో స్మి"

–గీత, విభూతియోగం, 25 శ్లో.

బ్రహ్మాండపురాణంలో హయగ్రీవుడు అగస్త్యమహర్షికి చెప్పిన లలితా సహస్రనామాలు, భారతంలో భీష్ముడు అనుశాసనిక పర్వంలో ధర్మరాజునకు చెప్పిన విష్ణు సహస్ర నామాలు ప్రసిద్ధం. పైవాటికి వరుసగా భాస్కరరాయలు, శంకర భగవత్పాదులు వ్యాఖ్యానం చేశారు. ఆ వ్యాఖ్యానాలకు లెక్కకు మిక్కిలి అనువాదాలు. ఇక, భారతంలో అదే పర్వంలోనే శివసహస్రనామాలున్నాయి. భారతానికి గచ్ఛత్ వ్యాఖ్యానం చేసిన మహామనీషియైన నీలకంఠపండితుని వ్యాఖ్యకు ప్రస్తుతం అనువాదం అందిస్తున్నా.

ఒకే పర్వంలో విష్ణు, శివ సహస్రనామాలుండడం వింతగా లేదూ! వింతేమీ కాదు. శివ విష్ణువులకు అభేదం చూపడానికా? భేదం చూపడానికా? శివ భక్తులు శివసహస్రనామాలను, విష్ణుభక్తులు విష్ణుసహస్రనామాలను పఠించి తరించాలని వేదవ్యాసభగవానుని ఆశయం. కామకోటి స్వామివారు చెప్పినట్లుగా "ఒక వంతెన క్రింద అనేక స్తంభాలుంటే మనం దగ్గరగా చూచింది ఎత్తైనది, లావైనదిగా కన్పిస్తుంది. చివరి స్తంభం పొట్టిగా, సన్నగా కన్పిస్తుంది. కాని, అన్ని స్తంభాలూ ఒకే ఎత్తు, ఒకే లావుతో ఉంటాయి. అట్లాగే మనం దేనిని ప్రేమిస్తున్నామో అది ఘనంగా, దేనిని ద్వేషిస్తున్నామో అది అల్పంగా మామూలు జనానికి కన్పిస్తుంది. తత్త్వం తెలిసినవానికి రెండూ ఒకటే; భేదం చూడడు. అట్లాగే హరిహరులకు అభేదం." ఇక, భేద దృష్టి కలవారు కూడా తరించాలంటే విడివిడిగా దేవతలున్నారని చెప్పాలి. ఎవరి ఇష్టాన్ని బట్టి వారు సాధన చేసికోవడం ఈ మతంలోని ప్రత్యేకత!

ఇక, నామాలలో కథా, కమామీషూ ఏమీ ఉండదు. వట్టి స్తోత్రం ఉంటుంది. ఆ పరమేశ్వరుణ్ణి నిరాకారంగా, సాకారంగా వర్ణించే నామాలు ఉంటాయి. ఇదంతా ఎందుకు? ఆకారం లేనివాడని, నామం లేనివాడని చెప్పబడే ఆ నిర్గుణ నిరంజన పరబ్రహ్మం అందరికీ అందుబాటులో

ఉంటుందా? వాడి కొక నామాన్ని, వాడి కొక రూపాన్ని కల్పించి, చివరకు రూపం లేనివానిని, నామం లేనివానిని చేరుకోవడమే లక్ష్యంగా సర్వ భారతీయ వాఙ్మయం సాగింది. నిర్గుణుణ్ణి ధ్యానించాలన్నా, సగుణుణ్ణి ఆరాధించాలన్నా ముందుగా నామాన్ని పట్టుకోవాలి కదా! ఆ నిర్గుణ సగుణాలను కలిపే దుబాసీ (ద్విభాషి) వంటిది నామమని తులసీదాసుగారన్నారు. సగుణారాధననుండి నిర్గుణారాధనకు చేరుకోవాలన్నా, నిర్గుణారాధన నుండి సగుణారాధనకు రావాలన్నా నామాన్ని భజించక తప్పదు.

ఒక్క నామం చాలు కదా! ఇన్ని నామా లెందుకు? ఎవరికైనా ఒక్క పేరు ఉంటుంది కాని, వేలకొద్దీ పేర్లుంటాయా? అయితే ఎందుకు? ఒక్కొక్క నామంలో ఒక్కొక్క గుణవిశేషం ఉంటుంది. స్వామి అనంత కళ్యాణమూర్తి కదా! మన మనస్సు చెల్లాచెదరు కాకుండా ఉండాలంటే అర్థం తెలిసికొని ఆ నామాలను పఠిస్తే పై వాడిపై మనస్సు లగ్నమౌతుంది. ఏకాగ్రత ఉన్న ఉపాసకులకు ఒక్క నామమైనా చాలు. అసలు ఏ నామమూ లేకపోయినా ఇబ్బంది లేదు. ఒక కుండలో నూనెపోసి దానికి చిల్లి పెడితే నిరంతరంగా ధార వచ్చినట్లు నిరంతర ధ్యానధారాప్రవాహంలో మహోత్తమసాధకుడు ఉండిపోతాడు. మనవంటివారి కది సాధ్యమా? ఆ అవిచ్ఛిన్న ధారాప్రవాహం సిద్ధించాలంటే స్వామిని అనేక పుష్పాలతో పూజించాలి. ధూప దీపనైవేద్యాలతో షోడశోపచారాలూ చేయాలి. అందుకే పూజకు అంత అట్టహాసం. మనకొక్క పువ్వు చాలదు. ఒక్క నామం చాలదు. మనకు నామమాల కావాలి. అందుకే సహస్రనామావళి!

ఒక సందేహం. వచ్చిన నామమే మరల వస్తోంది, వచ్చిన అర్థమే మరల వస్తోంది. ఇది విసుగు కదా? – అని అడగవచ్చు. దీనికి నీలకంఠపండితుడు ముందుగానే సమాధానం చెప్పాడు వ్యాఖ్యలో.

రెండు భిన్నభిన్న శబ్దాలు ఒకే అర్థాన్ని అందించవచ్చు. ఒక్క శబ్దానికే రెండు మూడు అర్థాలు ఉండవచ్చు. ఉదాహరణకు 'హరి' అన్నా, 'హరు'డన్నా హరించేవాడని అర్థం. 'హృ' – అనే ధాతువునుండి ఆ శబ్దాలు పుట్టాయి. కాని, 'హరి' అంటే ఒక మూర్తి, 'హరుడంటే', ఒక మూర్తి గోచరిస్తున్నారు.

ఇక 'హరి' అనే శబ్దానికి 'విష్ణువు, సింహం' – వంటి నానార్థాలు గోచరిస్తున్నాయి. కనుక, అర్థం తేడా వుంది, వచ్చిన శబ్దమే మరల వచ్చినా, చెప్పినదే మరల చెప్పడమనే పునరుక్తి దోషం ఉండదు. ఇక, ప్రేమలో, ద్వేషంలో, భక్తిలో వాడిన పదాన్నే మళ్లీ వాడుతూవుంటాంకదా! అర్థం తేడా

ఉంది, వచ్చిన శబ్దమే మళ్లీ రావచ్చు. ఒకే ఒక శబ్దం రెండు మూడు సారులు వచ్చినా, అర్థం భిన్నంగా ఉండవచ్చు. కాబట్టి, చెప్పినదే మరల చెప్పడంలో పునరుక్తి దోషం ఉండదని అన్నాడు.

ఆ పైన, మంత్రాల్లో అర్థమొకటైనా, ఒక శబ్దం బదులు మరొక శబ్దం వాడ కూడదు. ఉదా:- అగ్నిహోత్రం, వహ్ని - అనే శబ్దాలు ఒకే తాత్పర్యాన్ని అందిస్తాయి. అంతమాత్రంచేత అగ్నిహోత్రానికి బదులు వహ్ని శబ్దం పెట్టి ఉచ్చరించకూడదు (వాడకూడదు). దీనివల్ల అదృష్టఫలం రాదని మీమాంసా శాస్త్రజ్ఞులంటారు. మంత్రా లెట్టివో, ఋషులు వ్రాసిన శ్లోకాలు అట్టివే! అనగా, మంత్రాల పట్ల ఎంత శ్రద్ధ ఉంచుతామో, ఋషులు వ్రాసిన శ్లోకాలపట్ల కూడా అంత శ్రద్ధ ఉంచడం మంచిది.

ఇక, సాకార, సగుణ ఉపాసనలో శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం - అని తొమ్మిది పద్ధతులున్నాయి. ఈ సహస్రనామపారాయణ కీర్తనంలోకి వస్తుంది. స్వామియొక్క అనంత గుణగణాలను నోరారా కీర్తించే భాగ్యం భక్తునికి కల్గుతుంది!

ఏమిటి భగవన్నామం యొక్క గొప్పతనం? ఒక మఱ్ఱిగింజలో చెట్టంతా ఇమిడినట్లుగా ఒక్క నామంలోనే ఆ పరమేశ్వరుడు బంధింపబడకపోయినా బంధింపబడి ఉంటాడు. ధర్మాచరణలో లోపాలు జరిగి, పరమేశ్వరుని పట్ల అపరాధం చేసినా, ఆ అపరాధంనుండి రక్షించేది నామమని చైతన్యమహాప్రభువు లన్నారు.

ఇక, నామాన్ని ఉచ్చరించడంలో పొరపాటు జరిగినా భావశుద్ధి ఉంటే ఫలం వస్తుందని తులసీగోస్వామివా రన్నారు. తలక్రిందుగా బీజాలు పడినా పొలంలో మొలకెత్తడం లేదా - అంటూ సమర్థించారు. వాల్మీకి 'రామ'కు బదులు 'మరా' అని ఉచ్చరించాడని విన్నాం కదా! భక్తిలేక సరిగా 'విష్ణవే' అని ఉచ్చరిస్తే స్వామి పలకడట! భక్తితో, ప్రీతితో 'విష్ణాయ' అని తప్పుగా పలికినా పలుకుతాడట! నామాన్ని, మంత్రాన్ని సరిగ్గా ఉచ్చరించాలని చెప్పే మాటకు ఇది భిన్నంగా తోచవచ్చు. భావశుద్ధిపై దృష్టి పెట్టండని హెచ్చరించడానికే తులసీదాసువంటి పెద్దలట్లా అన్నారని భావించాలి.

ఓ రామ! నీవు అయోధ్యావాసుల్ని త్రేతాయుగంలో ఉద్ధరించావు. ఇక, నీ నామమో ముల్లోకాలను తరింపచేస్తోంది. నీ కంటె నీ నామం గొప్పదయ్యా! - అంటూ హనుమ కీర్తించిన శ్లోకం అందరికీ తెలిసిందే:

"త్వయైకా తారితాఽయోధ్యా నామ్నా తు భువనత్రయమ్."

ఇంతకంటే నామ మహిమ గురించి ఏం చెప్పగలం? నామంవల్లనే విషం అమృతంగా మారిన కథ మీరాబాయి జీవితంలో వుంది. సముద్రాన్ని ఆంజనేయుడు దాటినా, వానరులు సేతువును కట్టినా దానివల్లనే కదా! ఇవి అందరికీ తెలిసిన సంగతులే!

''పనస జంబూ ద్రాక్ష ఫలరసములకన్న అధికమౌ నీ నామ మేమిరుచిరా!''- అని రామదాసు కీర్తించినా, నామం పాపాలను త్రవ్వే త్రవ్వుకోల వంటిదని అతడు పోల్చినా, వ్యభిచారిణికి పతివ్రతనడత తెలియనట్లు, నీపట్ల ప్రేమలేనివారికి నామరుచి తెలియదని త్యాగరాజస్వామి బల్లగ్రుద్ది చెప్పినా - అంతా నామంయొక్క గొప్పదనాన్నే చాటుతున్నాయి.

అందుకే యజ్ఞాలలో జపయజ్ఞాన్ని నేనని గీతలో శ్రీ కృష్ణపరమాత్మ సెలవిచ్చాడు. హింసాదిదోషాలు ఉండకపోడవంవల్ల, అత్యంత శుద్ధిహేతువు అవడంవల్ల జపయజ్ఞం - అనగా నామపారాయణం గొప్పదని భగవద్గీతకు వ్యాఖ్యానం వ్రాసిన మధుసూదన సరస్వతీస్వామివారు అన్నారు. ఈ నామజపానికి విధినిషేధాలంటూ ఏమీ లేవు. ఎవరైనా ఎప్పుడైనా నామాన్ని జపించి తరించవచ్చు. మోక్షాన్ని కోరేవారు త్రికరణశుద్ధిగా నామజపం చేస్తూఉండాలనీ, నీరు అంటని తామరాకులా పాపాలు అట్టివారిని అంటవని 'యోగచూడామణి' అనే ఉపనిషత్తు ఘోషిస్తోంది:

**''శుచిర్వాఽప్యశుచిర్వాఽపి యోజపేత్ ప్రణవం సదా,**
**న స లిప్యతి పాపేన పద్మపత్రమివాంభసా.''**

**''వచసా తజ్జపేన్నిత్యం వపుషా తత్ సమభ్యసేత్,**
**మనసా తజ్జపే న్నిత్యం తత్ పరంజ్యోతి రోమితి.''**

కర్మకాండ అనేక నియమాలతో కూడి ఉంటుంది. ఇందులో అదియేమీ లేదు. మిగిలిన యజ్ఞాలు జపయజ్ఞంలో పదహారవ వంతుకుకూడా సాటిరావని వసిష్ఠుని వాక్కు:

**''యే పాకయజ్ఞాః చత్వారో విధియజ్ఞ సమన్వితాః,**
**సర్వే తే జపయజ్ఞస్య కలాం నార్హంతి షోడశీమ్.''**

మామూలు యజ్ఞాలకంటే పదిరెట్లు జపయజ్ఞం గొప్పదని, వినబడీ వినబడకుండా జపంచేస్తే (ఉపాంశు జపం) వందగుణాలెక్కువని, మానసికంగా నామజపంచేస్తే వేయిరెట్లు ఎక్కువ ఫలాన్నిస్తుందనే మనువు మాటలు గుర్తించండి:

**"విధియజ్ఞాత్ జపయజ్ఞో విశిష్టో దశభి ర్గుణైః,**
**ఉపాంశు స్స్యాత్ శతగుణః సాహస్రో మానసః స్మృతః."**

ఇంతకుముందు చెప్పినదానికి ప్రమాణం అందిస్తున్నా. ఇతర యజ్ఞాలలో ఏదో ఒకరకమైన హింస ఉంది. ఇక్కడ హింసకు తావే లేదని భారతం బాహాటంగా చాటింది:

**"జపస్తు సర్వధర్మేభ్యః పరమో ధర్మ ఉచ్యతే,**
**అహింసయాచ భూతానాం జపయజ్ఞః ప్రవర్తతే."**

మిగిలిన యజ్ఞాలలో మందీ మార్బలం కావాలి. పుష్కలంగా ద్రవ్యం ఉండాలి. ఇది పూర్తిగా దానికి భిన్నమని శ్రీ శంకరులే వ్యాఖ్యానించారు; "హింసాది పురుషాంతర ద్రవ్యాంతర దేశకాలాది నియమానపేక్షత్వమాధిక్యే కారణమ్." అంటే మిగిలినవి ఫలానా దేశంలో, ఫలానాకాలంలో చేయాలనే నియమాలతో ఉంటాయి. దీనికి దేశకాలాలతో నిమిత్తం లేదని తాత్పర్యం.

వర్ణాలతోగాని, ఆశ్రమాలతోగాని, వయస్సుతోగాని సంబంధంలేకుండా అందరూ అన్నివేళలా దీన్ని జపించే అవకాశంకూడా ఈ నామజపంలో ఉంది. నందనారు, రవిదాసు, కణ్ణప్ప, తిరుప్పాణాళ్వారు, తిరుమంగయాళ్వారు, చోఖమేళుడు మొదలగు ఎందరో కడజాతికి చెందినవారు నామజపంచేసి తరించిన మహానుభావులు! మీరాబాయి, అవ్వయార్, ఆండాళ్ మొదలగు స్త్రీ రత్నాలు ఎందరో!

ముందుగా చెడు నడత ఉన్నా, జపంచేత, భక్తిచేత తమ తమ జీవితాలను దిద్దుకొన్న మహాత్ములెందరో! అజామీళ, రత్నాకర, తొండరడిప్పొడి ఆళ్వార్, బిల్వమంగళుడు - మొదలగువారి జీవితాలు ఇందుకు నిదర్శనం!

ఇన్ని వేదాలు వల్లిస్తేనే, ఇన్ని శాస్త్రాలు పఠిస్తేనే ముక్తి - అని ఏ గ్రంథమూ చెప్పలేదు. ఏ చదువూ లేకపోయినా, మన దృష్టిలో అక్షరంముక్క రాకపోయినా, కేవలం నామజపంవల్లనే తరించినవా రెందరో! కబీరు, నానక్, తుకారామ్ జీవితచరిత్రలు చూడండి! కేవల శాస్త్రపాండిత్యం కలవారి కంటే, వాళ్లు అనుభవజ్ఞానం పండిన పరమ భాగవతోత్తములు!

అసలు ఈ జపయజ్ఞానికి గురూపదేశం కూడా అవసరంలేదని బ్రహ్మాండ పురాణం:

"హరిసంకీర్తనస్యాస్య నోపదేశః కథంచన,
కింతు బ్రవీమి సౌమ్యత్వం కథయాస్యాశుచి ర్నహి.''
(నారద భక్తి సూత్రాలనుండి)

నామమహత్త్వాన్నిగూర్చి వందలకొలదీ మంత్రాలు, శ్లోకాలు ఉన్నాయి. అన్నీ వ్రాస్తే గ్రంథం పెరిగిపోతుంది. నామమహిమ గురించి పూర్తిగా తెలియాలంటే శ్రీ కుందుర్తి నరసయ్యగారు వ్రాసిన నామమహిమార్ణవం చదవండి.!

నామమనే నౌకను పట్టుకొని ఎందరో ఈ గడ్డపై తరించారు. ఎందరినో తరింపచేశారు. ఒకరా? ఇద్దరా? ఏనాటినుండో! అస్సామ్ సంతతిని ఉఱ్ఱూతలూగించిన శంకరదేవ్, వంగదేశాన్ని పులకితం చేసిన చైతన్య మహాప్రభువు, మహమ్మదీయమహాప్రవాహానికి నామమనే అడ్డుకట్టవేసి ఉత్తరదేశాన్ని రక్షించిన తులసీదాసు, పాండురంగవిఠలస్వామి చరణసేవలో చంద్రభాగాతరంగాలలో తలమున్కలైన సక్కుబాయి, తుకారాం, నామదేవ్, జ్ఞానదేవ్, జానాబాయి, ఘోరాకుంభార్ మొదలగువారు, గుజరాత్ రాష్ట్రంలో నామజపం అనే పంటను పండించిన నరసీ మెహతా, రాజస్థాన్‌ను నామగానామృతంతో తడిపిన మీరాబాయి, దక్షిణభారతాన్ని నామఘోషలో ముంచిన పన్నిద్దరు వైష్ణవ ఆళ్వార్లు, అఱువది ముగ్గురు శైవనాయనార్లు, ఇక, మన అన్నమయ్య, క్షేత్రయ్య, త్యాగయ్య, రామదాసు, తూము నరసింహదాసు మొదలగు భక్తాగ్రగణ్యులు, కర్ణాటక ప్రాంతానికి కర్ణాభరణాలైన పురందరదాసు, జగన్నాథదాసు, శ్రీపాదరాయలు - ఇట్లా ఎందరో నామామృతాన్ని కడుపార జుఱ్ఱిన పరమభాగవతోత్తములు! కొన్ని కోట్ల ప్రజానీకానికి ఊరట కల్పించారు. ఈ మహనీయ సంస్కృతిని నిలబెట్టారు!

భారతంలో, అనుశాసనికపర్వం పదునేడవ అధ్యాయంలో శ్రీకృష్ణుడు ధర్మరాజునకు ఈ నామాలను ఉపదేశించాడు. శ్రీకృష్ణునకు ఉపమన్యువు ఉపదేశించాడు. ఆ ఉపమన్యువు తండి మహర్షి నుండి సంగ్రహించాడు. తండి మహర్షి ప్రజాపతి నుండి గ్రహించాడు. సహస్రాధికములైన నామాలను ఉపాసించినవాడు తండి మహర్షి! వాటి నుండి కుదింపబడిన నామాలే శివ సహస్రనామాలు. ఇట్లా పరంపరాగతంగా వచ్చిన నామాలను భక్తి ప్రపత్తులతో పారాయణ చేస్తూ, మనస్సనే కల్వంలో నూరుతూ, జన్మలను సార్థకం చేసికొందాం!

* * *

శ్రీ మహాగణాధిపతయే నమః
ఓం నమో భగవతే వేదవ్యాసాయ

# శివ సహస్రనామాలు

## (భారతం-అనుశాసనికపర్వం-17వ అధ్యాయం)

ఓమ్ స్థిరః స్థాణుః ప్రభు ర్భీమః ప్రవరో వరదో వరః,
సర్వాత్మా సర్వవిఖ్యాతః సర్వః సర్వకరో భవః. 1

జటీ చర్మీ శిఖ ండీ చ సర్వాంగః సర్వభావనః,
హరశ్చ హరిణాక్షశ్చ సర్వభూతహరః ప్రభుః. 2

ప్రవృత్తిశ్చ నివృత్తిశ్చ నియతః శాశ్వతో ధ్రువః,
శ్మశానవాసీ భగవాన్ ఖచరో గోచరోఽర్దనః. 3

అభివాద్యో మహాకర్మా తపస్వీ భూతభావనః,
ఉన్మత్తవేషప్రచ్ఛన్నః సర్వలోకప్రజాపతిః. 4

మహారూపో మహాకాయో వృషరూపో మహాయశాః,
మహాత్మా సర్వభూతాత్మా విశ్వరూపో మహాహనుః. 5

లోకపాలోఽంతర్హితాత్మా ప్రసాదో హయగర్దభిః,
పవిత్రం చ మహాంశ్చైవ నియమో నియమాశ్రితః. 6

సర్వకర్మా స్వయంభూతః ఆది రాదికరో నిధిః,
సహస్రాక్షో విశాలాక్షః సోమో నక్షత్రసాధకః. 7

చంద్రః సూర్యః శనిః కేతుఃగ్రహో గ్రహపతి ర్వరః,
అత్రి రత్ర్యానమస్కర్తా మృగబాణార్పణో నఘః. 8

మహాతపా ఘోరతపా అదీనో దీనసాధకః,
సంవత్సరకరో మంత్రః ప్రమాణం పరమంతపః. 9

యోగీ యోజ్యో మహాబీజో మహారేతా మహాబలః,
సువర్ణరేతాః సర్వజ్ఞః సుబీజో బీజవాహనః. 10

దశబాహు స్త్వనిమిషో నీలకంఠ ఉమాపతిః,
విశ్వరూపః స్వయంశ్రేష్ఠో బలవీరోఽ బలోగణః. 11

గణకర్తా గణపతిః దిగ్వాసాః కామ ఏవ చ,
మంత్రవి త్పరమో మంత్రః సర్వభావకరో హరః. 12

కమండలుధరో ధన్వీ బాణహస్తః కపాలవాన్,
అశనీ శతఘ్నీ ఖడ్గీ పట్టిశీ చాయుధీ మహాన్. 13

స్రువహస్తః సురూపశ్చ తేజ స్తేజస్కరో నిధిః,
ఉష్ణీషీ చ సువక్త్రశ్చ ఉదగ్రో వినత స్తథా. 14

దీర్ఘశ్చ హరికేశశ్చ సుతీర్థః కృష్ణ ఏవ చ,
శృగాలరూపః సిద్ధార్థో ముండః సర్వశుభంకరః. 15

అజశ్చ బహురూపశ్చ గంధధారీ కపర్ద్యపి,
ఊర్ధ్వరేతా ఊర్ధ్వలింగః ఊర్ధ్వశాయీ నభఃస్థలః. 16

త్రిజటీ చీరవాసాశ్చ రుద్రః సేనాపతి ర్విభుః,
అహశ్చరో నక్తంచర స్తిగ్మమన్యుః సువర్చసః. 17

గజహా దైత్యహా కాలో లోకధాతా గుణాకరః,
సింహశార్దూలరూపశ్చ ఆర్ద్రచర్మాంబరావృతః. 18

కాలయోగీ మహానాదః సర్వకామ శ్చతుష్పథః,
నిశాచరః ప్రేతచారీ భూతచారీ మహేశ్వరః. 19

బహుభూతో బహుధరః స్వర్భాను రమితో గతిః,
నృత్యప్రియో నిత్యనర్తో నర్తకః సర్వలాలసః. 20

ఘోరో మహాతపాః పాశో నిత్యో గిరిరుహో నభః,
సహస్రహస్తో విజయో వ్యవసాయో హ్యతంద్రితః. 21

అధర్షణో ధర్షణాత్మా యజ్ఞహా కామనాశకః,
దక్షయాగాపహారీ చ సుసహో మధ్యమ స్తథా, 22

తేజోఽపహారీ బలహా ముదితోఽర్థోఽ జితోఽ వరః,
గంభీరఘోషో గంభీరో గంభీరబలవాహనః. 23

న్యగ్రోధరూపో న్యగ్రోధో వృక్షకర్ణస్థితి ర్విభుః,
సుతీక్ష్ణదశనశ్చైవ మహాకాయో మహాననః. 24

విష్వక్సేనో హరి ర్యజ్ఞః సంయుగాపీడవాహనః,
తీక్ష్ణతాపశ్చ హర్యశ్వః సహాయః కర్మకాలవిత్. 25

విష్ణుప్రసాదితో యజ్ఞః సముద్రో బడబాముఖః,
హుతాశన సహాయశ్చ ప్రశాంతాత్మా హుతాశనః. 26

ఉగ్రతేజా మహాతేజా జన్యో విజయకాలవిత్,
జ్యోతిషామయనం సిద్ధిః సర్వవిగ్రహ ఏవ చ. 27

శిఖీ ముండీ జటీ జ్వాలీ మూర్తిజో మూర్ధగో బలీ,
వైణవీ పణవీ తాలీ ఖలీ కాలకటంకటః. 28

నక్షత్రవిగ్రహమతి ర్గుణబుద్ధి ర్లయో గమః,
ప్రజాపతి ర్విశ్వబాహుః విభాగః సర్వగో ముఖః. 29

విమోచనః సుసరణో హిరణ్యకవచోద్భవః,
మేఢ్రజో బలచారీ చ మహీచారీ స్రుత స్తథా. 30

సర్వతూర్యనినాదీ చ సర్వాతోద్యపరిగ్రహః,
వ్యాళరూపో గుహావాసీ గుహో మాలీ తరంగవిత్, 31

త్రిదశః త్రికాలధృక్ కర్మ సర్వబంధవిమోచనః,
బంధన స్త్వసురేంద్రాణాం యుధి శత్రువినాశనః. 32

సాంఖ్యప్రసాదో దుర్వాసాః సర్వసాధు నిషేవితః,
ప్రస్కందనో విభాగజ్ఞో హ్యతుల్యో యజ్ఞభాగవిత్. 33

సర్వవాసః సర్వచారీ దుర్వాసా వాసవోఽమరః,
హైమో హేమకరోఽయజ్ఞః సర్వధారీ ధరోత్తమః. 34

లోహితాక్షో మహాక్షశ్చ విజయాక్షో విశారదః,
సంగ్రహో నిగ్రహః కర్తా సర్పచీరనివాసనః. 35

ముఖ్యోఽముఖ్యశ్చ దేహశ్చ కాహలిః సర్వకామదః,
సర్వకాల ప్రసాదశ్చ సుబలో బలరూపధృక్. 36

సర్వకామవరశ్చైవ సర్వదః సర్వతోముఖః,
ఆకాశనిర్విరూపశ్చ నిపాతీ హ్యవశః ఖగః. 37

రౌద్రరూపోఽంశు రాదిత్యో బహురశ్మిః సువర్చసీ,
వసువేగో మహావేగో మనోవేగో నిశాచరః. 38

సర్వవాసీ శ్రియావాసీ ఉపదేశకరోఽకరః,
ముని రాత్మానిరాలోకః సంభగ్నశ్చ సహస్రదః. 39

పక్షీ చ పక్షరూపశ్చ అతిదీప్తో విశాంపతిః,
ఉన్మాదో మదనః కామో హ్యశ్వత్థోఽర్థకరో యశః. 40

వామదేవశ్చ వామశ్చ ప్రాగ్దక్షిణశ్చ వామనః,
సిద్ధయోగీ మహర్షిశ్చ సిద్ధార్థః సిద్ధసాధకః. 41

భిక్షుశ్చ భిక్షురూపశ్చ విపణో మృదు రవ్యయః,
మహాసేనో విశాఖశ్చ షష్టిభాగో గవాంపతిః. 42

వజ్రహస్తశ్చ విష్కంభీ చమూస్తంభన ఏవ చ,
వృత్తావృత్తకర స్తాలో మధు ర్మధుకలోచనః. 43

వాచస్పత్యో వాజసనో నిత్యమాశ్రమపూజితః,
బ్రహ్మచారీ లోకచారీ సర్వచారీ విచారవిత్. 44

ఈశాన ఈశ్వరః కాలో నిశాచారీ పినాకవాన్,
నిమిత్తస్థో నిమిత్తం చ నంది ర్నందికరో హరిః. 45

నందీశ్వరశ్చ నందీ చ నందనో నందివర్ధనః,
భగహారీ నిహంతా చ కాలో బ్రహ్మో పితామహః. 46

చతుర్ముఖో మహాలింగః చారులింగ స్తథైవ చ,
లింగాధ్యక్షః సురాధ్యక్షో యోగాధ్యక్షో యుగావహః. 47

బీజాధ్యక్షో బీజకర్తా అధ్యాత్మానుగతో బలః,
ఇతిహాసః సకల్పశ్చ గౌతమోఽథ నిశాకరః. 48

దంభో హ్యదంభో వైదంభో వశ్యో వశకరః కలిః,
లోకకర్తా పశుపతిః మహాకర్తా హ్యనౌషధః. 49

అక్షరం పరమం బ్రహ్మ బలవాన్ శక్ర ఏవ చ,
నీతిర్ హ్యనీతిః శుద్ధాత్మా శుద్ధో మాన్యో గతాగతః. 50

బహుప్రసాదః సుస్వప్నో దర్పణోఽథ త్వమిత్రజిత్,
వేదకారో మంత్రకారో విద్వాన్ సమరమర్దనః. 51

మహామేఘనివాసీ చ మహాఘోరో వశీ కరః,
అగ్నిజ్వాలో మహాజ్వాలో హ్యతిధూమ్రో హుతో హవిః. 52

వృషణః శంకరో నిత్యం వర్చస్వీ ధూమకేతనః,
నీల స్తథాంగలుబ్ధశ్చ శోభనో నిరవగ్రహః. 53

స్వస్తిదః స్వస్తిభావశ్చ భాగీ భాగకరో లఘుః,
ఉత్సంగశ్చ మహాంగశ్చ మహాగర్భపరాయణః. 54

కృష్ణవర్ణః సువర్ణశ్చ ఇంద్రియం సర్వదేహినామ్,
మహాపాదో మహాహస్తో మహాకాయో మహాయశాః. 55

మహామూర్ధా మహామాత్రో మహానేత్రో నిశాలయః,
మహాంతకో మహాకర్ణో మహోష్ఠశ్చ మహాహనుః. 56

మహానాసో మహాకంబుః మహాగ్రీవః శ్మశానభాక్,
మహావక్షా మహోరస్కో హ్యంతరాత్మా మృగాలయః. 57

లంబనో లంబితోష్ఠశ్చ మహామాయః పయోనిధిః,
మహాదంతో మహాదంష్ట్రో మహాజిహ్వో మహాముఖః. 58

మహానఖో మహారోమా మహాకోశో మహాజటః,
ప్రసన్నశ్చ ప్రసాదశ్చ ప్రత్యయో గిరిసాధనః. 59

స్నేహనోఽస్నేహనశ్చైవ హ్యజితశ్చ మహామునిః,
వృక్షాకారో వృక్షకేతుః అనలో వాయువాహనః. 60

గండలీ మేరుధామా చ దేవాధిపతిరేవ చ,
అథర్వశీర్షః సామాస్యః ఋక్సహస్రామితేక్షణః. 61

యజుః పాదభుజో గుహ్యః ప్రకాశో జంగమ స్తథా,
అమోఘార్థః ప్రసాదశ్చ అభిగమ్యః సుదర్శనః. 62

ఉపకారః ప్రియః సర్వః కనకః కాంచనచ్ఛవిః,
నాభి ర్నందికరో భావః పుష్కరస్థపతిః స్థిరః. 63

ద్వాదశః స్త్రాసన శ్చాద్యో యజ్ఞో యజ్ఞసమాహితః,
నక్తం కలిశ్చ కాలశ్చ మకరః కాలపూజితః. 64

సగుణో గణకారశ్చ భూతవాహనసారథిః,
భస్మశయో భస్మగోప్తా భస్మభూతః తరు ర్గణః. 65

లోకపాల స్తథాఽలోకో మహాత్మా సర్వపూజితః,
శుక్లః స్త్రిశుక్లః సంపన్నః శుచి ర్భూతనిషేవితః. 66

ఆశ్రమస్థః క్రియావస్థో విశ్వకర్మమతి ర్వరః,
విశాలశాఖః తామ్రోష్ఠో హ్యంబుజాలః సునిశ్చలః. 67

కపిలః కపిశః శుక్లః అయుశ్చైవ పరోఽపరః,
గంధర్వో హ్యదితిః తార్క్ష్యః సువిజ్ఞేయః సుశారదః. 68

పరశ్వధాయుధో దేవో హ్యనుకారీ సుబాంధవః,
తుంబవీణో మహాక్రోధ ఊర్ధ్వరేతా జలేశయః. 69

ఉగ్రో వంశకరో వంశో వంశనాదో హ్యనిందితః,
సర్వాంగరూపో మాయావీ సుహృదో హ్యనిలోఽనలః. 70

బంధనో బంధకర్తా చ సుబంధనవిమోచనః,
సయజ్ఞారిః సకామారిః మహాదంష్ట్రో మహాయుధః. 71

బహుధా నిందితః శర్వః శంకరః శంకరోఽధనః,
అమరేశో మహాదేవో విశ్వదేవః సురారిహా. 72

అహిర్బుధ్న్యోఽనిలాభశ్చ చేకితానో హవి స్తథా,
అజైకపాచ్చ కాపాలీ త్రిశంకు రజితః శివః. 73

ధన్వంతరిః ధూమకేతుః స్కందో వైశ్రవణ స్తథా,
ధాతా శక్రశ్చ విష్ణుశ్చ మిత్ర స్త్వష్టా ధ్రువో ధరః. 74

ప్రభావః సర్వగో వాయు రర్యమా సవితా రవిః,
ఉషంగుశ్చ విధాతా చ మాంధాతా భూతభావనః. 75

విభు ర్వర్ణవిభావీ చ సర్వకామగుణావహః,
పద్మనాభో మహాగర్భ శ్చంద్రవక్త్రో<u>ఽ</u> నిలో<u>ఽ</u> నలః. 76

బలవాంశ్చోపశాన్తశ్చ పురాణః పుణ్యచంచు రీ,
కురుకర్తా కురువాసీ కురుభూతో గుణౌషధః. 77

సర్వాశయో దర్భచారీ సర్వేషాం ప్రాణినాం పతిః,
దేవదేవః సుఖాసక్తః సదసత్ సర్వరత్నవిత్. 78

కైలాసగిరివాసీ చ హిమవద్గిరిసంశ్రయః,
కూలహారీ కూలకర్తా బహువిద్యో బహుప్రదః. 79

వణిజో వర్ధకీ వృక్షో వకుళ శ్చందనశ్ఛదః,
సారగ్రీవో మహాజత్రు రలోలశ్చ మహౌషధః. 80

సిద్ధార్థకారీ సిద్ధార్థః ఛందోవ్యాకరణోత్తరః,
సింహనాదః సింహదంష్ట్రః సింహగః సింహవాహనః. 81

ప్రభావాత్మా జగత్కాల స్థాలో లోకహిత స్తరుః,
సారంగో నవచక్రాంగః కేతుమాలీ సభావనః. 82

భూతాలయో భూతపతి రహోరాత్ర మనిందితః,
వాహితా సర్వభూతానాం నిలయశ్చ విభు ర్భవః. 83

అమోఘః సంయతో హ్యశ్వో భోజనః ప్రాణధారణః,
ధృతిమాన్ మతిమాన్ దక్షః సత్కృతశ్చ యుగాధిపః. 84

గోపాలిః గోపతి ర్గ్రామో గోచర్మవసనో హరిః,
హిరణ్యబాహుశ్చ తథా గుహాపాలః ప్రవేశినామ్. 85

ప్రకృష్టారిః మహాహర్షో జితకామో జితేంద్రియః,
గాంధారశ్చ సువాసశ్చ తపఃసక్తో రతి ర్నరః. 86

మహాగీతో మహానృత్యో హ్యప్సరోగణ సేవితః,
మహాకేతుః మహాధాతుః నైకసానుచర శ్చలః. 87

ఆవేదనీయ ఆదేశః సర్వగంధసుఖావహః,
తోరణ స్తారణో వాతః పరిధీ పతిఖేచరః. 88

సంయోగో వర్ధనో వృద్ధో హ్యాతివృద్ధో గుణాధికః,
నిత్య ఆత్మసహాయశ్చ దేవాసురపతిః పతిః. 89

యుక్తశ్చ యుక్తబాహుశ్చ దేవో దివి సుపర్వణః,
ఆషాఢశ్చ సుషాఢశ్చ ధ్రువోఽథ హరిణో హరః. 90

వపు రావర్తమానేభ్యో వసుశ్రేష్ఠో మహాపథః,
శిరోహారీ విమర్శశ్చ సర్వలక్షణలక్షితః. 91

అక్షశ్చ రథయోగీ చ సర్వయోగీ మహాబలః,
సమామ్నాయోఽసమామ్నాయః తీర్థదేవో మహారథః. 92

నిర్జీవో జీవనో మంత్రః శుభాక్షో బహుకర్కశః,
రత్నప్రభూతో రక్తాంగో మహార్ణవ నిపానవిత్. 93

మూలం విశాలో హ్యమృతో వ్యక్తావ్యక్తః తపోనిధిః,
ఆరోహణోఽధిరోహశ్చ శీలధారీ మహాయశాః. 94

సేనాకల్పో మహాకల్పో యోగో యుగకరో హరిః,
యుగరూపో మహారూపో మహానాగహనో వధః. 95

న్యాయనిర్వాపణః పాదః పండితో హ్యచలోపమః,
బహుమాలో మహామాలః శశీహరసులోచనః. 96

విస్తారో లవణః కూపః త్రియుగః సఫలోదయః,
త్రిలోచనో విషణ్ణాంగో మణివిద్ధో జటాధరః. 97

బిందు ర్విసర్గః సుముఖః శరః సర్వాయుధః సహః,
నివేదనః సుఖాజాతః సుగంధారో మహాధనుః. 98

గంధపాలీ చ భగవాన్ ఉత్థానః సర్వకర్మణామ్,
మంథానో బహులో వాయుః సకలః సర్వలోచనః. 99

తలస్తాలః కరస్థాలీ ఊర్ధ్వసంహననో మహాన్,
ఛత్రం సుచ్ఛత్రోవిఖ్యాతో లోకః సర్వాశ్రయః క్రమః. 100

ముండో విరూపో వికృతో దండీ కుండీ వికుర్వణః,
హర్యక్షః కకుభో వజ్రీ శతజిహ్వః సహస్రపాత్. 101

సహస్రమూర్ధా దేవేంద్రః సర్వదేవమయో గురుః,
సహస్రబాహుః సర్వాంగః శరణ్యః సర్వలోకకృత్. 102

పవిత్రం త్రికకున్మంత్రః కనిష్ఠః కృష్ణపింగళః,
బ్రహ్మదండవినిర్మాతా శతఘ్నీపాశశక్తిమాన్. 103

పద్మగర్భో మహాగర్భో బ్రహ్మగర్భో జలోద్భవః,
గభస్తిః బ్రహ్మకృత్ బ్రహ్మీ బ్రహ్మవిత్ బ్రాహ్మణో గతిః. 104

అనంతరూపో నైకాత్మా తిగ్మతేజాః స్వయంభువః,
ఊర్ధ్వగాత్మా పశుపతిః వాతరంహో మనోజవః. 105

చందనీ పద్మనాళాగ్రః సురభ్యుత్తరణో నరః,
కర్ణికార మహాస్రగ్వీ నీలమౌళిః పినాకధృత్. 106

ఉమాపతి రుమాకాంతో జాహ్నవీధృత్ ఉమాధవః,
వరో వరాహో వరదో వరేణ్యః సుమహాస్వనః. 107

మహాప్రసాదో దమనః శత్రుహా శ్వేతపింగళః,
పీతాత్మా పరమాత్మ చ ప్రయతాత్మా ప్రధానధృత్. 108

సర్వపార్శ్వముఖః త్ర్యక్షః ధర్మసాధారణో వరః,
చరాచరాత్మా సూక్ష్మాత్మా అమృతో గోవృషేశ్వరః. 109

సాధ్యర్షిః వసురాదిత్యో వివస్వాన్ సవితామృతః,
వ్యాసః సర్గః సుసంక్షేపో విస్తరః పర్యయో నరః. 110

ఋతుః సంవత్సరో మాసః పక్షః సంఖ్యాసమాపనః,
కలా కాష్ఠా లవా మాత్రా ముహూర్తాహః క్షపాః క్షణాః. 111

విశ్వక్షేత్రం ప్రజాబీజం లింగ మాద్యస్తు నిర్గమః,
సదసత్ వ్యక్త మవ్యక్తం పితా మాతా పితామహః. 112

స్వర్గద్వారం ప్రజాద్వారం మోక్షద్వారం త్రివిష్టపమ్,
నిర్వాణం హ్లాదనశ్చైవ బ్రహ్మలోకః పరాగతిః. 113

దేవాసుర వినిర్మాతా దేవాసుర పరాయణః,
దేవాసురగురు ర్దేవో దేవాసుర నమస్కృతః. 114

దేవాసుర మహామాత్రో దేవాసుర గణాశ్రయః,
దేవాసుర గణాధ్యక్షో దేవాసుర గణాగ్రణీః. 115

దేవాతిదేవో దేవర్షిః దేవాసురవరప్రదః,
దేవాసురేశ్వరో విశ్వో దేవాసురమహేశ్వరః. 116

సర్వదేవమయోఽచింత్యో దేవతాత్మాఽఽత్మసంభవః,
ఉద్భిత్ త్రివిక్రమో వైద్యో విరజో నీరజోఽమరః. 117

ఈడ్యో హస్తీశ్వరో వ్యాఘ్రో దేవసింహో నరర్షభః,
విబుధోఽగ్రవరః సూక్ష్మః సర్వదేవ స్తపోమయః. 118

సుయుక్తః శోభనో వజ్రీ ప్రాసానాం ప్రభవోఽవ్యయః,
గుహః కాతో నిజః సర్గః పవిత్రం సర్వపావనః. 119

శృంగీ శృంగప్రియో బభ్రూ రాజరాజో నిరామయః,
అభిరామః సురగణో విరామః సర్వసాధనః. 120

లలాటాక్షో విశ్వదేవో హరిణో బ్రహ్మవర్చసః,
స్థావరాణాం పతిశ్చైవ నియమేంద్రియవర్ధనః. 121

సిద్ధార్థః సిద్ధభూతార్థోఽచింత్యః సత్యవ్రతః శుచిః,
వ్రతాధిపః పరంబ్రహ్మ భక్తానాం పరమా గతిః. 122

విముక్తో ముక్తతేజాశ్చ శ్రీమాన్ శ్రీవర్ధనో జగత్,

ఫలశ్రుతిః

యథా ప్రధానం భగవానితి భక్త్యా స్తుతో మయా. 123

యన్న బ్రహ్మాదయో దేవా విదు స్తత్త్వేన నర్షయః,
స్తోతవ్య మర్చ్యం వంద్యం చ క స్తోష్యతి జగత్పతిమ్. 124

భక్త్యా త్వేవం పురస్కృత్య మయా యజ్ఞపతి ర్విభుః,
తతోఽభ్యనుజ్ఞాం సంప్రాప్య స్తుతో మతిమతాం వరః. 125

శివమేభిః స్తువన్ దేవం నామభిః పుష్టివర్ధనైః,
నిత్యయుక్తః శుచిర్భక్తః ప్రాప్నోత్యాత్మాన మాత్మనా. 126

★ ★ ★

# కొన్ని సాంకేతిక పదముల వివరణ

| | | |
|---|---|---|
| అవిద్య | = | మాయ, అజ్ఞానము. |
| తన్మాత్రలు | = | శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు. పంచ భూతముల సూక్ష్మరూపములు. |
| పంచ భూతములు | = | ఆకాశము, గాలి, అగ్ని, నీరు, భూమి. |
| జ్ఞానేంద్రియములు | = | చెవి, చర్మము, కన్ను, నాలుక, ముక్కు. |
| కర్మేంద్రియములు | = | వాక్కు, చేయి, పాదము, మలద్వారము, స్త్రీ పురుషుల మర్మావయవము. |
| పంచ వాయువులు | = | ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానములు. |
| త్రిగుణములు | = | సత్త్వము, రజస్సు, తమస్సు. |
| అంతఃకరణ చతుష్టయము | = | మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము. |
| అవస్థా త్రయము | = | జాగ్రదవస్థ (మేలుకొన్న స్థితి), స్వప్నావస్థ (కలలు కను దశ), సుషుప్త్యవస్థ (గాఢనిద్ర యందున్న దశ). |
| వ్యష్టి జీవులు | = | పై అవస్థలందు వరుసగా జీవుని విశ్వుడని, తైజసుడని, ప్రాజ్ఞుడని అందురు. |
| సమష్టి జీవులు | = | వైశ్వానర, హిరణ్యగర్భ, సూత్రాత్మలు. అంతఃకరణమునకు కారణము హిరణ్యగర్భుడను పరమాత్మ. ప్రాణకారణముతో నున్నవాడు సూత్రాత్మ. ఈ రెండు కారణముల ననుసరించి యున్నవాడు అంతరాత్మ. ఈ పరమాత్మ, సూత్రాత్మ, అంతరాత్మలనే బ్రహ్మ విష్ణు రుద్రులందురు. |
| అష్టమూర్తి | = | పంచ భూతములు, సూర్యుడు, చంద్రుడు, యజ్ఞము చేయు యజమాని - ఈ ఎనిమిదింటిని కలిగినవాడు ఈశ్వరుడు. |
| పురుషుడు | = | హృదయగుహ అనెడు పురమునందు అంతర్యామిగా నున్నవాడు. |

మాయ = పర బ్రహ్మమును ప్రకటీకరించుటకు అనుకూలమైన శక్తి, చిత్రవిచిత్ర కార్యములను చేయు శక్తి.

కూటస్థుడు = అక్షరుడు, వికార రహితుడు.

పంచకోశములు = అన్నమయం, ప్రాణమయం, మనోమయం, విజ్ఞానమయ, ఆనందమయ కోశములు.

ఆశ్రమములు = బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్న్యాసము.

ప్రకృతి = మూలప్రకృతి తనయందలి ప్రతిబింబము యొక్క సామర్థ్యమువలన ప్రపంచమును నిర్మించి, అందు జీవులను సంచరింప చేయునది. మూలప్రకృతి నుండి మహత్ తత్త్వము పుట్టుచున్నది. మహత్తే బుద్ధి. దీనినుండి అనగా బుద్ధినుండి అహంకారము, ఆ అహంకారమునుండి పంచ తన్మాత్రలు, వాటి నుండి పంచ మహాభూతములు పుట్టుచున్నవి.

కారణశరీరము = అవిద్యతో కూడిన శరీరము.

సూక్ష్మశరీరము = ఇదియే లింగశరీరము. పంచ జ్ఞానేంద్రియముల, పంచ కర్మేంద్రియముల, పంచ వాయువులసూక్ష్మరూపాలతో, మనస్సు, బుద్ధి - వీటితో కలిసిన శరీరము.

స్థూలశరీరము = మనకు కనబడు శరీరము.

మనస్సు = సంకల్ప వికల్పములను చేయునట్టిది. ఇది మంచిది ఇది చెడ్డది అని విచారణ చేయునది.

బుద్ధి = నిశ్చయ జ్ఞానమును కల్గించునది.

చిత్తము = గడచిన విషయములను జ్ఞప్తికి తెచ్చునది.

అహంకారము = సుఖ దుఃఖములను అనుభవించునట్టిది. పై నాల్గింటిని అంతఃకరణ చతుష్టయ మందురు.

భేదత్రయము = సజాతీయ, విజాతీయ, స్వగత భేదములు. ఏ పదార్థమునకైనను తన అవయవముల నుండి కలుగు భేదము స్వగత భేదము. ఇది చేయి, ఇది కాలు అనుట. పదార్థమునకు సమానజాతీయమగు మరొక పదార్థముతో కల భేదము సజాతీయభేదము. ఉదా:- ఇది వేప, ఇది మామిడి. ఒక పదార్థమునకు మరొక పదార్థముతో కల భేదము విజాతీయ భేదము. ఉదా:- ఇది బండ, ఇది కఱ్ఱ.

చిత్తు = మాయాసంబంధము లేని ఆత్మ.

అంతర్యామి = మాయా సంబంధము కల్గియున్న ఆత్మ.

సూత్రాత్మ లేక హిరణ్యగర్భుడు = (ఇంతకుముందుచెప్పినదానిని వివరిస్తున్నాను.) పంచీకరణము చేయబడని పంచభూతముల కార్యమైన సమష్టి సూక్ష్మశరీరోపాధిగల పరమాత్మ.

విరాట్టు = పంచీకరణము చేయబడిన పంచభూతముల కార్యములయొక్క సమష్టి స్థూలశరీరోపాధిగల పరమాత్మ.

ప్రత్యగాత్మ = బుద్ధి మొదలగు కార్యకారణ సంఘాతము నకు వేఱగు ప్రత్యక్ తత్త్వం. సాక్షి చైతన్య స్వరూపుడు.

ప్రారబ్ధ కర్మ = ప్రస్తుత శరీరమునకు (ఈ జన్మకు) కారణ మైనది.ఈ జన్మమున అనుభవింపబడు కర్మ.

సంచిత కర్మ = అనేక జన్మల కర్మ.

ఆగామి కర్మ = రాబోవు జన్మమునకు కారణమైన కర్మ.

జీవుడు = అవిద్యయందు ప్రతిబింబించిన ఈశ్వర చైతన్యము.

ఈశ్వరుడు = సత్త్వగుణము ముఖ్యముగ గల మాయయందు ప్రతిఫలించినవాడు.

★ ★ ★

# శివ సహస్రనామాలు - వ్యాఖ్య

స్థిరః = అచంచలుడు, కూటస్థుడు, నిత్యుడు, ఉండు వాడు. మహత్తత్త్వము మొదలు శరీరము వరకు ఉన్న కూటమునందు అంతర్యామిగా నుండువాడు.

స్థాణుః = ఇంటి మూలస్తంభం మాదిరిగా అందరికీ ఆశ్రయంగా ఉన్నవాడు. ''సంసార మండపస్యాస్య మూలస్తంభాయ శంభవే.''

ప్రభుః = ఈశ్వరుడు, అంతర్యామి, పరమార్థ సత్యంగా ఉన్నవాడు, సర్వజ్ఞుడు.

భీమః = ఇతనినుండి జగత్తు భయపడుతోంది. సంహరించు వాడు.

ప్రవరః = భోగ మోక్షకాములచే కోరదగినవాడు.

వరదః = అందువల్ల వరాలను ప్రసాదించువాడు.

వరః = అన్నింటిని కప్పువాడు.

సర్వాత్మా = సర్వత్ర వ్యాపించియుండువాడు, ప్రాణులకు అంతరాత్మగాఉండువాడు. సర్వభోగ్య వస్తువులను పొందుచున్నాడు. అన్నింటిని అనుభవించు వాడు. ఎల్లపుడూ ఒకే రూపంలో ఉండువాడు.

**''యచ్చాప్నోతి యదాదత్తే<br>యచ్చాత్తి విషయానయమ్,<br>యచ్చాస్య సంతతో భావ<br>స్తస్మా దాత్మేతి గీయతే.''**

సర్వవిఖ్యాతః = అన్ని దేశకాలములందు అన్నిప్రాణులకు ప్రత్యక్షంగా తెలియదగినవాడు. ''సర్వం సమాప్నోషి తతో సి సర్వః.''

సర్వః = అన్నింటా వ్యాపించియుండేవాడు. 10

సర్వకరః = అన్నింటినీ చేయువాడు. విశ్వానికి కర్త. ఉపాదాన కారణమూ, నిమిత్తకారణమూ ఆయనే. అనగా కుండకు మట్టిమాదిరిగా, కుమ్మరి మాదిరిగా ఉండేవాడు.

భవః = అన్నింటి ఉత్పత్తికీ, ప్రలయానికీ స్థానమైన వాడు.

జటీ = జటల సమూహం కలవాడు.

చర్మీ = పెద్దపులి, ఏనుగు చర్మాలను ధరించేవాడు.

శిఖండీ = జటలను కట్టిన తర్వాత ముడిమాదిరిగా నెమలి పింఛంవలె ఉండేదానికి శిఖండమని పేరు. అది కలిగినవాడు.

సర్వాంగః = సర్వజగత్తును అవయవంగా చేసికొని ఉండేవాడు. అనగా విరాట్టు.

సర్వభావనః = విశ్వకర్త.

హరః = అన్నింటిని హరించేవాడు.

హరిణాక్షః = మృగంయొక్క నేత్రములవంటి నేత్రములు కలవాడు.

సర్వభూతహరః = సమస్తభూతాలను హరించేవాడు. 20

ప్రభుః = భోగ్యరూపంలో విశ్వమును పొందుచున్న వాడు, భోక్త.

ప్రవృత్తిః = చేయుచున్నవాడైయుండే ప్రవృత్తి కలవాడు.

నివృత్తిః = పైదానికి భిన్నంగా - అనగా అకర్తగా ఉండే వాడు.

నియతః = విషయాలను గ్రహించే ఇంద్రియాలను నిగ్రహించేవాడు. తపస్వి.

శాశ్వతః = నిత్యుడు.

| | | |
|---|---|---|
| ధ్రువః | = | అచలుడు. |
| శ్మశానవాసీ | = | మృతజీవులు దీనియందు మరల లేవక నిద్రిస్తారు. కనుక శ్మశానము. అదియే వారాణసి, (కాశి). అందుండేవాడు. కాని, ఇక్కడ శ్మశానమంటే శవాలను దహించేచోటు కాదు. గాఢనిద్రలో జీవుడు విశ్రాంతి పొందుచున్నట్లుగా చెప్పకూడదు. దేహాలు జడాలవటంచేత వాటికి విశ్రాంతి అనే ప్రశ్నే లేదు. మరణించిన దేహాలు మళ్లీ దేహాలను ధరించడం చేత విశ్రాంతి వారికీ లేదు. ఒక్క కాశియందు మాత్రమే మరణించినవారికి తిరిగి జన్మలేదు. కనుక, అదే నిజమైన శ్మశానము; మహాశ్మశానము. |
| భగవాన్ | = | సమగ్రమైన ఐశ్వర్యం, జ్ఞానం, యశస్సు, శ్రీ, వైరాగ్యం, ధర్మం - వీటిని భగములంటారు. అవి కలిగినవాడు.<br><br>''ఐశ్వర్యస్య సమగ్రస్య జ్ఞానస్య యశసః శ్రియః, వైరాగ్యస్య చ ధర్మస్య షణ్ణాం భగ ఇతీరణా.'' |
| ఖచరః | = | హృదయాకాశంలో సంచరించేవాడు. ''శంభురాకాశ మధ్యగః'' అని మంత్రం. |
| గోచరః | = | ఇంద్రియాలలో విషయరూపంలో ఉండే వాడు. ఇంద్రియాల ద్వారా విషయాలను అనుభవిస్తున్నాడు. అతడు సర్వాత్ముడవడంచే సర్వేంద్రియాల ద్వారా తెలియదగినవాడు. 30 |
| అర్దనః | = | పాపులను కాలాంతక రూపంలో పీడించేవాడు. |
| అభివాద్యః | = | నమస్కరింపదగినవాడు, స్తోత్రం చేయ తగినవాడు. |
| మహాకర్మా | = | గొప్పదైన సృష్టి మొదలగు వాటిని చేసేవాడు. |
| తపస్వీ | = | తపస్సే ధనంగా కలవాడు. |
| భూతభావనః | = | సంకల్పమాత్రంచేతనే పంచభూతాలను సృష్టించే వాడు. |

ఉన్మత్త వేషప్రచ్ఛన్నః = పిచ్చివాని వేషంలో దిక్కులే బట్టలుగా కలవాడై, కనబడే తత్త్వాలలో దాగియుండేవాడు. అనగా దుర్జ్ఞేయుడు.

సర్వలోక ప్రజాపతిః = సర్వలోకాలకు ప్రజాపతి.

మహారూపః = అనంతమైన రూపం కలవాడు.

మహాకాయః = స్థూలమైన రూపం కలవాడు. విరాట్టు.

వృషరూపః = వృషమనగా ధర్మం. ఆ రూపంలో ఉండేవాడు. 40

మహాయశాః = గొప్పదైన యశస్సుకలవాడు. ''తస్య నామ మహద్యశః'' అని మంత్రం.

మహాత్మా = గొప్ప మనస్సు కలవాడు.

సర్వభూతాత్మా = అతని మనఃసంకల్పమే ఈ సృష్టి.

విశ్వరూపః = విశ్వాన్ని రూపంగా కలవాడు. లేదా విశ్వంలో ప్రకటించుకొనేవాడు.

మహాహనుః = గొప్పవైన, విశ్వాన్ని మ్రింగే దవడలు కలవాడు.

లోకపాలః = ఇంద్రాదుల రూపంలో ఉండేవాడు.

అంతర్హితాత్మా = అవిద్యవల్ల అహంకారాదులచే అడ్డగింపబడిన అఖండైక స్వరూపుడు. త్రాటిని చూసి పాముని భ్రమింపజేయునది అవిద్య.

ప్రసాదః = ఆనందస్వరూపుడు.

హయగర్దభిః = కంచరగాడిదలు పూన్చబడిన రథాన్ని ఎక్కినవాడు. అగ్నిరూపియైన దేవుడు కంచరగాడిదలు పూన్చబడిన రథవాహనాన్ని ఎక్కినట్లు మంత్రం. ''రుద్రో వా ఏష యదగ్నిః'', ''అశ్వతరీరథేనాగ్ని రాజీ మఘువాదితి''.

పవిత్రం = సంసార వజ్రపాతం నుండి రక్షించేవాడు. పవి అనగా వజ్రం = పిడుగు. 50

| | | |
|---|---|---|
| మహాన్ | = | అందువల్ల పూజ్యుడు. |
| నియమః | = | శౌచం, సంతోషం, తపస్సు, వేదాధ్యయనం మొదలగు నియమాలచే పొందబడేవాడు. |
| నియమాశ్రితః | = | నారాయణ, దక్షిణామూర్తి రూపాలలో అట్టి నియమాలకు ఆశ్రయంగా ఉంటున్నవాడు. |
| సర్వకర్మా | = | సకల శిల్పాలకు ఆచార్యుడైన విశ్వకర్మ రూపంలో ఉంటున్నాడు. |
| స్వయంభూతః | = | నిత్యసిద్ధుడు. |
| ఆదిః | = | అందువల్ల ఆదిస్వరూపుడు. |
| ఆదికరః | = | హిరణ్యగర్భుణ్ణి సృష్టించేవాడు. ''స వై శరీరీ ప్రథమః'' అని మంత్రం. |
| నిధిః | = | నిధియైనవాడు. ఆశ్రయరూపుడు, ఆధార రూపుడు. |
| సహస్రాక్షః | = | అనంతకరచరణాదులు కలిగినవాడు. ''సర్వతః పాణిపాదం తత్సర్వతో క్షి శిరోముఖం'' అని మంత్రం. లేదా దేవేంద్రరూపంలో ఉండేవాడు. ''బ్రహ్మైవేదం సర్వం'' అని మంత్రం. |
| విశాలాక్షః | = | విశాలమైన ఇంద్రియాలు కలవాడు. 60 |
| సోమః | = | చంద్రుడు. లేదా యజ్ఞసంబంధమైన లతా రూపంలో ఉండేవాడు. |
| నక్షత్రసాధకః | = | యజ్ఞాలు చేయడంచేత చంద్రలోకంలో దివ్య శరీరాలను ధరిస్తారని మంత్రం ఉండడంవల్ల ఆకాశంలో ప్రకాశించే నక్షత్రాలరూపంలో సాధకులను ఉంచేవాడు. ''సుకృతాని వా ఏతాని జ్యోతీంషి యన్నక్షత్రాణి'' అని మంత్రం. |
| చంద్రః | = | చంద్రరూపంలో ఉండేవాడు. |
| సూర్యః | = | సూర్యరూపంలో ఉండేవాడు. |

శనిః = శనిరూపంలో ఉండేవాడు.

కేతుః = కేతురూపంలో ఉండేవాడు.

గ్రహః = చంద్రసూర్యులను గ్రహించే రాహురూపంలో ఉండేవాడు.

గ్రహపతిః = గ్రహాలకు పతి. క్రూరస్వభావంవల్ల అంగారకుడు. అతని స్వరూపంలో ఉండేవాడు.

వరః = కోరదగినవాడు. పూజ్యుడైన బృహస్పతి రూపుడు. ఆ బృహస్పతియే శుక్రుడు. బృహస్పతి శుక్రుడయ్యాడని మైత్రాయణి వేదశాఖలో ఉంది. అతని రూపంలో ఉండే వాడు. ''బృహస్పతిర్హి శుక్రో భూత్వా'' అని మంత్రం.

అత్రిః = అత్రిగోత్రంలో పుట్టినవాడు బుధుడు. అతని రూపంలో ఉంటాడు. పై నామాలవల్ల సర్వగ్రహ రూపి శంకరుడని సారాంశం. 70

అత్ర్యాః నమస్కర్తా = అత్రిభార్యయైన అనసూయకు నమస్కరించు వాడు. దత్తాత్రేయ, దుర్వాసో మహర్షిరూపంలో ఆమెకు నమస్కరిస్తున్నాడన్నమాట.

మృగబాణార్పణః = దక్షునియొక్క యజ్ఞం మృగరూపం ధరించగా దానిపై బాణాన్ని వేసినవాడు.

అనఘః = మహాశక్తికలవాడు కాబట్టి, అతని (దక్షుని) యజ్ఞాన్ని పాడుచేసినా పాపం అంటనివాడు.

మహాతపాః = గొప్పదైన విశ్వాన్ని సృష్టించుటకు సమర్థ వంతమైన తపస్సు అనగా ఆలోచన కలవాడు. ''స ఐక్షత లోకా ను సృజా'', ''స ఇమాం ల్లోకా నసృజత'' అనునవి మంత్రములు.

ఘోరతపాః = విశ్వసంహారం చేసే ఘోరమైన తపస్సు కలవాడు. ''యతో హ్యేవ ప్రభవః స ఏవాప్యయః'' అనునది మంత్రం.

| | | |
|---|---|---|
| అదీనః | = | గొప్ప మనస్సు కలవాడు. సుగ్రీవ విభీషణాదులు నమస్కరించడంవల్లనే ఇతనినుండి రాజ్యాన్ని పొందారు. |
| దీనసాధకః | = | శరణుజొచ్చినవారి కోర్కెలను తీర్చేవాడు. |
| సంవత్సరకరః | = | సంవత్సరాన్ని చేసేవాడు. కాలచక్రాన్ని త్రిప్పేవాడు. ధ్రువాది నక్షత్రరూపంలో ఉండేవాడు. |
| మంత్రః | = | మననం చేయడంవల్ల రక్షించే మంత్ర స్వరూపుడు. ఓంకారరూపుడు. |
| ప్రమాణం | = | వేదశాస్త్రాదులరూపంలోవెలుగొందేవాడు. 80 |
| పరమం తపః | = | పరమధర్మస్వరూపుడు. ఏ యోగంవల్ల ఆత్మ దర్శనం కల్గుతుందో అట్టి ధర్మస్వరూపుడు. ''యద్యోగేనాత్మదర్శనమ్'' అని యాజ్ఞవల్క్యని మాట. |
| యోగీ | = | యోగంలో ఉండేవాడు. |
| యోజ్యః | = | బ్రహ్మమునందు కూర్చదగినవాడు. |
| మహాబీజః | = | కారణానికి కూడా కారణం. |
| మహారేతాః | = | జడమైన, అనృతమైన అవ్యక్తానికి స్ఫూర్తినిచ్చే రేతస్సు - అనగా ప్రతిబింబం కలవాడు. పరమాత్మ ప్రతిబింబించడంవల్లనే అవ్యక్తం కదులుతోంది. |
| మహాబలః | = | అందువల్ల గొప్ప బలం కలవాడుగా కీర్తింప బడ్డాడు. |
| సువర్ణరేతాః | = | ముందు నీటిని పుట్టించి తన వీర్యాన్ని ఉంచాడు. అపుడు బంగారు అండం సూర్యప్రభలతో పుట్టింది. అనగా హిరణ్య బ్రహ్మాండాన్ని నిర్మించాడు; లేక అగ్నిరూపమైన బంగారు రేతస్సుకలవాడని చెప్పవచ్చు. |

''అప ఏవ ససర్జాదౌ తాసు
వీర్యమావాసృజత్,
తదండ మభవ ద్ధైమం
సహస్రాంశుసమప్రభమ్''.
అని స్కాందపురాణం, మనుస్మృతి చెబుతున్నాయి.

సర్వజ్ఞః = మాయావృత్తిచేత అన్నింటిని తెలిసికొన్నవాడు. లేదా సర్వుడు, తెలిసికొనువాడు - అని విడిగా కూడా చెప్పవచ్చు.

సుబీజః = అన్నింటికీ కారణమైనవాడు. (బీజరూపుడు).

బీజవాహనః = అవిద్యా కామకర్మలతో కూడిన బీజమును వాహనంగా కలవాడు. అనగా అవ్యక్తాన్ని వాహనంగా కలిగినవాడు. ''ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ తు'' అనే మాటలలోని శరీరాన్ని ఇక్కడ అవ్యక్తంగా అర్థం చేసికోవాలి. 90

దశబాహుః = పదిచేతులు కలవాడు.

అనిమిషః = ఒక్కమాటు కూడా ఱెప్పపాటు లేనివాడు. అవినాశి అవడంచేత దృగ్రూపంగా ఉంటాడు. ''న హి ద్రష్టు ర్దృష్టేః విపరిలోపో విద్యతే వినాశిత్వాత్'' అని మంత్రం.

నీలకంఠః = ముల్లోకాలను సంహరించే సామర్థ్యం కల హాలాహలాన్ని కంఠంలో ధరించి రక్షించినవాడు.

ఉమాపతిః = కేనోపనిషత్తులో ఉమగా, హైమవతిగా కీర్తింపబడిన బ్రహ్మవిద్య నిచ్చువాడు. లేదా పార్వతికి భర్త.

విశ్వరూపః = ఎవనినుండి సమస్తరూపాలు పుడుతున్నాయో అట్టి మూర్తి.

స్వయంశ్రేష్ఠః = స్వయంగా శ్రేష్ఠుడు. ఈ శ్రేష్ఠత్వం ఎక్కణ్ణుంచో వచ్చింది కాదు, స్వాభావికం.

బలవీరః = బలసామర్థ్యంవల్ల ఎవ్వరూ చేయలేని త్రిపుర సంహారంవంటి పనులు చేసినవాడు.

అబలోగణః = అవ్యక్తం, మహత్తు, అహంకారం, పంచతన్మాత్రలు, ఏకాదశ ఇంద్రియాలు, పంచమహాభూతాలు, భోక్త (జీవుడు) - ఈ ఇరువదియైదు తత్త్వాలు జడరూపాలు. వీటికంటె అధికుడై ఇరువదియారవ తత్త్వంగా ఉండేవాడు. అబలమైన గణ స్వరూపుడు.

గణకర్తా = పై గణానికి పతి, నియమించువాడు. వాటికి బలం ఇచ్చేవా డీయన. ఎవని బలం లేకపోతే అవి కదలలేవో, ఇతనికంటె బలస్వరూపుడు ఎవ్వడూ లేడో అట్టివాడు.

గణపతిః = అన్ని గణాలకు పతి. 100

దిగ్వాసాః = దారుకావనంలో మునుల భార్యలను మోహిపచేయు నిమిత్తమై దిగంబరుడుగా ఉన్నాడు. నిజంగా ఆలోచిస్తే అనంతమైన దిక్కులను బట్టమాదిరిగా కప్పువాడు. ఈ జగత్తునిండా అతడు వ్యాపించియున్నాడని ఈశావాస్య మంత్రం చెబుతోంది. ''ఈశావాస్యమిదం సర్వం యత్కించ జగత్యాం జగదితి''.

కామః = మన్మథుని రూపంలో లేదా కోరిక రూపంలో ఉండేవాడు.

మంత్రవిత్ = మంత్రాలను, వాటి అర్థాలను తెలిసికొన్నవాడు. వాటివల్ల తెలిసికొనదగినవాడు. ''యస్య జ్ఞానమయం తపః'', ''నావేదవిన్మనుతే తం బృహంతం'' అని మంత్రాలు.

పరమో మంత్రః = ఆత్మతత్త్వాన్ని తెలిసికొను విచారరూపం ధరించిన వాడు.

సర్వభావకరః = జగత్కారణంగా ఉన్నాడు.

హరః = ఇంతకుముందు కాలరూపంలో సర్వకర్తృత్వం, సర్వాన్ని హరించడంగా చెప్పబడింది. ఇప్పుడు

తత్త్వదృష్టితో చెప్పబడుతోంది. నాల్గురకాలైన ప్రళయాలున్నాయి. ఒక బ్రహ్మగడచిపోగా మహత్తు మొదలగు సర్వకార్యాల నాశాన్ని ప్రాకృతిక ప్రళయ మంటారు. ఒక బ్రహ్మయొక్క రోజు గడవగా లోకత్రయనాశం జరుగుతుంది. అది దైనందిన ప్రళయం. మనవంటివారికి గాఢనిద్రలో అన్నీ లయం పొందుతున్నాయి. ఇది నిత్య ప్రలయం. ఇవన్నీ బీజాలు కలవే, మరల మొలకెత్తుతాయి. ఇక, తత్త్వజ్ఞానం కలిగిన తరువాత కారణం, కార్యం నాశనం పొంది, తిరిగి మొలకెత్తడానికి అవకాశం లేకుండా పోతుంది. ఇది ఆత్యంతిక ప్రళయం. అదే మోక్షం.

కమండలుధరః = 'దశబాహు' అను శబ్దంలో చేతులందు ఆయుధాలను ధరించినవాడని చెప్పబోతున్నాం. ప్రస్తుతం కమండలువును ధరించినవాడు.

ధన్వీ = ధనుస్సును కలిగినవాడు.

బాణహస్తః = బాణము హస్తమునందు ఉన్నవాడు.

కపాలవాన్ = బ్రహ్మయొక్క శిరస్సును ఖండించి ఆ కపాలాన్ని ధరించినవాడు. 110

అశనీ = వజ్రాయుధం కలవాడు.

శతఘ్నీ = అట్లే శక్తి అనే ఆయుధాన్ని కలిగినవాడు.

ఖడ్గీ = ఖడ్గం అనే ఆయుధాన్ని కలిగినవాడు.

పట్టిశీ = పట్టిశమనే ఖడ్గవిశేషాన్ని ఆయుధంగా కలిగినవాడు.

ఆయుధీ = అసాధారణమైన శూలాన్ని ఆయుధంగా కలిగినవాడు.

మహాన్ = పూజింపదగినవాడు.

స్రువహస్తః = యజ్ఞపాత్రమైన స్రువాన్ని చేతియందు కలవాడు.

| | | |
|---|---|---|
| సురూపః | = | అందమైన రూపం కలవాడు. |
| తేజః | = | తేజస్సు కలవాడు. |
| తేజస్కరో నిధిః | = | భక్తులకు కాంతినిచ్చే నిధివంటివాడు. *120* |
| ఉష్ణీషీ | = | తలపాగను ధరించినవాడు. |
| సువక్త్రః | = | చక్కనిముఖం కలవాడు. |
| ఉదగ్రః | = | భయంకరుడు. |
| వినతః | = | వినయవంతుడు. |
| దీర్ఘః | = | మిక్కిలి ఎత్తైనవాడు. |
| హరికేశః | = | హరయః అనగా ఇంద్రియాలు. వాటిని కేశాలుగా కలవాడు. కేశాల మాదిరిగా ఉన్న కిరణాలు కలవాడు. అనగా ఆ యా విషయాలను ఇంద్రియాల ద్వారా ప్రకాశింప చేసేవాడు. లేదా హరి, బ్రహ్మ, ఈశుడు - ఈ త్రిమూర్తులు కలవాడు. |
| సుతీర్థః | = | శోభనమైన తీర్థస్వరూపుడు. అనగా మహాగురువు, క్లేశ, కర్మవిపాకాదులు అంటని పురుషవిశేష ఈశ్వరుడు. అతనిని చెప్పునది ప్రణవము, (ఓంకారము). అతడు పూర్వులకు కూడా గురువని పతంజలి చెప్పెను. |
| కృష్ణః | = | కృషి భూమిని చెప్పు శబ్దం. ణ - అనగా ఆనందాన్ని చెప్పునది. వాటి రెండిటి ఐక్యంవల్ల, పరమమైన బ్రహ్మము కృష్ణుడని పిలువ బడతాడు. ''కృషి ర్భూవాచకః శబ్దోణశ్చ నిర్వృతి వాచకః, తయో రైక్యం పరం బ్రహ్మ కృష్ణ ఇత్యభిధీయతే''. అని ఉపనిషత్తు. అనగా ఆనందసన్మాత్రుడు. నీ వంశంలో ఏడవ వానిగా పుడతానని గోపునకు (వసుదేవునకు) మహాదేవుడు చెప్పినట్లు బ్రహ్మోత్తర ఖండంలో ఉంది. దానివల్ల, మహాదేవుడే కృష్ణుడై పుట్టినట్లుంది. |

శృ(సృ)గాల రూపః = ఒక వ్యాపారిచేత అవమానింపబడి ప్రాయోపవేశం చేసిన బ్రాహ్మణుణ్ణి ఓదార్చడం కోసం ఇంద్రుడు నక్కరూపంలో వచ్చినట్లు భారతంలో (మోక్షధర్మాలలో) కథ చెప్పబడింది. అట్టి ఇంద్రరూపంలో ఉండేవాడు.

సిద్ధార్థః = సిద్ధమైన అర్థాలు కలిగినవాడు. 130

ముండః = పరివ్రాజకుడు .(సన్న్యాసి).

సర్వశుభంకరః = అందువల్ల అతడు సర్వశుభాల నిచ్చేవాడు. అభయప్రదాత.

అజః = బ్రహ్మ విష్ణువులను పుట్టుకలేనివారని (అజులని) పిలుస్తున్నాం. అది ఆపేక్షిక (**Relative**) సత్యం. దేవతల్ని అమరులని పిలిచినట్లుగా. (వాళ్ళు మానవుల కంటె మాత్రమే అమరులు). ''హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్యజాతః, పతిరేక ఆసీత్, విష్ణురిత్థా పరమమస్య విద్వాన్ జాతో బృహన్నభిపాతి తృతీయం'' అని మంత్రం. ఈ మంత్రాన్ని బట్టి బ్రహ్మవిష్ణువులు పుట్టినట్లుంది కదా! కాని, రుద్రునకే అజుడని మరొక మంత్రం స్పష్టంగా చెబుతోంది. ''అజాత ఇత్యేనం కశ్చిద్భీరుః ప్రపద్యతే రుద్రయత్తే దక్షిణం ముఖం తేన మాం పాహీతి''.

బహురూపః = పెక్కు రూపాలను ధరించినవాడు.

గంధధారీ = కస్తూరి మొదలగు సుగంధ ద్రవ్యాలను పూసు కొన్నవాడు,

కపర్దీ = కం అనగా నీరు. దానిని త్రాగునది కపము. ఋత్ అనగా ఐశ్వర్యము. ఈ రెంటిని కలిపిన కపర్ద మగును. ఆకాశగంగను మొదట త్రాగి భగీరథ ప్రార్థనచే విడిచిపెట్టినది కపర్దము. అది కలవాడు కపర్ది.

ఊర్ధ్వరేతాః = విచ్ఛిన్నం కాని బ్రహ్మచర్యం కలవాడు.

ఊర్ధ్వలింగః = ఊర్ధ్వమైన లింగం కలవాడు. అధో లింగం వీర్యాన్ని విడిచి పెడుతుంది. అది కానివాడు.

ఊర్ధ్వశాయీ = ఎత్తైన ప్రదేశంపై నిద్రించేవాడు.

నభఃస్థలః = పై మూడు నామాలచేత ఉపంచే స్పృశింపబడకుండా ఉన్నవాడని అర్థం. అనగా అసంగుడు. అయినా ఆకాశమే నివాసంగా కలవాడగుటచే నభఃస్థలుడని కీర్తింపబడ్డాడు. ఆకాశశబ్దంచే చెప్పబడిన శక్తియే నివాసంగా కలవాడు. శ్లోకం:

*"శక్తిః శరీర మధిదైవత మంతరాత్మా*
*జ్ఞానం క్రియా కరణ మాసనజాల మిచ్ఛా,*
*ఐశ్వర్య మాయతన మావరణాని చ త్వం*
*కింకిం న యద్భవసి దేవి శశాంకమౌళేః.*

ఈ శ్లోకం వల్ల అన్నీ అమ్మవారేనని తెలుస్తోంది. అందువల్ల అసంగుడైనా ఒక విధంగా సంగం కలవాడే. 140

త్రిజటీ = మూడు జటలు కలిగినవాడు.

చీరవాసాః = వస్త్రం (తోలు) కలిగినవాడు.

రుద్రః = ప్రాణాలే రుద్రులని వేదంలో కీర్తింపబడ్డాయి. అట్లే, అందరినీ ఏడిపించువాడనే అర్థంలో కూడా మంత్రం చెబుతోంది. అనగా అందరి ప్రాణ రూపంలో ఉన్నవాడు. ''ప్రాణాః వావ రుద్రా ఏతే హీదం సర్వం రోదయంతి.''

సేనాపతిః = సేనకు పతి.

విభుః = అన్నింటా వ్యాపించియుండువాడు.

అహశ్చరః = పగటియందు చరించు దేవతల రూపంలో ఉండు వాడు.

నక్తంచరః = రాత్రియందు చరించు రాక్షసాది రూపములో ఉండేవాడు.

తిగ్మమన్యుః = తీవ్రమైన క్రోధము కలవాడు.

సువర్చసః = వేదాధ్యయనంవల్ల, తపస్సువల్ల ఏ తేజస్సు పుడుతుందో, అట్టి తేజస్సు ఎవనియందు కలదో అట్టివాడు.

గజహా = కాశియందు గజరూపం ధరించిన అసురుని చంపినవాడు. 150

దైత్యహా = దైత్యులను (రాక్షసులను) చంపినవాడు.

కాలః = మృత్యువు. లేదా సంవత్సరాది రూపంలో ఉన్నవాడు.

లోకధాతా = లోకాలకు ఈశ్వరుడు.

గుణాకరః = దీనులపట్ల దయ, జ్ఞానం, ఐశ్వర్యం మొదలగు గుణాలకు గనివంటివాడు.

సింహశార్దూల రూపః = క్రూరమృగరూపంలో ఉండేవాడు.

ఆర్ద్రచర్మాంబరావృతః = నెత్తురోడుచున్న చర్మముచే ఆవరింపబడినవాడు.

కాలయోగీ = కాలాన్ని వంచించు యోగి. కాలాతీతుడు.

మహానాదః = హంసోపనిషత్తులో ప్రసిద్ధమైన నాదస్వరూపుడు. వినబడు ధ్వని ఆహతధ్వని. యోగులకు మాత్రమే వినబడు ధ్వని అనాహత ధ్వని.

సర్వకామః = ఇతనియందు అన్నికామాలు - అనగా విషయాలున్నాయి. ''అస్మిన్ సర్వే కామాః సమాహితాః'' అని మంత్రం.

చతుష్పథః = విశ్వ, తైజస, ప్రాజ్ఞ, తురీయ రూపాలలో జాగ్రత్, స్వప్న, సుషుప్తి, అతీత అవస్థలలో జీవుడున్నాడు. ఈ నాల్గు రూపాలలోనూ అతణ్ణి ధ్యానించవచ్చు. 160

నిశాచరః = రాత్రియందు సంచరించే భేతాళాది రూపంలో ఉన్నవాడు.

ప్రేతచారీ = ప్రేత, భూతాలతో కూడి చరించువాడు.

భూతచారీ = భూతాలతో కూడి చరించువాడు.

మహేశ్వరః = ఇంద్రాది దేవతలకంటె గొప్పవాడు.

బహుభూతః = సత్, అసత్‌రూపుడు. పెక్కు పుట్టుకలు కలవాడు. ''సచ్చ త్యచ్చాభవ దితి సత్యం చానృతం చ సత్య మభవత్'' అని మంత్రం.

బహుధరః = గొప్పదైన ప్రపంచాన్ని ధరించినవాడు.

స్వర్భానుః = అన్నింటికి కారణమైన అజ్ఞానరూపమైన తమస్సు (చీకటి) ఏదైతే ఉందో అట్టి రాహురూపంలో ఉంటాడు.

అమితః = కొలతకు అందనివాడు.

గతిః = ముక్తులైన జీవులకు పొందదగినవాడు.

నృత్యప్రియః = నృత్యమునందు ప్రీతిగల చిదంబరమూర్తి. 170

నిత్యనర్తః = ఎల్లపుడూ నర్తనం చేసేవాడు.

నర్తకః = నృత్యం చేయించేవాడు.

సర్వలాలసః = అన్నింటిపట్ల ప్రీతికలవాడు, విశ్వబంధువు.

ఘోరః = ఇతనికి ఘోరరూపం, అఘోరరూపం - రెండూ ఉంటాయి. ఆకలిదప్పికలనే ఘోరరూపంలో, సంతోషాదు లనే అఘోరరూపంలో ఉంటాడు. ప్రస్తుతం ఘోరరూపుడని అర్థం.

మహాతపాః = సృష్టిని, సంహారాన్ని కలిగించే గొప్పదైన తపస్సు - అనగా ఆలోచన ఎవనికి కలదో అట్టివాడు.

పాశః = తన మాయచే అందరిని బంధించువాడు, అట్టి పాశరూపంలో ఉన్నవాడు.

నిత్యః = నాశనం లేనివాడు.

గిరిరుహః = కైలాసములో ఉండేవాడు.

నభః = ఆకాశము మాదిరిగా అంటీముట్టకుండా ఉంటాడు.

సహస్రహస్తః = అనంతమైన చేతులు కలవాడు. 180

విజయః = జయస్వరూపుడు.

వ్యవసాయః = నిశ్చయమైన ప్రయత్నం కలవాడు. లేదా జయానికి కారణమైనవాడు.

అతంద్రితః = తమోమయమైన వృత్తి ఏదైతే ఉందో, ఏది పనులు చేయడానికి అడ్డంకిగా ఉంటుందో అది తంద్రము. అది లేనివాడు. అనిందితః - అన్నచో పై చెప్పిన వ్యవసాయానికి విశేషణంగా ఉంటుంది.

అధర్షణః = కంపింపజేయ నలవి కానివాడు.

ధర్షణాత్మా = భయరూపంలో ఉన్నవాడు.

యజ్ఞహా = బౌద్ధావతారరూపంలో యజ్ఞాలను మాన్పించు వాడు. బలియజ్ఞాన్ని ధ్వంసంచేసినవాడు. శివునకు విష్ణువునకు అభేదమగుటచే విష్ణువు చేసినది శివునకూ చెందుతుంది.

కామనాశకః = భక్తులకోర్కెల నీడేర్చుటకైగాని, లేదా తన ఇచ్ఛచేగాని మన్మథుని చంపినవాడు.

దక్షయాగాపహారీ = దక్షయజ్ఞాన్ని నాశనం చేసినవాడు.

సుసహః = సౌమ్యుడు.

మధ్యమః = కొద్దిగా సౌమ్యుడు. 190

తేజో పహారీ = మిక్కిలి క్రూరుడు.

బలహా = ఇంద్ర రూపంలో బలుడనే రాక్షసుని చంపినవాడు.

ముదితః = అన్నింటికీ కారణరూపంగా ఉంటూ ఎల్లపుడూ ఆనందంతో ఉండేవాడు.

| | | |
|---|---|---|
| అర్థః | = | ధనరూపంలో వాంఛింపదగినవాడు. |
| అజితః | = | శంకరుడు తన అనుజ్ఞవలననే శ్రీ కృష్ణునిచే బాణాసురుణ్ణి ఓడింపజేసినాడు. అట్లే కృష్ణుడు ఆయుధం పట్టనని చేసిన ప్రతిజ్ఞ కృష్ణానుమతిచే భీష్మునిచే భంగంచేయబడింది. పై రెండూ భక్తుల ననుగ్రహించడానికే. కనుక ఓడినట్లున్నా ఓడింప బడనివాడే. |
| అవర ః | = | ఇంతకంటె కోరదగినవాడు లేడు. |
| గంభీర ఘోషః | = | దుందుభివలె, సముద్రంవలె గంభీరమైన శబ్దం కలవాడు. |
| గంభీరః | = | వేదం మాదిరిగా చొర శక్యముకానివాడు. |
| గంభీర బలవాహనః | = | ధర్మరూపమైన వృషభాన్ని వాహనంగా ధరించిన వాడు. గంభీరవాహనమును వాహనంగా కలిగిన వాడు. |
| న్యగ్రోధరూపః | = | పైన వేళ్లు, క్రింద శాఖలు కలిగిన సంసార వృక్ష రూపంలో ఉండేవాడు. ''ఊర్ధ్వమూలో హ్యవాక్ శాఖః ఏషో శ్వత్థః సనాతనః'' అని మంత్రం. *200* |
| న్యగ్రోధః | = | మఱ్ఱిచెట్టుక్రింద కూర్చున్న దక్షిణామూర్తి రూపంలో ఉన్నవాడు. లేదా మఱ్ఱియాకుపై పవ్వళించిన బాల కృష్ణరూపంలో ఉన్నవాడు. అట్టి రూపాన్ని మార్కండేయుడు దర్శించాడని పురాణకథ. |
| వృక్షకర్ణస్థితిః | = | చెట్టుయొక్క కర్ణమనగా ఒక పత్రమని అర్థం. దాని యందుండువాడని అర్థం. వృక్షకల్ప స్థితిః అని మరొకపాఠం ఉంది. వృక్షముతో కొద్దిగా తక్కువైన స్థితి కలవాడని అర్థం. అనగా ఒక బీజమునుండి చెట్టు పుట్టి, దానినుండి వేలకొలది బీజాలు పుట్టి, మరల వాటినుండి అనంత వృక్షాలు పుట్టినట్లుగా ఇతని నుండి సంసార వృక్షము అనంతంగా విస్తరిస్తోందని భావం. |

అయితే, కొంచెం తక్కువ అనడం ఎందుకు? వేయించబడిన గింజ ఎట్లా మొలకెత్తలేదో, అట్లాగే జ్ఞానం కలిగిన తర్వాత ముక్తునకు జన్మ అంటూ ఉండదు. అందువల్ల కొద్దిగా తక్కువైన వృక్షంతో ఈశ్వరుని స్థితిపోల్చ బడినది. ప్రళయకాలంలో భగవంతుడు మార్కండేయునికి మఱ్ఱిచెట్టును చూపించి, సంసారమనెడి వృక్షం అనంత శాఖోపశాఖలతో ఉంటుందని తన మాయాశక్తిచే బోధించి నట్లుంది. ఆ భగవానుని పేరేమి? - అని శంక కలిగితే బ్రహ్మాదినామాలన్నీ ఈ ఈశ్వరునికే చెల్లుతాయని అనేక ప్రమాణ వచనాలున్నాయి. హరివంశంలో - ఓ గోవింద! నీకున్న నామాలన్నీ నా నామాలే - అని చెప్పినట్లుంది. ఇరువురికీ భేదం లేదు. అనగా హరి హరులకు:

**''నామాని తవ గోవింద!**
**యాని లోకే మహాంతి చ,**
**తాన్యేవ మమ నామాని**
**నాత్ర కార్యా విచారణా.''**

అని హరివంశంలో, కైలాసయాత్రలో శివకేశవులకు భేదం చూపించకూడదని, అట్లా చూపిస్తే అధర్మమని సూతసంహితలో ఉంది.

**''బ్రహ్మాణం కేశవం విష్ణుం**
**భేదభావేన మోహితాః,**
**పశ్యంత్యేకం న జానంతి**
**పాషండోపహతా జనాః.''**

ఇక విష్ణునామావళిలో బ్రహ్మ రుద్రనామాలు పఠింపబడ్డాయి. అట్లే శివనామాలలో హరి, గణనాథ, ప్రజాపతి మొదలయిన నామాలున్నాయి. ఉన్నది ఒక్కటే ననే అనేక మంత్రాలున్నాయి: ''యో దేవానాం నామధా ఏక ఏవ నామాని సర్వాణి య మావిశంతి, ఏకం

సంతం బహుధా కల్పయంతి ఏకం సద్విప్రా బహుధా వదం త్యగ్నిం యమ మాతరిశ్వాన మాహుః.''

విభుః = హరి, హర, దుర్గ, గణేశ, అర్క, అగ్ని, వాయు మొదలైన దేవతారూపాలలో భక్తుల ననుగ్రహించు వాడు.

సుతీక్ష్ణదశనః = అనేక బ్రహ్మాండాలనను, నమలిమ్రింగు సామర్థ్యం కల దంతాల గలవాడు.

మహాకాయః = గొప్ప శరీరం కలవాడు.

మహాననః = గొప్ప ముఖం కలవాడు.

విష్వక్సేనః = రాక్షసుల సేనలు ఎవనివలన పలాయనం చిత్తగిస్తాయో అట్టివాడు. లేదా అంతటా పూజింపబడు సేన కలవాడు.

హరిః = గజేంద్రమోక్షణ సమయంలో భక్తుని ఆపదను పోగొట్టినవాడు. లేదా అన్నింటిని హరించువాడు.

యజ్ఞః = సృష్టికి బీజమైనవాడు. అది యజ్ఞరూపంలో ఉంటుంది. అగ్నియందు ఆహుతి వేయగా అది సూర్యుణ్ణి చేరి అతనినుండి వర్షంరాగా, దానినుండి అన్నం, దానినుండి ప్రజలు పుడుతున్నారని ప్రసిద్ధ గీతాశ్లోకం ఉంది కదా! అనగా యజ్ఞరూపమైన బీజం మాదిరిగా ఉండేవాడు.

**''అగ్నౌ ప్రాస్తాహుతిః**
**సమ్యగాదిత్య ముపతిష్ఠతే,**
**ఆదిత్యా జ్జాయతే వృష్టిః**
**వృష్టే రన్నం తతః ప్రజాః.''**

సంయుగా పీడవాహనః = నందీశ్వరుణ్ణి యుద్ధంలో టెక్కెంగానూ, వాహనం గానూ కలవాడు. వృషభవాహనుడూ ఆయనే; వృషభధ్వజుడూ ఆయనే. *2 1 0*

తీక్ష్ణతాపః = అగ్నిరూపంలో ఉన్నవాడు.

| | | |
|---|---|---|
| హర్యశ్వః | = | వేగంగా పోయే గుఱ్ఱాలు వాహనంగా కలవాడు. అనగా సూర్యమండలంలో ఉన్నవాడు. |
| సహాయః | = | జీవునకు సఖునిగా ఉండేవాడు. |
| కర్మకాలవిత్ | = | కర్మలనూ, తిథిరూపమైన కాలాన్ని తెలిసికొన్నవాడు. |
| విష్ణుప్రసాదితః | = | చక్రంకొరకు విష్ణువుచేత ప్రసన్నునిగా చేసికొనబడిన వాడు. |
| యజ్ఞః | = | విష్ణురూపంలో ఉన్నవాడు. ''యజ్ఞో వై విష్ణుః'' అని వేదమంత్రం. |
| సముద్రః | = | సముద్రరూపంలో ఉన్నవాడు. |
| బడబాముఖః | = | సముద్రజలాన్ని బడబాగ్నిరూపంలో ఇంకింప చేయువాడు. |
| హుతాశనసహాయః | = | వాయురూపుడు. |
| ప్రశాంతాత్మా | = | తరంగాలు లేని సముద్రం మాదిరిగా ప్రశాంతంగా ఉన్నవాడు. 220 |
| హుతాశనః | = | అగ్నిరూపంలో ఉన్నవాడు. |
| ఉగ్రతేజాః | = | ఉగ్రమైన తేజస్సు కలవాడు. |
| మహాతేజాః | = | అన్ని దిశలందు ప్రకాశకంగా ఉన్నవాడు. |
| జన్యః | = | యుద్ధంలో సమర్థుడు. |
| విజయకాలవిత్ | = | విజయకాలమును తెలియనివాడు పరాజితుడగును. అట్టి కాలాన్ని తెలిసినవాడు (లేదా విజయదశమినాటి సాయంకాలంలో విజయ ముహూర్తం ఉంటుంది. అది తెలిసినవాడని చెప్పవచ్చు). |
| జ్యోతిషామయనం | = | గ్రహనక్షత్ర గమనాన్ని సూచించు జ్యోతిశ్శాస్త్ర రూపంలో ఉన్నవాడు. కాలాన్ని తెలిసినవాడూ ఆయనే; కాలరూపుడు కూడా ఆయనే. |

| | | |
|---|---|---|
| సిద్ధిః | = | జయరూపమైన సిద్ధి స్వరూపంగా కలవాడు. |
| సర్వవిగ్రహః | = | కాలాదికమైన సమస్తమూ శరీరంగా కలవాడు. సంధివిగ్రహః - అనే పాఠంవల్ల సంధి, విగ్రహ, యాన, ఆసనాది రూపుడు. |
| శిఖీ | = | పిలక కలిగిన గృహస్థుడు. |
| ముండీ | = | అట్టి శిఖలేని సన్న్యాసి. దీనివల్ల జీవితాంతం బ్రహ్మచారిగా ఉండే నైష్ఠిక బ్రహ్మచారి కూడా చెప్పబడుచున్నాడు. దండీ - అనే పాఠం ఉంటే మోదుగ, వేణువు మొదలగు దండాలను ధరించిన బ్రహ్మచారి స్వరూపుడు. 230 |
| జటీ | = | జటలు కలిగిన వానప్రస్థుడు. |
| జ్వాలీ | = | జ్వాలలు కల్గినవాడు. అర్చిరాదిమార్గ స్వరూపుడు. పై శిఖి మొదలగు వారిచే ప్రార్థింప దగినవాడు. |
| మూర్తిజః | = | శరీరమునందు పుట్టుచున్నవాడు. |
| మూర్ధగః | = | సహస్రారమును పొందువాడు. |
| బలీ | = | బలవంతుడు. వలీ - అనే పాఠం ఉంటే వృద్ధుడని అర్థం. |
| వైణవీ | = | వేణువు, పణవము, తాళము - మున్నగునవి వాద్య విశేషములు. వేణువు కలవాడు వైణవి. |
| పణవీ | = | పణవము కలవాడు పణవి. |
| తాలీ | = | తాళము కలవాడు తాలి. |
| ఖలీ | = | ధాన్యస్థానము కలవాడు. |
| కాలకటంకటః | = | కాలుని (యముని) చుట్టుకూడా మాయను చుట్టువాడు. శాలీకటంకటః - అనే పాఠంలో చెట్లను చుట్టు వాయువునుకూడా చుట్టు ఆకాశ రూపుడు. 240 |

నక్షత్రవిగ్రహమతిః = నక్షత్ర గ్రహతారాది శరీరము కలిగిన కాలచక్రాన్ని అనుసరించు మతి కలిగిన దైవజ్ఞ స్వరూపుడు. లేదా, కాలచక్రాన్ని నడిపేవాడు.

గుణవృద్ధిః = విషయములందు బుద్ధికలిగిన జీవరూపుడు.

లయః = ఇతనియందు అన్నియు లీనమౌతున్నాయి.

అగమః = అచంచలుడు. కూటస్థుడు. చిన్మాత్రుడు. 'యమః' - అనే పాఠం ఉంటే. నియమించువాడు. అయస్కాంతము వంటివాడు.

ప్రజాపతిః = విరాట్టు.

విశ్వబాహుః = అందరి బాహువులూ తన బాహువులుగా కలిగినవాడు.

విభాగః = వ్యష్టికార్యరూపుడు.

సర్వగః = సమష్టి కార్యరూపుడు.

అముఖః = కనుక, అతడు అముఖుడు. అనగా ప్రత్యేక ముఖము అంటూ లేనివాడు. భోగసాధనాలు లేనివాడు. అభోక్త. 'సర్వతోముఖః' - అనే పాఠం ఉంటే ఒక్కనామంగానే పరిగణించాలి.

విమోచనః = సంసారాన్ని త్యజించునట్లు చేసేవాడు. మోక్షదాత. 250

సుసరణః = పొందదగినవాడు. 'సుశరణః' - అనినచో తిరిగి పుట్టటం, మరణం లేని పదవిని ఇచ్చువాడని అర్థం.

హిరణ్య కవచోద్భవః = మనలను హరించు హిరణ్యమనెడి మాయ - అందుండి పుట్టి కవచం మాదిరిగా ఉండు శరీరంలో పుట్టినవాడు. ''హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం'' - అని మంత్రము.

మేఢ్రజః = లింగమునందు పుట్టినవాడు.

| | | |
|---|---|---|
| బలచారీ | = | వనమునందుండు శబరరూపుడు. ''దేవా వై బలే గాః పర్యపశ్యన్'' అనే మంత్ర బ్రాహ్మణ వచనములో బలశబ్దానికి వనమని అర్థం. |
| మహీచారీ | = | సమస్తమైన భూమండలంలో చరించువాడు. |
| స్రుతః | = | అన్నిచోట్ల ఉండువాడు. |
| సర్వతూర్యనినాదీ | = | సర్వవాద్యాలను మ్రోగించేవాడు. |
| సర్వాతోద్య పరిగ్రహః | = | తోలుటకు వీలైన జీవపశువులను పరిగ్రహించి పశుపతియైనవాడు. |
| వ్యాళరూపః | = | శేషుని రూపంలో ఉండువాడు. |
| గుహావాసీ | = | హృదయగుహలో ఉండువాడు, యోగి. *260* |
| గుహః | = | కార్తికేయుడు. |
| మాలీ | = | వనమాలను ధరించినవాడు. |
| తరంగవిత్ | = | తరంగాలతో సమానమైన విషయసుఖాలను పొందేవాడు. |
| త్రిదశః | = | ఎవనినుండి జన్మ, స్థితి, నాశాలనే మూడు దశలు ప్రాణులకు కలుగుచున్నవో అట్టివాడు. |
| త్రికాలధృక్ | = | మూడుకాలాలలో పుట్టిన వస్తువులను ధరించు వాడు. |
| కర్మసర్వబంధ విమోచనః | = | సంచితకర్మలనుండి, అవిద్య మొదలైన వాని నుండి విమోచనము చేయువాడు. |
| బంధనస్త్వ సురేంద్రాణాం | = | వామనరూపంలో బలిని బంధించువాడు. |
| యుధి శత్రువినాశనః | = | యుద్ధంలో శత్రువులను నశింపచేయువాడు. |
| సాంఖ్యప్రసాదః | = | ఇది ఆత్మ, ఇది అనాత్మ యని తెల్పునది సాంఖ్యము. అట్టి జ్ఞానంవల్లనే తెలిసికొన దగిన వాడు. లేదా సాంఖ్యజ్ఞానా న్నిచ్చు దత్తాత్రేయుడు. |

| | | |
|---|---|---|
| దుర్వాసాః | = | రుద్రాంశసంభూతుడైన దుర్వాసో మహాముని రూపంలో ఉన్నవాడు. 270 |
| సర్వసాధునిషేవితః | = | బ్రాహ్మణులకు రాజైన సోమునిచే సేవింపదగినవాడు. |
| ప్రస్కందనః | = | బ్రహ్మాదులను కూడా తరుమువాడు. ''మన్యేత్వా చ్యవన మచ్యుతానాం'' అని మంత్ర వర్ణము. |
| విభాగజ్ఞః | = | ప్రాణులకు ఆ యా కర్మఫలాలను విభజించి యిచ్చువాడు. |
| అతుల్యః | = | అందువల్ల సాటిలేనివాడు. ''న త్వత్సమో స్త్యభ్యధికః కుతో న్యః'' అని గీత. |
| యజ్ఞభాగవిత్ | = | యజ్ఞసంబంధమైన హవిస్సులను విభజించుట తెలిసినవాడు. |
| సర్వవాసః | = | అన్నింటా ఉన్నవాడు. |
| సర్వచారీ | = | అన్నింటా చరించువాడు. |
| దుర్వాసాః | = | తడిసిన, దుర్లభమైన గజచర్మాన్ని బట్టగా కలిగిన వాడు. |
| వాసవః | = | ఇంద్రరూపుడు. |
| అమరః | = | మరణధర్మం లేనివాడు. 280 |
| హైమః | = | హిమాలయరూపంలో ఉండువాడు. |
| హేమకరః | = | బంగారానికి కర్త. జంబూద్వీపంలోని జంబూ వృక్షం నుండి జారిపడిన ఫలం బంగారు ఫలంగా మారుతోందని పురాణాలలో ఉంది. |
| అయజ్ఞః | = | కర్మలు లేనివాడు. |
| సర్వధారీ | = | సకలకర్మఫలాలను ధరించువాడు. |
| ధరోత్తమః | = | దిగ్గజాలు, కూర్మం మొదలైన ధరించేవాటిలో ఉత్తముడు. అతనికంటూ ఏ ఆధారం లేకపోయినా బ్రహ్మాండాన్ని ధరిస్తున్నాడు. |

లోహితాక్షః = ఎఱ్ఱని కన్నులు కలవాడు.

మహాక్షః = గొప్పవైన విశ్వవ్యాపకమైన ఇంద్రియాలు కలిగిన వాడు.

విజయాక్షః = విజయాన్ని కలిగించే రథం కలిగినవాడు.

విశారదః = విద్వాంసుడు.

సంగ్రహః = బాణాదులను, దాసులను స్వీకరించువాడు. 290

నిగ్రహః = ఇంద్రాదిదేవతలను దండించువాడు.

కర్తా = అందువల్ల అతడు కర్త.

సర్పచీరనివాసనః = పాములే వస్త్రబంధాలుగా కలవాడు.

ముఖ్యః = ముఖ్యుడు.

అముఖ్యః = దేవతలలో తక్కువవాడు అగ్ని. ఆ అగ్ని రూపంలో ఉండేవాడు. ఇక పరముడు విష్ణువు. వీరి మధ్యలో అందరు దేవతలూ ఉంటారు. అనే మంత్ర బ్రాహ్మణ వాక్యాన్ని అనుసరించి పై రెంటి నామాల వల్ల సర్వదేవతామయుడని సారాంశం. ''అగ్నిర్వై దేవానా మవమో, విష్ణుః పరమ స్తదంతరేణ సర్వా అన్యా దేవతాః'' అని మంత్రం.

దేహః = అత్యంత పుష్టికల దేహము కలవాడు.

కాహలిః = కాహల - అనునది వాద్యవిశేషము. అది కలిగిన వాడు. దేహారిః - అనే పాఠం కూడా ఉంది. అనగా దేహానికి శత్రువు.

సర్వకామదః = అన్ని కోరికల నిచ్చువాడు.

సర్వకాలప్రసాదః = సర్వకాలాలలో అనుగ్రహం చూపేవాడు.

సుబలః = శత్రుపీడలను అపహరించు సామర్థ్యం కలవాడు, అనగా దయానిధి. 300

బలరూపధృక్ = బలరామరూపుడై యుండువాడు. లేదా బలము, రూపమును ధరించినవాడు.

సర్వకామవరః = అన్నింటిలో కోరదగినది మోక్షం. ఆ రూపుడు.

సర్వదః = సర్వాన్ని ఇచ్చేవాడు.

సర్వతోముఖః = అన్ని వైపుల ముఖములు కలవాడు.

ఆకాశనిర్విరూపః = ఆకాశం నుండి అంతకు ముందు కనిపించకుండా ఉండిన మేఘము, మెరుపుతీగ, గాలి, వర్షా కాలంలో పుట్టినట్లే పుట్టి ఆకాశంలోనే కలిసి పోతున్నాయి. అట్లే పరమాత్మ నుండి జీవుడు పుడుతున్నాడు. తుదకు వానియందే లీన మౌతున్నాడు. మాములు పనులు చేస్తున్నపుడు జీవునిగా వ్యవహరింప బడుతున్నా ధ్యాన కాలంలో శరీరభావన నుండి విడివడి పై పరమాత్మలో లీనమౌతున్నాడు. సారాంశ మేమనగా ఆకాశం నుండి పుట్టినట్లుగా వివిధ రూపాలు ఇతనినుండి పుడుతున్నాయి. కనుక ఇతడు ఆకాశస్వరూపుడు.

నిపాతీ = దేహమనే గుంటలో పడి దానితో తాదాత్మ్యం చెందువాడు.

అవశః = అందువల్ల జీవుడు అవశుడైయున్నాడు. దేహ బంధంవల్ల పరిహరించడానికి వీలులేని దుఃఖాదులతో సంబంధం కలిగియున్నాడు.

ఖగః = హృదయాకాశంలో ఉండువాడు. అనగా శుద్ధ రూపంలో ఉన్నవాడు. హృదయాకాశం మాదిరిగా అసంగుడైనా, శుద్ధస్వరూపుడైనా జీవుడై మోహంలో చిక్కుకుంటున్నాడు. మోహం యొక్క గొప్పదనాన్ని ఏమని వర్ణించగలం?

రౌద్రరూపః = మహాభైరవుడు.

అంశుః = దేవతలలో ఒక భేదం. 310

ఆదిత్యః = అతనికి సహచరుడైన భగుడను పేరుగల దేవుడై యున్నాడు.

బహురశ్మిః = సూర్యుడే అతడు.

సువర్చసీ = మంచి తేజస్సు కలిగినవాడు.

వసువేగః = ఆత్మయందు అన్నింటిని స్థాపించు వసువే వాయువు. అట్టి వాయువువంటి వేగం కలవాడు. ''వాయుర్వావ సంవర్గః'' అని మంత్రం.

మహావేగః = దానికంటె వేగం కలవాడు.

మనోవేగః = ''మనోజవీయః'' అనే మంత్రంవల్ల గాలికంటె మనస్సువేగం కలది; దానికంటె వేగం కలవాడు.

నిశాచరః = నిశ యనగా అవిద్య. దానిచే విషయాలను అనుభవించువాడు.

సర్వవాసీ = అన్ని శరీరాలలోనూ ఉంటున్నాడు.

శ్రియావాసీ = శ్రీతో ఉండేవాడు. ఋక్కులు, సామంలు, యజుర్వేద మంత్రాలే ఇక్కడ శ్రీ = సంపద. అట్టి విద్యతో ఉండేవాడు. ''ఋచః సామాని యజూంషి సా హి శ్రీరమృతా సతాం'' -అని మంత్రం.

ఉపదేశకరః = అందువల్ల ఉపదేశం చేయడానికి యోగ్యుడు.
320

అకరః = ఆ ఉపదేశం కూడా మౌనంగా చేసేవాడు. మఱ్ఱిచెట్టు మూలంలో వృద్ధులైన శిష్యులు చుట్టూ ఉండగా యువకుడైన గురువు మౌనవ్యాఖ్య చేస్తున్నాడని, శిష్యుల సందేహాలు పోతున్నాయని దక్షిణామూర్తికి సంబంధించిన శ్లోకం ఉంది కదా!

**''చిత్రం వటతరోర్మూలే వృద్ధాః**
**శిష్యాః గురుర్యువా,**
**గురోస్తు మౌనవ్యాఖ్యానం**
**శిష్యాస్తు ఛిన్నసంశయాః.''**

మునిః = మౌనవంతుడు.

ఆత్మానిరాలోకః = దేహాదులనుండి వెలువడి ఆత్మను ఆలోకించు వాడు.

సంభగ్నః = లెస్సగా సేవింపబడువాడు.

సహస్రదః = అందువల్ల అనంతమైన ధనాదుల నిచ్చువాడు.

పక్షీ = గరుత్మంతుడు.

పక్షరూపః = మిత్రరూపంలో సాహాయ్యం చేయువాడు.

అతిదీప్తః = కోటిసూర్యుల తేజస్సువంటి తేజస్సు కలవాడు. శత్రుతేజస్సును నిరాకరించువాడు.

విశాంపతిః = అందువల్ల సమస్తప్రజలకు పతి. సార్వభౌముడు.

ఉన్మాదః = ఇతరులను మోహింపచేయువాడు. 330

మదనః = అందువల్ల మన్మథుడు.

కామః = స్త్రీ మొదలగు విషయరూపంలో ఉండి, కోరదగిన వాడు.

అశ్వత్థః = సంసార మనెడి వృక్షరూపంలో ఉండి, చెట్టు మాదిరిగా కోరికలను తీర్చువాడు.

అర్థకరః = ధనాదుల నిచ్చువాడు.

యశః = కీర్తి నిచ్చువాడు.

వాసుదేవః = మంచి కర్మఫలాలను పంచియిచ్చువాడు.

వామః = కర్మఫలరూపుడు. విషయసంపర్కంవల్ల పుట్టిన ఆనందమాత్ర స్వరూపుడు.

ప్రాక్ = అందరికంటె ముందున్నవాడు.

దక్షిణః = ముల్లోకాలను ఆక్రమించు సమర్థత కలవాడు.

వామనః = బలిని బంధించిన వామన రూపంలో ఉన్నవాడు.

340

| | | |
|---|---|---|
| సిద్ధయోగీ | = | సనత్కుమారుడు మొదలైన సిద్ధుల రూపంలో ఉన్నవాడు. |
| మహర్షిః | = | వసిష్ఠాది రూపాలలో ఉన్నవాడు. |
| సిద్ధార్థః | = | ఋషభ, దత్తాత్రేయాది మహర్షుల రూపాలలో ఉన్నవాడు. |
| సిద్ధసాధకః | = | సిద్ధుడూ, సాధకుడూ ఆయనే. జ్ఞానం కలిగిన తరువాత సన్న్యాసాన్ని కోరే యాజ్ఞ వల్క్యాదులవలె విద్వత్ సన్న్యాసుల రూపంలో ఉన్నవాడు. |
| భిక్షుః | = | చిహ్నములు ధరించిన హంస (సన్న్యాసి) స్వరూపుడు. |
| భిక్షురూపః | = | ఎట్టి చిహ్నాలు లేని పరమహంస రూపంలో ఉంటాడు. |
| విపణః | = | ఎట్టి వ్యవహారాలు లేక, దండాదులను ధరించ కుండా ఉంటాడు. |
| మృదుః | = | సర్వభూతాలకు అభయా న్నిచ్చేవాడు. |
| అవ్యయః | = | గౌరవ, అవమానాలున్నా, సంతోష, దుఃఖాలు లేనివాడు. |
| మహాసేనః | = | దేవసేనాపతియైన కార్తికేయు రూపంలో ఉండేవాడు. 350 |
| విశాఖః | = | ఇంద్రునిచే వజ్రాయుధంచేత కొట్టబడినా, ఇంద్రునకు సహాయంగా ఉన్నవాడు. |
| షష్టిభాగః | = | ఇందు అరువది తత్త్వాలను చెబుతున్నాడు. (ఇందలి పదాల వివరణ ముందుగా ఇచ్చాను.) జాగ్రదవస్థ (1): బహిర్ముఖము (1); ప్రజ్ఞానము (1); జ్ఞానేంద్రియములు (5); కర్మేంద్రియములు (5); శబ్ద, స్పర్శ, రూప, రస గంధములు (5); మంతవ్య, బోద్ధవ్యములు - మననము చేయ దగినది; తెలిసికొనదగినది (2); ప్రాణములు (5); |

మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము (4); = 29. స్వప్నావస్థ (1); అంతర్ముఖము (1); ప్రజ్ఞానము (1); వాసనామయమైన శబ్దాదులు (26); = 29. సుషుప్త్యవస్థ (1); సూక్ష్మతరముఖమైన మనస్సు (1) = 2. 29+29+2=60. ఈ అరువదింటిని అనుభవించు వాడు.

గవాంపతిః = ఇంద్రియాలకు పతి. అనగా చలింప చేయువాడు.

వజ్రహస్తః = పర్వతాలను భేదించిన ఇంద్ర రూపుడు.

విష్కంభీ = విస్తారుడు.

చమూస్తంభనః = రాక్షససేనను స్తంభింపచేయువాడు.

వృత్తావృత్తకరః = వ్యూహనిర్మాణం చేసి, పరవ్యూహాలను భేదించి గాయాలు లేకుండా తిరిగివచ్చువాడు.

తాలః = సంసారసముద్రపు ఆధారాన్ని తెలిసికొన్న వాడు. శబ్దబ్రహ్మవేత్త.

మధుః = వసంతరూపుడు.

మధుక లోచనః = మధుకమనగా, కోయష్టిక అను ఒక పక్షి. దాని కన్నులవంటి కన్నులు కలవాడు. తేనె వంటి కన్నులు కలవాడు. పింగళనేత్రుడు. *360*

వాచస్పత్యః = దేవపురోహితుడు బృహస్పతి. అతని ననుసరించి మనుష్యుల, రాజుల పురోహితులు భూలోకంలో ప్రవర్తించుచున్నారు. ఆ రీతిగా ఈ లోకంలో మన కంటికి కనబడే పురోహితుడు వాచస్పత్యుడు.

వాజసనః = శుక్లయజుర్వేదానికి సంబంధిచినది వాజసనేయ శాఖ. దానిని ప్రవర్తింపచేయువాడు. అనగా అధ్వర్యుకర్మను చేయువాడు.

నిత్యమాశ్రమ పూజితః = ఎల్లపుడూ బ్రహ్మచర్యాదిగా ఆశ్రమాలలో ఉన్న వారిచేత పూజింపబడువాడు.

| | | |
|---|---|---|
| బ్రహ్మచారీ | = | బ్రహ్మమునందు చరించువాడు బ్రహ్మచారి, ఆ రూపంలో ఉండువాడు. |
| లోకచారీ | = | భిక్షురూపంలో బ్రాహ్మణాది గృహాలలో బిచ్చమెత్తువాడు. |
| సర్వచారీ | = | అన్నిచోట్ల సంచరించువాడు. ఆత్మజ్ఞానం వల్ల సర్వాత్మ స్వరూపుడైనవాడు. ''యం ఏవం వేదాహం బ్రహ్మాస్మి'', ''స ఇదం సర్వం భవతి'' అని మంత్రములు. |
| విచారవిత్ | = | అంతర్ముఖమైన గమనాన్ని తెలిసికొనువాడు. |
| ఈశానః | = | అంతర్యామిగా ఉంటూ నియంతగా ఉన్నవాడు. |
| ఈశ్వరః | = | వ్యాపించువాడు. |
| కాలః | = | జీవుల పుణ్యపాపాల ఫలాల నియ్యడానికి లెక్కబెట్టుచూ చిత్రగుప్తుని రూపంలో ఉన్నవాడు. 370 |
| నిశాచారీ | = | బ్రహ్మసంబంధమైన రాత్రియందు అనగా మహాప్రలయంలోకూడా చరించువాడు. ప్రత్యగానందాన్ని అనుభవించేవాడు. |
| పినాకవాన్ | = | రక్షించే పినాకమనే ధనుస్సును ధరించిన వాడు. |
| నిమిత్తస్థః | = | నిమిత్త మనగా లక్ష్యం. దైత్యాదులందు అంతర్యామిగా ఉండేవాడు. |
| నిమిత్తం | = | అతడు విశ్వరూపుడవడంచేత దైత్యులలో కూడా ఉంటాడు. |
| నందిః | = | సమృద్ధి. జ్ఞానసంపద అనే రూపంలో ఉంటాడు. ''ఏషా స్య పరమా సంపత్'' అని మంత్రం. |
| నందికరః | = | సంపత్తును కలిగించువాడు. |
| హరిః | = | హనుమంతుని రూపంలో ఉంటాడు. రామరూపుడైన విష్ణువునకు సాహాయ్యంగా ఉంటాడు. |
| నందీశ్వరః | = | శివవాహనమైన నందికి ఈశ్వరుడు. |

| | | |
|---|---|---|
| నందీ | = | శివగణరూపుడు. |
| నందనః | = | సంతోష పెట్టువాడు. 380 |
| నందివర్ధనః | = | సంతోషాన్ని పెంపొందించువాడు. |
| భగహారీ | = | ఇంద్రాదుల ఐశ్వర్యాలను అపహరించువాడు. |
| నిహంతా | = | మృత్యురూపంలో చంపువాడు. |
| కాలః | = | చతుష్షష్టి (64) కళలకు నిలయమైనవాడు. |
| బ్రహ్మ | = | అందువల్ల బ్రహ్మగా కీర్తింపబడ్డాడు. గొప్పయైన వాడు. |
| పితామహః | = | లోకానికి తండ్రియైన విష్ణువునకు కూడా తండ్రి. ఇందిర లోకమాతగా ఉండగా ఆమె భర్తయైన విష్ణువు లోకానికి తండ్రి కదా! |
| చతుర్ముఖః | = | విధాత. |
| మహాలింగః | = | సర్వదేవ అసురాదులకు పూజ్యమైన చిహ్నము కలవాడు. |
| చారులింగః | = | అందమైన వేషం కలవాడు. |
| లింగాధ్యక్షః | = | ప్రత్యక్షాది ప్రమాణాలకు అధ్యక్షుడుగా ఉంటూ ప్రవృత్తి నివృత్తులను నియమిస్తున్నాడు. 390 |
| సురాధ్యక్షః | = | కన్ను మొదలగు ఇంద్రియాలకు అధిష్ఠాతలైన దేవతలకు కూడా అధ్యక్షస్థానంలో ఉన్నవాడు. |
| యోగాధ్యక్షః | = | ఇంద్రియం దేవతలను హృదయాకాశంలో ఏకమగునట్లుగా చేయుట యోగము. దానికి కూడా అధ్యక్షుడు. అతని దయచేతనే ఈ యోగం సిద్ధిస్తోంది. ''అత్ర హ్యేతే సర్వే ఏకం భవంతి'' అని మంత్రం. |
| యుగావహః | = | నాల్గు యుగాలను ప్రవర్తింపచేయువాడు. |
| బీజాధ్యక్షః | = | ధర్మాధర్మ రూపమైన బీజానికి ఫలాన్నిచ్చు వాడు. |

| | | |
|---|---|---|
| బీజకర్తా | = | అట్టి బీజకర్త. |
| అధ్యాత్మానుగతః | = | అధ్యాత్మ శాస్త్రాన్ని అనుసరించు సాధక రూపంలో ఉండువాడు. |
| బలః | = | ధైర్యం మొదలగు బలాలు కలవాడు. |
| ఇతిహాసః | = | భారతాది ఇతిహాసాల రూపంలో ఉన్నవాడు. |
| సకల్పః | = | యజ్ఞాలు చేయించడంలో విధించే శాస్త్ర రూపంలో ఉంటాడు. |
| గౌతమః | = | తర్కశాస్త్రకర్తయగు గౌతమముని రూపంలో ఉంటాడు. 400 |
| నిశాకరః | = | చంద్రుడు. చాంద్రవ్యాకరణాన్ని రచించినవాని రూపంలో ఉంటాడు. |
| దంభః | = | శత్రువుల నణచువాడు. |
| అదంభః | = | తనను అణచువాడు లేనివాడు. |
| వైదంభః | = | దంభ మనగా ధర్మధ్వజిత్వం. అనగా, టెక్కంగా ఉండే ధర్మం కలిగినవారు నిజంగా ధర్మం ఆచరించేవారు కారు. వారు ధర్మ ధ్వజులు. అట్లు కానివారికి ప్రియమైన వాడు. |
| వశ్యః | = | భక్తులకు అధీనుడు. |
| వశకరః | = | ఇతరులను వశం చేసికొన్నవాడు. |
| కలిః | = | దేవాసురులకు వైరం పెట్టువాడు. |
| లోకకర్తా | = | పదునాలుగు భువనాలను నిర్మించువాడు. |
| పశుపతిః | = | గడ్డిపోచ మొదలు బ్రహ్మవరకూ ఉన్న జీవ పశువులకు పతి. |
| మహాకర్తా | = | పంచభూతాలను నిర్మించినవాడు. 410 |
| అనౌషధః | = | ధాన్యాదులు లేనివాడు, అభోక్త. |
| అక్షరం | = | క్షరము కానివాడు. అవ్యయుడని భావము. |

| | | |
|---|---|---|
| పరమంబ్రహ్మ | = | అన్నాదులకంటె ఉత్కృష్టమైన ఆనందమాత్ర స్వరూపుడు. |
| బలవాన్ | = | బలానికి అభిమానిదేవత. |
| శక్రః | = | అందువల్ల శక్రుడని (ఇంద్రుడని) పిలువ బడుతున్నాడు. శతక్రతు - శబ్దంలో 'శత'లోని 'త' క్రతులోని తు లోపించగా శక్రుడయ్యాడు (శక్రః). |
| నీతిః | = | దండింపదగినవారిలో దండించు నీతికలవాడు. |
| అనీతిః | = | దానికి భిన్నమైనది అనీతి, అది కలవాడు. |
| శుద్ధాత్మా | = | నిర్మలమైన చిత్తం కలవాడు. |
| శుద్ధః | = | శుద్ధుడు. దోషాలులేనివాడు. |
| మాన్యః | = | గౌరవింపదగినవాడు. 420 |
| గతాగతః | = | వచ్చుట, పోవుట అనునది సంసార ధర్మం. అట్టి ధర్మం కలవాడు. |
| బహుప్రసాదః | = | మిక్కిలి అనుగ్రహం కలవాడు. |
| సుస్వప్నః | = | స్వప్నావస్థయందు తైజసుని రూపంలో ఉండేవాడు. |
| దర్పణః | = | అద్దం మాదిరిగా విశ్వప్రతిబింబదర్శనానికి నిలయు మైనవాడు. |
| అమిత్రజిత్ | = | లోపల, బయట ఉన్న శత్రువులను జయించు వాడు. |
| వేదకారః | = | పరమేశ్వరుని నిట్టూర్పులనుండి వేదాలు వచ్చినట్లు మంత్రం ఉంది: ''నిఃశ్వసితమేతత్ యదృగ్వేదః'' అట్లా వేదాలకు కర్త. |
| మంత్రకారః | = | వేదమంత్రాలకంటె భిన్నంగా ఉన్న తాంత్రిక, పౌరాణిక మంత్రాలకు కర్త. |
| విద్వాన్ | = | విద్వాంసుడు. |
| సమరమర్దనః | = | యుద్ధంలో శత్రువులను మర్దించువాడు. |

| | | |
|---|---|---|
| మహామేఘనివాసీ | = | ప్రళయకాలంలో ఉన్న మేఘాలకు అధిష్ఠాన దేవతగా ఉండి, అందుండువాడు. 430 |
| మహాఘోరః | = | ప్రళయానికి కూడా కర్త. |
| వశీ | = | అన్నింటిని తన గుప్పెట్లో పెట్టువాడు. |
| కరః | = | జగత్తును హింసించువాడు. అనగా సంహార కర్త. |
| అగ్నిజ్వాలః | = | అగ్నియొక్క జ్వాలవలెదిరిగా తేజస్సు కలిగినవాడు. |
| మహాజ్వాలః | = | అంతకంటె మహాజ్వాలారూపుడు. |
| అతిధూమ్రః | = | ప్రళయాగ్నిరూపంలో అన్నింటిని దహించడం వల్ల పొగరూపంలో ఉండేవాడు. |
| హుతః | = | హోమం చేయడంవల్ల ప్రీతుడై ఉంటాడు. |
| హవిః | = | పాలు మొదలగు హవిస్సు రూపంలో ఉంటాడు. |
| వృషణః | = | కర్మఫలాలను వర్షించునది వృషణము. అనగా ధర్మం. అది తన యందు కలవాడు. వృషమనగా ధర్మం. |
| శంకరః | = | సుఖాన్ని ఇచ్చేవాడు. 440 |
| నిత్యం వర్చస్వీ | = | ఎల్లపుడూ కాంతిమంతుడు. |
| ధూమ కేతనః | = | అగ్నిరూపంలో పొగ జెండాగా కలవాడు. |
| నీలః | = | మరకతవర్ణంలో ఉండువాడు. |
| అంగలుబ్ధః | = | అంగమనగా స్వీయమైన అవయవం, అదియే లింగము. అందు లోభంకలవాడు. నీలమైనా అనీలమైనా అట్టి లింగంలో సన్నిహితుడుగా ఉండేవాడు. |
| శోభనః | = | మంగళకారకుడు. |
| నిరవగ్రహః | = | అడ్డంకులు లేకుండా మనోరథమును వర్షించువాడు. |
| స్వస్తిదః | = | మంగళప్రదుడు. |

| | | |
|---|---|---|
| స్వస్తిభావః | = | ఎల్లపుడూ ఉన్నాడనే భావమే స్వస్తిభావము. అది కలిగినవాడు. |
| భాగీ | = | యజ్ఞమునందు భాగం కలవాడు. |
| భాగకరః | = | యజ్ఞ హవిస్సులను విభజించువాడు. *4 5 0* |
| లఘుః | = | శీఘ్రవంతుడు. |
| ఉత్సంగః | = | అంటీముట్టనివాడు. |
| మహాంగః | = | మహాలింగుడు. |
| మహాగర్భపరాయణః | = | పుట్టించు సామర్థ్యంకల మన్మథుని రూపంలో ఉండువాడు. |
| కృష్ణవర్ణః | = | విష్ణురూపంలో నల్లగా ఉండువాడు. |
| సువర్ణః | = | సాంబ రూపంలో తెల్లగా ఉండువాడు. |
| సర్వదేహినాం ఇంద్రియః | = | సర్వదేహధారుల ఇంద్రియాలలో ఉండువాడు. |
| మహాపాదః | = | పెద్దవైన పాదాలు కలవాడు. |
| మహాహస్తః | = | పెద్దవైన చేతులు కలవాడు. |
| మహాకాయః | = | పెద్దదైన శరీరము కలవాడు. *4 6 0* |
| మహాయశాః | = | గొప్పదైన కీర్తి కలవాడు. |
| మహామూర్ధా | = | గొప్పదైన తల కలవాడు. |
| మహామాత్రః | = | గొప్పదైన ప్రమాణము కలవాడు. |
| మహానేత్రః | = | గొప్పవైన నేత్రములు కలవాడు. |
| నిశాలయః | = | నిశయే అవిద్య. అది యెందు లయమగునో అతడు నిశాలయుడు. |
| మహాంతకః | = | మృత్యువునకు మృత్యువు, |
| మహాకర్ణః | = | గొప్పవైన చెవులు కలవాడు. |
| మహోష్ఠః | = | గొప్పదైన పెదవి కలవాడు. |

మహాహనుః = గొప్పదైన దవడ కలవాడు.

మహానాసః = గొప్పదైన ముక్కు కలవాడు. 470

మహాకంబుః = గొప్పదైన కంఠము (కుత్తుక) కలవాడు.

మహాగ్రీవః = గొప్పదైన మెడ కలవాడు.

శ్మశానభాక్ = శరీరాలను సూక్ష్మప్రాయములుగా చేయువాడు. అనగా దేహబంధాలను పోగొట్టేవాడు.

మహావక్షాః = గొప్పదైన వక్షస్సు కలవాడు. 'మహారక్షః' - అనే పాఠాన్ని బట్టి రక్షణ ఇచ్చువాడు.

మహోరస్కః = గొప్పదైన వక్షస్సు కలవాడు.

అంతరాత్మా = లో నున్న ఆత్మ కలవాడు.

మృగాలయః = తొడపైనున్న మృగము కలవాడు.

లంబనః = చెట్లకు వ్రేలాడు పండ్లమాదిరిగా ఇతని నుండి అనేక బ్రహ్మాండాలు వ్రేలాడుతున్నాయి.

లంబితోష్ఠః = ప్రళయకాలంలో విశ్వాన్ని మ్రింగడానికి పొడవుగా చేసిన పెదవులు కలవాడు.

మహామాయః = బ్రహ్మాదులకు కూడా జయింప శక్యముకాని మాయతో ఉండువాడు. 480

పయోనిధిః = పాలసముద్రరూపంలో ఉండువాడు.

మహాదంతః = గొప్పవైన దంతాలు కలవాడు.

మహాదంష్ట్రః = గొప్పవైన కోరలు కలవాడు.

మహాజిహ్వః = గొప్పదైన నాలుక కలవాడు.

మహాముఖః = గొప్పదైన ముఖము కలవాడు.

మహానఖః = నృసింహావతార రూపంలో ఉండువాడు.

మహారోమా = వరాహావతార రూపంలో ఉండువాడు.

మహాకోశః = పెద్దదైన పొట్ట కలవాడు.

మహాజటః = గొప్పవైన జటలు కలవాడు.

ప్రసన్నః = అనుగ్రహమూర్తి. 490

ప్రసాదః = అనుగ్రహించు స్వభావము కలవాడు.

ప్రత్యయః = అనుభవరూపుడు.

గిరిసాధనః = యుద్ధంలో పర్వతాన్నే ధనువుగా కలిగినవాడు.

స్నేహనః = పిల్లలపట్ల తండ్రిమాదిరిగా స్నేహాన్ని చూపువాడు.

అస్నేహనః = అది లేనివాడు.

అజితః = జయింపబడనివాడు.

మహామునిః = మిక్కిలి మౌనవంతుడు.

వృక్షాకారః = సంసార వృక్షమువంటి ఆకారము కలవాడు.

వృక్షకేతుః = సంసార వృక్షమునే జెండాగా అనగా గుర్తుగా కలవాడు. దేహేంద్రియాలు లేకుండా బ్రహ్మను గురించి తెలిసికోలేము కదా!

అనలః = ఇది చాలు - అనని అగ్ని స్వరూపుడు. 500

వాయువాహనః = ఒక దేశం నుండి మరొకదేశం వెళ్లే గాలియే వాహనంగా కలవాడు.

గండలీ = గుట్టలయందు సంచరించువాడు.

మేరుధామా = మేరువే నిలయంగా కలవాడు.

దేవాధిపతిః = దేవతలకు అధిపతి.

అథర్వశీర్షః = అథర్వమే శీర్షముగా కలవాడు.

సామాస్యః = సామమంత్రం ముఖంగా కలవాడు.

ఋక్ సహస్రా మితేక్షణః = అనంతఋక్కులే చూపులుగా కలవాడు.

యజుః పాదభుజః = యజుర్వేదమే పాదాలు, చేతులుగా కలవాడు.

గుహ్యః = ఉపనిషత్తులే నిలయముగా కలవాడు.

| | | |
|---|---|---|
| ప్రకాశః | = | కర్మకాండ రూపంలో ఉండువాడు. 510 |
| జంగమః | = | నరులు, పశువుల రూపములో ఉండువాడు. |
| అమోఘార్థః | = | వ్యర్థముకాని యాచన కలవాడు. |
| ప్రసాదః | = | దయాళువు. |
| అభిగమ్యః | = | సులభంగా పొందదగినవాడు. |
| సుదర్శనః | = | ఎవనిని చూచుటచే మంగళము కల్గునో అట్టివాడు. |
| ఉపకారః | = | ప్రీతిరూపములో ఉండువాడు. |
| ప్రియః | = | సుఖము నిచ్చువాడు. |
| సర్వః | = | ఎదురుగా వచ్చువాడు. |
| కనకః | = | బంగారు మొదలైన ప్రియవస్తువుల రూపంలో ఉండువాడు. |
| కాంచనచ్ఛవిః | = | బంగారు కాంతి కలవాడు. 520 |
| నాభిః | = | భువనానికి మధ్యదేశము నాభి. అది యజ్ఞము. అట్టి రూపంలో ఉండువాడు. యజ్ఞము మిక్కిలి యైన ఊర్ధ్వగతిని ప్రసాదించునది కాదు. కనుక అది నాభి. |
| నందికరః | = | యజ్ఞఫల సమృద్ధి నిచ్చువాడు. |
| భావః | = | యజ్ఞముపట్ల శ్రద్ధారూపములో ఉండువాడు. |
| పుష్కర స్థపతిః | = | బ్రహ్మాండమునకు స్వామి. |
| స్థిరః | = | పర్వతాది రూపములో ఉండువాడు. |
| ద్వాదశః | = | మానవులకు గర్భవాసాదులు పది దశలుగా ఉంటాయి. అందు మృత్యువు దశమి. పద కొండవది స్వర్గము. మోక్షము ద్వాదశి. సంసారాన్ని బట్టి మోక్షమే చివరి దశ. ఆ రూపములో ఉంటాడు. |
| త్రాసనః | = | భయమును పుట్టించువాడు. |

ఆద్యః = సంసారముకంటె ప్రాచీనుడు, శుద్ధుడు.

యజ్ఞః = జీవేశ్వరులను కలుపునట్టి యోగమే యజ్ఞము. తత్ స్వరూపుడు.

యజ్ఞసమాహితః = యజ్ఞమునందుండువాడు. దానివల్ల లభించువాడు.

నక్తం = మహామోహస్వరూపుడు

కలిః = ఆ మోహం నుండి పుట్టిన కామక్రోధాది స్వరూపుడు.

కాలః = ఆ కామాదులవల్ల జనన మరణప్రవాహం కల్గుతోంది. దానికి కారణమైనవాడు.

మకరః = కాలచక్రం మొసలిరూపంలో ఉంటుంది. అట్టి స్వరూపుడు.

కాలపూజితః = మృత్యువుచేత పూజింపబడువాడు.

సగణః = ప్రమథాది గణాలతో కూడియుండువాడు.

గణకారః = బాణాసురాది భక్తులను తన గణంగా చేసికొన్నవాడు.

భూతవాహనసారథిః = భూతములయొక్క యోగక్షేమాలను నిర్వహించు బ్రహ్మను సారథిగా చేసికొన్నవాడు.

భస్మశయః = దోషాలను పోగొట్టునది లేదా ప్రకాశింపజేయునది భస్మము. సర్వపాపాలనుండి, పాశాలనుండి, రోగాలనుండి రక్షించేది భస్మమని లింగపురాణం అంటోంది.

**''భర్త్సనాత్ సర్వపాపానాం,**
**పాశానాం చ మహామునే,**
**భస్మేతి కీర్త్యతేరక్షా**
**రోగాణాం చాపి భర్త్సనాత్.''**

భస్మం పూసుకుంటే ముక్తి వస్తుందా - అని ప్రశ్న. భస్మంతో కూడినవానికి ముక్తి జ్ఞానం కల్గుతుందని అథర్వశీర్షోపనిషత్తు అంటోంది.

అందు ''అగ్నిరితి భస్మ'' మొదలగు మంత్రాలచే భస్మమును అభిమంత్రించి ధరించాలని ఉంది. అది పాశుపత వ్రతము. అట్టి భస్మమునందు శయనించువాడు శంకరుడు. వృద్ధశాతాతపస్మృతిలో బ్రహ్మ హత్యాది మహాదోషాలను కూడా పోగొట్టేది భస్మమని ఉంది.

''స్తేయం కృత్వా గురుదారాంశ్చ గత్వా,
మద్యం పీత్వా బ్రహ్మ హత్యాం చ కృత్వా,
భస్మచ్ఛన్నో భస్మశయ్యాం శయానో
రుద్రా ధ్యాయీ ముచ్యతే సర్వపాపైః.''

భస్మగోప్తా = భస్మంచే జగత్తును రక్షించువాడు. రక్ష, మంగళము, పవిత్రము మొదలగు వాటి నిమిత్తమై భస్మమునిచ్చినట్లు భగవద్వచనము. 5 4 0

''రక్షార్థం మంగళార్థం చ
పవిత్రార్థం చ భామిని,
లాంఛనార్థం చ భక్తానాం
భస్మ దత్తం మయాపురా.''

భస్మభూతః = మంకణ మహాముని తపస్సు చేస్తూ ఉండగా అతని చేతినుండి శాకరసం రావడం చూసి గంతులు వేశాడు. అతని అహంకారం పోగొట్టడం కోసం శంకరుడు తన వ్రేలిని ఛేదించి దానినుండి భస్మమును చూపించాడు. తన శరీరమే భస్మమయ మని చూపించాడు. కనుక శంకరుడు భస్మభూతుడు. ఈ కథ భారతంలో ఉంది.

తరుః = కల్పవృక్షాది తరుస్వరూపుడు (చెట్టు).

గణః = భృంగిరిటి, నంది మొదలగు ప్రమథగణ స్వరూపుడు.

లోకపాలః = పదునాలుగు భువనాలను రక్షించువాడు.

అలోకః = లోకాతీతుడు.

మహాత్మా = పూర్ణుడు.

సర్వపూజితః = అందరిచే పూజింపబడువాడు.

| | | |
|---|---|---|
| శుక్లః | = | శుద్ధుడు. |
| త్రిశుక్లః | = | శుద్ధమైన త్రికరణములు (మనస్సు, వాక్కు, కాయము) కలవాడు. |
| సంపన్నః | = | అందువల్ల సంపన్నుడు.అతనికే కైవల్య ప్రాప్తి. 550 |
| శుచిః | = | ఆగామికర్మసంగం లేనివాడు. |
| భూతనిషేవితః | = | పూర్వకాలమునందు మహాత్ములందరిచే పూజింప బడినవాడు. |
| ఆశ్రమస్థః | = | నాల్గు ఆశ్రమాలలోను ధర్మరూపంలో ఉండేవాడు. |
| క్రియావస్థః | = | యాగాది క్రియలలో ధర్మరూపంలో ఉండేవాడు. |
| విశ్వకర్మమతిః | = | విశ్వకర్మయొక్క కౌశలమునం దుండువాడు. |
| వరః | = | కోరదగినవాడు. |
| విశాలశాఖః | = | దీర్ఘబాహువులు కలవాడు. |
| తామ్రోష్ఠః | = | ఎఱ్ఱని పెదవి కలవాడు. |
| అంబుజాలః | = | సాగరస్వరూపుడు. |
| సునిశ్చలః | = | పర్వతాది రూపంలో ఉండేవా డు. 560 |
| కపిలః | = | కపిలవర్ణ రూపంలో ఉండేవాడు. |
| కపిశః | = | కపిశ వర్ణరూపంలో ఉండేవాడు. |
| శుక్లః | = | తెల్లనిరంగులో ఉండేవాడు. |
| ఆయుః | = | జీవనకాలరూపంలో ఉండేవాడు. |
| పరః | = | ప్రాచీనునిగా ఉండేవాడు. |
| అపరః | = | అర్వాచీనునిగా ఉండేవాడు. |
| గంధర్వః | = | చిత్రరథాదిగంధర్వ రూపంలో ఉండేవాడు. |
| అదితిః | = | దేవమాత అదితి. లేక భూరూపంలో ఉండేవాడు. |

తార్క్ష్యః = గరుత్మంతుని రూపంలో లేదా భూరూపంలో ఉండేవాడు.

సువిజ్ఞేయః = సులభంగా తెలిసికొనదగినవాడు. 570

సుశారదః = మంగళకరమైన వాక్కు కల్గినవాడు.

పరశ్వధాయుధః = గండ్రగొడ్డలి ఆయుధంగా కలవాడు.

దేవః = జయించు నిచ్ఛ కలవాడు.

అనుకారీ = భీష్ముని చంపుటకు చక్రాన్ని వదులుచున్నట్లుగా నటించువాడు.

సుబాంధవః = అర్జునసఖుడు.

తుంబవీణః = రుద్రవీణ కలిగినవాడు.

మహాక్రోధః = ప్రళయకాలంలో క్రోధమూర్తిగా ఉండువాడు.

ఊర్ధ్వరేతాః = దేవమనుష్యులకంటె వేఱైన బ్రహ్మావిష్ణ్వాది సంతానము కలిగినవాడు.

జలేశయః = శేషుడను పాన్పుపై విష్ణురూపంలో ఉండువాడు.

ఉగ్రః = అధికంగా మ్రింగువాడు. 580

వంశకరః = వేణువును చేయువాడు.

వంశః = వేణురూపుడు.

వంశనాదః = వేణువులోని నాదరూపుడు.

అనిందితః = నిందింపదగనివాడు.

సర్వాంగరూపః = సౌందర్యముతో కూడిన అన్ని అంగములు కలవాడు.

మాయావీ = మాయతో కూడినవాడు.

సుహృదః = ప్రత్యుపకారం కోరకుండా ఉపకారం చేయువాడు.

అనిలః = వాయురూపంలో ఉండువాడు.

| | | |
|---|---|---|
| అనలః | = | అగ్నిరూపంలో ఉండువాడు. |
| బంధనః | = | సంసారపాశరూపంలో ఉండువాడు. 590 |
| బంధకర్తా | = | సంసార నిర్మాత. |
| సుబంధనవిమోచనః | = | సంసార పాశమునుండి విడిపించువాడు. |
| సయజ్ఞారిః | = | యజ్ఞవిరోధులైన దైత్యులతో ఉండువాడు. |
| సకామారిః | = | కోరికలను త్రెంచిన యోగులతో ఉండువాడు. |
| మహాదంష్ట్రః | = | పెద్దవైన కోరలు కలవాడు. |
| మహాయుధః | = | పెద్దవైన ఆయుధాలు కలవాడు. |
| బహుధా నిందితః | = | దారుకావనంలో ఇతడు దిగంబరంగా ఉండగా తమ భార్యలను మోహించుటకు వచ్చిన దుష్టుడని ఋషులచే నిందింపబడినవాడు. |
| శర్వః | = | దారుకావనంలో ఉన్న మునులను మోహింపచేసినవాడు. |
| శంకరః | = | పైవారి క్షేమముకూడా ఎవని కరమునందు కలదో అట్టివాడు. |
| శంకరః | = | శంకలయొక్క సముదాయము శంకము. దానిని అగ్నివలె దహించువాడు. దారుకావనంలోనివారు ఇతణ్ణి నిందించారు. ఇతనిచే అజ్ఞాన మనెడి మోహంలో పడ్డారు. వారిపట్ల దయ చూపించి వారి సంశయాలను పోగొట్టి తత్త్వజ్ఞానాన్ని ఉపదేశించుట పైనాలుగు నామాల తాత్పర్యం. 600 |
| అధనః | = | దిగంబరుడుగా ఉండుటచే ధనం లేనివాడు. |
| అమరేశః | = | అయినా దేవతలకు ఈశుడు. |
| మహాదేవః | = | దేవేంద్రాది దేవతలకు కూడా పూజ్యుడు. సాంబ పురాణంలో మహా - అనే ధాతువు పూజార్థంలో వాడబడింది. |

''పూజ్యతే యః సురైః సర్వై
ర్మహాంశ్చైవ ప్రమాణతః
మహేతి ధాతుః పూజాయాం
మహాదేవః తతః స్మృతః.''

విశ్వదేవః = విశ్వ మనగా విష్ణువు, అతనికి కూడా ఆరాధ్యుడు.

సురారిహా = రాక్షసులను చంపువాడు.

అహిర్బుధ్న్యః = అహి యనగా సర్పము. దానికి విశేషణము బుధ్న్య మనగా మూలము. అనగా బ్రహ్మాండ మూలంలో, పాతాళంలో ఉండువాడగు శేషుడని, శేష స్వరూపుడని అర్థం. విష్ణుపురాణంలో సంకర్షణాత్మకుడైన రుద్రుడు మూడు జగత్తులను మ్రింగుచున్నాడని ఉంది. ''సంకర్షణాత్మకో రుద్రో నిష్క్రమ్యాత్తి జగత్త్రయమ్.''

అనిలాభః = వాయువుతో సమానుడు. వాయువు కంటికి కనబడకపోయినా, స్పర్శవల్ల ఎట్లా ఉందని అనుభవింపబడుతోందో అట్లే దానివల్ల విషయాదులను అనుభవించేవా డొకడున్నాడని అర్థం అవుతోంది.

''పరాగర్థ ప్రమేయేషు
యా ఫలత్వేన సమ్మతా,
సంవిత్ సైవేహ మేయోఽర్థో
వేదాంతోక్తి ప్రమాణతః.''

చేకితానః = ఒకేసారి అశేష, విశేష విషయాల విజ్ఞానాన్ని తెలిసికొన్నవాడు.

హవిః = హవిస్సు స్వరూపంగా కలవాడు. హరిః - యనే పాఠంవల్ల హరించువాడని అర్థం.

అజైకపాత్ = పదునొకండు రుద్రులలో ఒకడు. 610

కాపాలీ = ద్యులోకం, భూలోకం - అనే రెండు కపాలాలతో కూడిన బ్రహ్మాండానికీ అధీశుడు.

త్రిశంకుః = మూడు గుణాలే (సత్త్వ, రజస్తమోగుణాలు) మూడు మేకుల మాదిరిగా ఉన్నాయి. అది కలిగినవాడు - అనగా సంసారి. అందుకు గీత ప్రమాణం.

**''న తదస్తి పథివ్యాం వా**
**దివి దేవేషు వా పునః**
**సత్త్వం ప్రకృతి జైర్ముక్తం యదేభిః**
**స్యాత్ త్రిభిర్గుణైః.''**

అజితః = ఈ మూడింటికి లొంగనివాడు.

శివః = అందువల్ల, అతడు శుద్ధుడు. ఎట్టి ఉపాధి లేనివాడు. వాయుసంహితలో ఇట్లా ఉంది: ''విశుద్ధిః శివతా స్వతః''.

ధన్వంతరిః = గొప్పవైద్యుడు. దానికి మంత్రం ''భిషక్తమంత్వా భిషజాం శృణోమి.''

ధూమకేతుః = తోకచుక్క రూపంలో ఉండువాడు.

స్కందః = కుమారస్వామి రూపంలో ఉండువాడు.

వైశ్రవణః = కుబేర రూపంలో ఉండువాడు.

ధాతా = ధాత రూపంలో ఉండువాడు.

శక్రః = ఇంద్ర రూపంలో ఉండువాడు. 620

విష్ణుః = విష్ణురూపంలో ఉండువాడు.

మిత్రః = సూర్యరూపంలో ఉండువాడు.

త్వష్టా = త్వష్ట రూపంలో ఉండువాడు.

ధ్రువః = ధ్రువ రూపంలో ఉండువాడు.

ధరః = పర్వతం రూపంలో ఉండువాడు.

ప్రభావః = 'ప్రభావ' అనే పేరుతో పిలువబడే వసు రూపంలో ఉండువాడు.

సర్వగో వాయుః = సూత్రాత్మగా ఉండువాడు.

అర్యమా = సూర్యభేదముగా ఉండువాడు.

సవితా = సూర్యభేదముగా ఉండువాడు.

రవిః = సూర్యభేదముగా ఉండువాడు. 630

ఉషంగుః = ఒక రాజు పేరు ఉషంగుడు. మాంధాత యొక్క సహచరుడు. అతని రూపంలో ఉండువాడు. లేదా దహింపచేయు కిరణములు కలిగినవాడు. ధన్వంతరిః -మొదలుకొని వచ్చిన శబ్దాలు దేవతా విశేషాన్ని చెప్పే శబ్దాలు. లేదా అన్ని పదాలు శివునకే చెందుతాయి. శివుడందరిలో ఉన్నాడు కనుక, అట్లా చెప్పవచ్చు. కనుక, చెప్పినదే చెబుతున్నాడని భావించ నవసరం లేదు. పోనీ పునరుక్తి ఉంది అన్నా, స్తోత్రంలో దోషం కాదది.

విధాతా = అన్నివిధాలుగా పోషించువాడు.

మాంధాతా = జీవునకు తృప్తి నిచ్చువాడు.

భూతభావనః = భూతములకు (ప్రాణివర్గానికి) సత్యాన్ని అసత్యంగా భ్రమింపచేసేవాడు.

విభుః = పెక్కు ప్రకారాలుగా ఉంటున్నాడు.

వర్ణవిభావీ = తెలుపు మొదలగురంగులను భావించువాడు. అన్ని రంగులూ బ్రహ్మమునందు అభివ్యక్తీకరింప బడుతున్నాయి. అంతర్ముఖులగువారికి నాడీమార్గాలలో ప్రత్యక్షమౌతాయి.

సర్వకామగుణావహః = అంతర్ముఖత్వకాలంలో అన్ని కోరికలు, కోరదగిన విషయాలను, శాంత ఘోర మూఢ అనే యోగవిఘ్నాలను కల్గించే గుణాలను అన్నింటిని పొందించువాడు, ఇచ్చువాడు. శాంత్యాదులకు సుఖాస్వాద, విక్షేప, లయములని కూడా కలదు.

పద్మనాభః = విశ్వానికి నిలయమైనది పద్మం. అది నాభియందు మణిపూరకచక్రంలో ఉంటుంది.

అది కలిగినవాడు పద్మనాభుడు. నాభికి పైన విశ్వనిలయముంటుందని వేదం చెబుతోంది :-

**''నాభ్యాముపరి తిష్ఠతి,
విశ్వస్యాయతనం మహత్.''**

| | | |
|---|---|---|
| మహాగర్భః | = | బ్రహ్మాదులుఇతని ఉదరమునందుండువారు. |
| చంద్రవక్త్రః | = | అందమైన రూపంలో ఉండువాడు. *640* |
| అనిలః | = | వాయురూపంలో ఉండువాడు. |
| అనలః | = | అగ్నిరూపంలో ఉండువాడు. ఇంతకుముందు పట్టి భూతాలను (పంచమహాభూతాలను) చెప్పాడు. ఇప్పుడు ఆ యా భూతాల అభిమాని దేవతలను చెబుతున్నాడు. |
| బలవాన్ | = | బలవంతుడు. |
| ఉపశాంతః | = | శాంతుడు. |
| పురాణః | = | నిత్యనూతనంగా కనబడువాడు; లేదా సనాతనుడు. |
| పుణ్యచంచు | = | పుణ్యప్రదమైన ముక్కు కలవాడు. |
| ఈ | = | ఈ అనగా లక్ష్మి. ఆ రూపంలో ఉండువాడు. |
| కురుకర్తా | = | భామ - అనగా సత్యభామ అని అర్థం. అట్లే కురు - అనడంవల్ల కురుక్షేత్రం చెప్పబడింది. అవిముక్తమే కురుక్షేత్రమని వేదం అంటోంది. ''అవిముక్తం వై కురుక్షేత్రం''. సారాంశమేమనగా కర్మకు, ఉపాసనకు స్థానమైనవి కురుక్షేత్రం, వారాణసి. అటువంటి ప్రసిద్ధమైన కురుక్షేత్రాన్ని, వారాణసిని నిర్మించినవాడు. |
| కురువాసీ | = | పై రెండు క్షేత్రాలలోను ఉండువాడు. |
| కురుభూతః | = | పై క్షేత్రాల రూపంలో ఉండువాడు. *650* |
| గుణౌషధః | = | ఐశ్వర్యం, జ్ఞానం, వైరాగ్యం, ధర్మం - ఇత్యాదులకు ఔషధం మాదిరిగా ఉద్దీపన కలిగించువాడు. |

సర్వాశయః = అన్నియుూ లేదా అందరూ ఇతనియందు నిద్రింతురు. ఆ సుషుప్తిలో ప్రాజ్ఞరూపంలో ఉంటాడు. ''అత్ర హ్యేతే సర్వ ఏకం భవంతి'' అని మంత్రం.

దర్భచారీ = దర్భలపై (బర్హిస్సు పై) ఉంచిన హవిస్సులను తినువాడు.

సర్వేషాం ప్రాణినాం పతిః = సమస్తప్రాణులకు పతి.

దేవదేవః = దేవతలకు దేవుడు.

సుఖాసక్తః = సుఖమునందు ఆసక్తి కలవాడు.

సత్ = కార్య రూపుడు.

అసత్ = కారణ రూపుడు.

సర్వరత్నవిత్ = అన్ని పదార్థములందు ఉత్కృష్టమైన వస్తువులను పొందువాడు.

కైలాసగిరివాసీ = కైలాసగిరియందుండువాడు. 660

హిమవద్గిరి సంశ్రయః = హిమవత్ పర్వతమునందుండువాడు.

కూలహారీ = మహాప్రవాహరూపములో తీరములందలి చెట్లను కూలద్రోయువాడు.

కూలకర్తా = గొప్ప తటాకములను నిర్మించువాడు.

బహువిద్యః = పెక్కు విద్యలు కలవాడు.

బహుప్రదః = పెక్కింటి నిచ్చువాడు.

వణిజః = వర్తకరూపంలో ఉండువాడు.

వర్ధకీ = చెక్కువాని రూపంలో ఉండువాడు.

వృక్షః = చెక్కదగిన సంసారవృక్ష రూపంలో ఉండువాడు.

వకుళః = వకుళవృక్ష రూపంలో ఉండువాడు.

చందనః = గంధపుచెట్టు రూపంలో ఉండువాడు. 670

| | | |
|---|---|---|
| ఛదః | = | ఏడు ఆకుల అరటి రూపంలో ఉండువాడు. |
| సారగ్రీవః | = | దృఢమైన మెడ కలవాడు. |
| మహాజత్రుః | = | కంఠము, మూపు క్రిందనున్న గొప్పవైన ఎముకలు కలిగినవాడు. |
| అలోలః | = | లోలుపత్వము లేనివాడు. |
| మహౌషధః | = | ధాన్యాది స్వరూపుడు. |
| సిద్ధార్థకారీ | = | కృతార్థుని చేయువాడు. |
| సిద్ధార్థః ఛందో వ్యాకరణోత్తరః | = | సిద్ధాంతస్వరూపుడు. |
| సింహనాదః | = | సింహనాదము కలవాడు. |
| సింహదంష్ట్రః | = | సింహపు కోరలు కలవాడు. |
| సింహగః | = | సింహము నెక్కిన వాడు. 680 |
| సింహవాహనః | = | సింహాలతో కూడిన వాహనాన్ని - అనగా రథము నెక్కినవాడు. |
| ప్రభావాత్మా | = | గొప్పదైన భావరూపుడు. సత్తా రూపుడు. సత్యమునకు కూడా సత్యమైనవాడు. "ప్రాణో వై సత్యం తేషామేవ సత్యం" అని మంత్రము. |
| జగత్కాలస్థాలః | = | జగత్తును మ్రింగు కాలమే (కాలుడే) భోజన పాత్రగా కలవాడు. |
| లోకహితః | = | లోకానికి హితుడు. |
| తరుః | = | తరింపచేయువాడు. |
| సారంగః | = | సారంగమనే పక్షిరూపంలో ఉండువాడు. |
| నవచక్రాంగః | = | క్రొత్తదైన హంసరూపంలో ఉండువాడు. |
| కేతుమాలీ | = | జెండావలెదిరిగా పింఛం కలిగిన నెమలి మొదలగు పక్షులరూపంలో ఉండువాడు. |

సభావనః = ధర్మపరీక్షకు స్థానమైన ప్రదేశాన్ని పాలించువాడు.

భూతాలయః = భూతాలకు నిలయుడు. 690

భూతపతిః = భూతాలకు పతి.

అహోరాత్రమ్ = పగలు, రాత్రి రూపుడు.

అనిందితః = నిందింపబడనివాడు.

సర్వ భూతానాం వాహితా = సర్వ భూతాలను వహించువాడు.

నిలయః = అన్నింటికి నిలయుడు.

విభుః = జన్మలేనివాడు.

భవః = ఉండు స్వభావం కలవాడు.

అమోఘః = నిష్ఫలత్వము లేనివాడు.

సంయతః = ధారణ, ధ్యాన, సమాధులు కలవాడు.

అశ్వః = ఉచ్చైఃశ్రవము మొదలగు గుఱ్ఱాల రూపంలో ఉండువాడు. 700

భోజనః = అన్నము నిచ్చువాడు.

ప్రాణధారణః = అందువల్ల ప్రాణాలను ధరింపచేయువాడు.

ధృతిమాన్ = ధైర్యముగలవాడు.

మతిమాన్ = బుద్ధిమంతుడు.

దక్షః = ఉత్సాహవంతుడు.

సత్కృతః = ఆదరింపబడినవాడు.

యుగాధిపః = ధర్మాధర్మములనిచ్చువాడు.

గోపాలిః = ఇంద్రియాలను పాలించువాడు.

గోపతిః = కిరణములకు పతియైన సూర్యరూపములో ఉండువాడు.

గ్రామః = సమూహరూపుడు. 710

గోచర్మవసనః = దిక్కులే బట్టలుగా కలిగినవాడు.

| | | |
|---|---|---|
| హరిః | = | భక్తుల దుఃఖాలను హరించువాడు. |
| హిరణ్యబాహుః | = | అందమైన బాహువులు కలవాడు. |
| గుహాపాలః ప్రవేశినాం | = | అంతర్ముఖులైన యోగుల శరీరాలను రక్షించువాడు. |
| ప్రకృష్టారిః | = | పిండిపిండిగా చేయబడిన అంతశ్శత్రువులు కలవాడు. ఉత్తమసాధకుడు. |
| మహాహర్షః | = | గొప్పదైన సంతోషము కలవాడు. |
| జితకామః | = | కామమును జయించినవాడు. |
| జితేంద్రియః | = | ఇంద్రియములను జయించినవాడు. |
| గాంధారః | = | స్వరవిశేషమైన గాంధరరూపుడు. |
| సువాసః | = | అందమైన కైలాసము వాసముగా కలవాడు. 720 |
| తపస్సక్తః | = | తపస్సునందు ఆసక్తి కలవాడు. |
| రతిః | = | ప్రీతిరూపుడు. |
| నరః | = | బ్రహ్మాండమును నడిపించు విరాట్టు. |
| మహాగీతః | = | గొప్పదైన గీతము కలవాడు. |
| మహానృత్యః | = | గొప్పదైన నృత్యము కలవాడు. |
| అప్సరోగణ సేవితః | = | అప్సరసల గణముచే సేవింపబడువాడు. |
| మహాకేతుః | = | ఎద్దు జెండాగా కలవాడు. |
| మహాధాతుః | = | మేరుపర్వతరూపుడు. |
| నైకసానుచరః | = | దాని అనేక శిఖరములందు సంచరించువాడు. |
| చలః | = | పట్టరానివాడు. 730 |
| ఆవేదనీయః | = | వాక్కులకు అందనివాడైననూ, పెద్దలచే ఉపదేశింప బడుటకు యోగ్యుడు. |
| ఆదేశః | = | ఉపదేశరూపంలో ఉండువాడు. |
| సర్వగంధసుఖావహః | = | ఒక్కమారే అన్ని విషయముల సుఖాలను పొందించు వాడు. |

| | | |
|---|---|---|
| తోరణః | = | పురద్వారాది రూపములో ఉన్నవాడు. |
| తారణః | = | జయించు శీలముకలవారిని, అగడ్తలను మొదలగు వాటిని దాటించువాడు. |
| వాతః | = | గాలిరూపములో ఉండువాడు. |
| పరిధీ | = | కోటరూపములో ఉండువాడు. |
| పతిఖేచరః | = | పక్షిరాజైన గరుత్మంతుడుగా ఉండువాడు. |
| సంయోగోవర్ధనః | = | స్త్రీపురుషుల సంయోగమును వృద్ధి పొందించు మన్మథ రూపములో ఉండువాడు. |
| వృద్ధః | = | జ్ఞాన ఐశ్వర్యాలచే వృద్ధుడు; నెరిసిన వెంట్రుకలను బట్టి వృద్ధత్వమును నిర్ణయింపరాదు. 740 |
| అతివృద్ధః | = | మిక్కిలి వృద్ధుడు. |
| గుణాధికః | = | గుణాలచే అధికుడు. |
| నిత్య ఆత్మసహాయః | = | నిత్యుడు, ఆత్మకు సాహాయ్యము చేయువాడు. |
| దేవాసురపతిః | = | దేవాసురులకు పతి. |
| పతిః | = | సర్వాధికుడు. |
| యుక్తః | = | యుద్ధాదులందు సిద్ధముగా ఉండువాడు. |
| యుక్తబాహుః | = | శత్రువులను మర్దించుటకు యోగ్యములైన బాహువులు కలవాడు. |
| దేవో దివి సుపర్వణః | = | స్వర్గమునందలి ఇంద్రునకు కూడా ఆరాధింపదగిన వాడు. |
| ఆషాఢః | = | సర్వమును సహించు సామర్థ్యము నిచ్చువాడు. |
| సుషాఢః | = | మామూలుగా (కొద్దిగా) సహించు సామర్థ్యము నిచ్చువాడు. 750 |
| ధ్రువః | = | అచంచలుడు. |
| హరిణః | = | తెల్లనివాడు, శుద్ధుడు. |

హరః = శూలము కలవాడు.

వపురావర్తమానేభ్యః = స్వర్గమునుండి జారిపడేవారికి శరీరాన్ని ఇచ్చేవాడు. వసుః - అనే పాఠాన్ని బట్టి సేవకులకు ధనము నిచ్చువాడు.

వసుశ్రేష్ఠః = ధనముకంటె అధికుడు. ఇందుకు మంత్రం: ''ప్రేయెూ విత్తాత్.''

మహాపథః = పెద్దల ఆచారరూపంలో ఉండువాడు.

శిరోహారీ విమర్శః = బ్రహ్మయెుక్క శిరమును ఖండించినవాడు. వివేకంతోటే త్రుంపాడు గాని, కోపంవల్ల కాదు. రెండు పదాలను ఒకే నామంగా గ్రహించాలి.

సర్వలక్షణలక్షితః = సాముద్రిక శాస్త్రానుసారంగా శుభమైన లక్షణాలు కలిగినవాడు. సర్వ లక్షణాలచే (ప్రమాణాలచే) లక్ష్యముగా ఉన్నవాడు. శాస్త్రం ఒక లక్ష్యం ఉందని చెబుతుంది. దానివల్లనే పరమేశ్వరసాక్షాత్కారం కాదు.

అక్షశ్చ రథయోగీ = అక్ష మనగా రథాన్ని సంధానం చేసే ఒక కఱ్ఱ ముక్క. బండి కన్ను. అట్టి రథముతో సంబంధించినవాడు.

సర్వయోగీ = విభువుగా ఉండడంవల్ల సర్వమును స్పృశించు చున్నాడు. 760

మహాబలః = గొప్పదైన బలము కలవాడు.

సమామ్నాయః = వేదస్వరూపుడు.

అసమామ్నాయః = దానికి భిన్నమైన స్మృతి, ఇతిహాస, పురాణ, ఆగమరూపములో ఉండువాడు.

తీర్థదేవః = తీర్థదేవునిగా ఉండువాడు.

మహీరథః = భూమియే రథముగా కలిగిన వాడు. (త్రిపురాసుర సంహారంలో).

నిర్జీవః = అచేతనమైన ప్రపంచాన్ని ఆత్మగా (శరీరంగా) కలిగినవాడు.

జీవనః = చేతనము లేని దేహాదులకు చైతన్యము నొసంగు వాడు.

మంత్రః = ఓంకారము మొదలైనవి గాని, మృతసంజీవని మొదలగునవియునయిన మంత్రముల రూపంలో ఉండువాడు.

శుభాక్షః = శాంతమైన దృష్టికలవాడు.

బహుకర్కశః = సంహారించుటచే బహుకర్కశుడని పిలువబడు చున్నాడు. 770

రత్నప్రభూతః = ఇతనియందు ఉత్తమవస్తువులు పుట్టుటచే రత్న ప్రభూతుడు.

రక్తాంగః = ఎఱ్ఱని అవయవాలు కలిగినవాడు.

మహార్ణవ నిపానవిత్ = నిపాన మనగా పశువులు నీటిని త్రాగుటకై త్రవ్వు ఒక గుంట. సముద్రాలే ఎవనికి నిపానస్థానాలుగా ఉన్నాయెా, వాటిని కూడా ఎండింపచేయువాడు.

మూలం = సంసారమనెడి చెట్టునకు మూలముగా ఉన్నవాడు.

విశాలః = మిక్కిలి అందగాడు.

అమృతః = అమృతరూపంలో ఉండువాడు.

వ్యక్తావ్యక్తః = కార్యము, కారణమూ అయనే.

తపోనిధిః = మహాముని.

ఆరోహణః = ఉత్తమమైన స్థానాన్ని పొందగోరువారియొుక్క రూపములో ఉండువాడు.

అధిరోహః = ఆ స్థానమును పొందినవారి రహాపములో ఉండు వాడు. 780

శీలధారీ = మంచి ఆచారవంతుడు.

మహాయశాః = పుణ్యకీర్తి కలవాడు.

సేనాకల్పః = సేనయెుక్క పరాక్రమరహాపములో ఉండువాడు.

మహాకల్పః = దివ్యమైన అలంకారాలతో ఉండువాడు.

యోగః = మనస్సుయొక్క వృత్తుల నడ్డగించు యోగ రూపములో ఉండువాడు.

యుగకరః = కల్పాదులను చేయువాడు.

హరిః = శరీరాన్ని ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి తీసికొనిపోవువాడు. లేదా త్రివిక్రముడై పాదాభిమాని యైన దేవతాస్వరూపుడుగా ఉండువాడు.

యుగరూపః = ఇది ధర్మమని, ఇది అధర్మమని చెప్పు సంస్కార రూపంలో ఉండువాడు.

మహారూపః = గొప్పవాడును, రూపరహితుడును అగువాడు.

మహానాగహనః = గజరూపంలో ఉన్న రాక్షసుని చంపినవాడు. 790

వధః = మృత్యురూపంలో ఉండువాడు.

న్యాయ నిర్వాపణః = న్యాయమైన కోర్కెల నీడేర్చువాడు.

పాదః = పొందబడునది, పొందదగినవాడు.

పండితః = పరోక్షజ్ఞానము తెలిసినవాడు.

అచలోపమః = తత్త్వజ్ఞాని, నిశ్చలుడు.

బహుమాలః = అనంతలీలాస్వరూపుడు.

మహామాలః = పాదాలవరకూ వాడిపోకుండా వ్రేలాడే మాల కలిగినవాడు.

శశీహరసులోచనః = చంద్రుడు, ఈశ్వరునికి కన్ను. అందువల్ల స్వామి శాంతరూపుడైనాడు.

విస్తారో లవణః కూపః = ఉప్పు సముద్రరూపంలో ఉండువాడు.

త్రియుగః = కలికంటె మిగిలిన యుగాలరూపములో ఉండు వాడు. 800

సఫలోదయః = అందువల్ల మంచిఫలాల నిచ్చువాడు.

త్రిలోచనః = శాస్త్రం, గురువు, ధ్యానం - అనేవి పరమాత్మను దర్శించే మూడు కండ్లు. అవి కలవాడు.

విషణ్ణాంగః = భూమి మొదలగు అష్టమూర్తులలో ఉండువాడు. అతడు మూర్తిలేకుండా ఉన్నపుడు పై అష్టమూర్తులు సూక్ష్మరూపంలో ఇతనిలో ఉంటాయి. అందువల్ల, ఇతని అంతరంగం శుద్ధమైనది. అది కలవాడు.

మణివిద్ధః = కుండలములు కలవాడు.

జటాధరః = జటలను ధరించినవాడు.

బిందుః = అనుస్వార (ం) రూపంలో ఉండువాడు. శ్రీచక్రములో బిందు స్వరూపుడు.

విసర్గః = విసర్గ (ః) రూపంలో ఉండువాడు.

సుముఖః = పైకి ఉచ్చరింపబడిన అకారాదివర్ణాలలో ఉండువాడు.

శరః = బాణరూపంలో ఉండువాడు.

సర్వాయుధః = అన్ని ఆయుధాల రూపంలో ఉండువాడు. 810

సహః = అన్నింటిని సహించువాడు.

నివేదనః = సమస్తమైన మనోవ్యాపారాలు అణగినపుడు పుట్టిన జ్ఞానరూపములో ఉండువాడు.

సుఖాజాతః = మనోవృత్తులు లయమైనపుడు పుట్టువాడు.

సుగంధారః = గాంధారదేశంలో పుట్టినవాడు.

మహాధనుః = పినాక ధనువు కలిగినవాడు.

గంధపాలీ చ భగవాన్ = ప్రపంచవాసనలను పాలించువాడు. సర్వ ప్రాణుల బుద్ధి వాసనారూపంలో ఉండే భగవంతుడు.

ఉత్థానః సర్వకర్మణాం = అన్ని కర్మలు, ఇతనినుండి బయలుదేరుతున్నాయి.

మంథానో బహులోవాయుః = మహాప్రళయంలోని వాయురూపంలో ఉండువాడు.

సకలః = పూర్ణుడు.

సర్వలోచనః = అన్నింటిని చూచువాడు. 820

తలస్తాలః = కరతాలమనే వాద్యరూపములో ఉన్నవాడు.

కరస్థాలీ = చేతులే భోజనపాత్రగా కలిగినవాడు.

ఊర్ధ్వసంహననః = శ్రేష్ఠుడు; ధృఢమైన శరీరం కలిగినవాడు.

మహాన్ = ఉచ్చస్థానములో ఉండువాడు.

ఛత్రమ్ = కప్పునట్టి గొడుగురూపంలో - అనగా జీవులను కప్పువాడై యుండువాడు.

సుచ్ఛత్రః = మంచి గొడుగు కలవాడు.

విఖ్యాతో లోకః = ప్రాణులను భరించు ప్రకాశస్వభావం కలవాడు.

సర్వాశ్రయః క్రమః = అన్నింటికి ఆధారభూతుడు. త్రివిక్రమ రూపంలో మూడు జగత్తులను పాదాక్రాంతం చేసికొన్నవాడు.

ముండః = బోడియైన తల కలవాడు.

విరూపః = అందువల్ల వికటరూపుడు. 830

వికృతః = సమస్తవిక్రియలను పొందినవాడు.

దండీ = దండము కలవాడు.

కుండీ = కమండలువు కలవాడు.

వికుర్వణః = కర్మలచే పొందరానివాడు.

హర్యక్షః = సింహరూపంలో ఉండువాడు.

కకుభః = సర్వ దిగ్రూపములో ఉండువాడు.

వజ్రీ = వజ్రము కలవాడు.

శతజిహ్వః = పెక్కు నాల్కలు కలవాడు.

సహస్రపాత్ సహస్రమూర్ధా= పెక్కు పాదములు, పెక్కు శిరస్సులు కలవాడు.

దేవేంద్రః = దేవేంద్రుడు. 840

సర్వదేవమయః = సర్వదేవమయుడు.

గురుః = ఆచార్యస్థానములో ఉండువాడు.

సహస్రబాహుః = పెక్కు చేతులు కలవాడు.

సర్వాంగః = సర్వమును పొందువాడు.

శరణ్యః = శరణుజొచ్చినవారికి సాధువు.

సర్వలోకకృత్ = సర్వలోకాలను చేయువాడు.

పవిత్రం = తీర్థాదుల రూపంలో ఉండువాడు.

త్రికకున్మంత్రః = ఉచ్చస్థానములైన బీజ, శక్తి, కీలకము లనేవి మంత్రానికి ఉంటాయి. అట్టి మంత్ర రూపుడు.

కనిష్ఠః = అదితిపుత్రులలో చిన్నవాడైన వామనరూపంలో ఉండువాడు.

కృష్ణపింగళః = హరిహరస్వరూపుడు. నలుపు, పింగళ వర్ణాలు కలవాడు. ముందు శంకరుడు ఎఱ్ఱగా ఉన్నా తరువాత నీలవర్ణమైన కంఠం కలవాడయ్యాడు. అనగా కంఠంలో నీలిమ, మిగిలిన శరీరంలో ఎరుపు వర్ణం కలవాడయ్యాడు. ఇక అర్ధ నారీశ్వర రూపంలో ఎడమ ప్రక్క నీలము, కుడిప్రక్క ఎరుపు వర్ణం కలవాడై యుంటాడు. ప్రజల నావరించే ప్రకృతి రూపంలో నల్లగా ఉంటాడు. దానిని ప్రవర్తింపచేసే పురుషాంశలో ఎఱ్ఱగా ఉంటూ గుణభేదంచేత భిన్నమైన రంగులు కలవాడుగా ఉంటున్నాడు. ఇదంతా డొంక తిరుగుడు అర్థంగా ఉంది కదా! ప్రసిద్ధమైన అర్థం ఉంటూ ఉండగా అప్రసిద్ధార్థమును గ్రహించడం ఎందుకని ప్రశ్న. కనుక కృష్ణపింగళుడంటే హరిహర స్వరూపుడే. ఇక్కడ హరి వేరు హరుడు వేరు - అని అర్థం చెప్పకూడదు. ఇద్దరూ ఒకే రూపంలో ఉన్నవారని, అభేదమని ఇంతకు ముందే చెప్పాం గదా! 850

బ్రహ్మదండ వినిర్మాతా = బ్రహ్మదండాన్ని నిర్మించినవాడు.

శతఘ్నీపాశ శక్తిమాన్ = నూరుమందిని చంపు శతఘ్ని, పాశము, శక్తి అనే ఆయుధాలతో ఉండువాడు.

| | | |
|---|---|---|
| పద్మగర్భః | = | పద్మం గర్భంగా కలిగిన బ్రహ్మస్వరూపుడు. |
| మహాగర్భః | = | గొప్పదైన అవకాశం (ఆకాశం) గర్భంగా కలవాడు. |
| బ్రహ్మగర్భః | = | వేదమే గర్భంగా కలవాడు. |
| జలోద్భవః | = | ఏకార్ణవంలో పుట్టినవాడు. మాయావి. ''సలిల ఏకో ద్రష్టా'' అని మంత్రం. |
| గభస్తిః | = | కిరణములు కలిగినవాడు. |
| బ్రహ్మకృత్ | = | వేదములకు కర్త. |
| బ్రహ్మీ | = | వేదమును చదివినవాడు. |
| బ్రహ్మవిత్ | = | వేదార్థమును తెలిసికొన్నవాడు 860 |
| బ్రాహ్మణః | = | బ్రహ్మమునందు చరించువాడు; అట్టివాని రూపంలో ఉండువాడు. |
| గతిః | = | అట్టి బ్రాహ్మణులకు పొందదగినవాడు. |
| అనంతరూపః | = | అనంతమైన రూపము కలవాడు. |
| నైకాత్మా | = | అందువల్ల అనేక శరీరాలను ధరించినవాడు. |
| తిగ్మతేజాః స్వయంభువః | = | బ్రహ్మతలను అవలీలగా ఎగురగొట్టాడు కనుక, బ్రహ్మ దృష్టిలో సహింపరాని పరాక్రమము కలిగిన వాడు. |
| ఊర్ధ్వగాత్మా | = | స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలకంటె పైనున్న ఆత్మ స్వరూపుడు. ''స భూమిం విశ్వతో వృత్వా త్యతిష్ఠ ద్దశాంగులమ్'' అని మంత్రం. |
| పశుపతిః | = | జీవులకు ఈశ్వరుడు. |
| వాతరంహాః | = | వాయువేగము కలవాడు. |
| మనోజవః | = | మనస్సువంటి వేగము కలవాడు. |
| చందనీ | = | గంధంచే పూయబడిన శరీరం కలవాడు 870 |

| | | |
|---|---|---|
| పద్మనాళాగ్రః | = | ఎదురుగా పద్మనాళము కలిగిన బ్రహ్మ స్వరూపుడు. ఒకపుడు బ్రహ్మ తాను పుట్టిన పద్మ నాళము యొక్క ఆదిని చూడడం కోసం బయలుదేరాడు. కాని చూడలేకపోయాడు. అట్లే అంతాన్ని కూడా. అనగా తనకు ఆధారమైన పరమేశ్వరుణ్ణి దర్శించలేక పోయాడని అర్థం. |
| సురభ్యుత్తరణః | = | ఒకప్పుడు బ్రహ్మ శివుని శిరస్సును చూచితినని బొంకెను. చూచినట్లు కామధేనువు సాక్ష్యం చెప్పింది. అబద్ధ సాక్ష్య మిచ్చినందులకు కామధేను సంతతి అమేధ్యమును తినుగాక - అని ఈశ్వరునిచే శపింపబడింది. అట్టి కామధేనువు యొక్క స్థాయిని దింపినవాడు. |
| నరః | = | ఆ అంతము (శివలింగం యొక్క అంతమును) చూడలేని బ్రహ్మకూడా ఇతడే. |
| కర్ణికార మహాస్రగ్వీ | = | కర్ణికారపు పువ్వుల మాలను ధరించినవాడు. |
| నీలమౌళిః | = | నీలమణిమయమైన కిరీటము కలవాడు. |
| పినాకధృత్ | = | పర్వతాన్ని ధనుస్సుగా చేసి, త్రిపురాసుర సంహారమున ప్రయోగించినవాడు. ఇంద్రుడు నముచి అనే రాక్షసుని చంపడానికి నురుగునందు వజ్రమును ప్రవేశపెట్టినట్లుగా శివుడు పర్వతము నందు పినాకమును ప్రవేశపెట్టాడు. |
| ఉమాపతిః | = | బ్రహ్మవిద్యయైన ఉమకు పతి. |
| ఉమాకాంతః | = | అట్టి బ్రహ్మవిద్యచే వశముచేసి కొనబడినవాడు. |
| జాహ్నవీధృత్ | = | గంగను ధరించినవాడు. |
| ఉమాధవః | = | పర్వతరాజు కూతురైన ఉమయొక్క పతి. *880* |
| వరో వరాహః | = | యజ్ఞరూపుడైన వరాహావతార రూపంలో ఉండే వాడు. |
| వరదః | = | పెక్కు అవతారాలను ధరించి, జగత్తును పాలించే వాడు. |

| | | |
|---|---|---|
| వరేణ్యః | = | అందువల్ల శ్రేష్ఠుడు. |
| సుమహాస్వనః | = | (వేదగర్జ కలిగిన) హయగ్రీవ రూపుడు. |
| మహాప్రసాదః | = | అనుగ్రహమూర్తి. |
| దమనః | = | సుగంధపుష్పం మాదిరిగా దమనుడు. దానిచే పూజింప దగినవాడు, (తెలుగులో దవనం). |
| శత్రుహా | = | కామాది శత్రువులను చంపువాడు. |
| శ్వేతపింగళః | = | కుడివైపు తెల్లని రంగుతో ఎడమవైపు బంగారు పింగళవర్ణంతో ఉండే అర్ధనారీశ్వరుడు. |
| పీతాత్మా | = | బంగారువర్ణం కలవాడు. ''య ఏషో౽ంత రాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే హిరణ్యశ్మశ్రుర్హిరణ్య కేశ ఆప్రణఖాత్సర్వ ఏవ సువర్ణః'' - అని మంత్రం. |
| పరమాత్మా | = | పంచకోశాలు దాటిన పరమ ఆనంద స్వరూపుడు. 890 |
| ప్రయతాత్మా | = | శుద్ధమైన చిత్తం కలవాడు. |
| ప్రధానధృత్ | = | మూడు గుణాలతో ఉన్న జగత్కారణమైన ప్రధాన మను పేరుగల అజ్ఞానమునకు అధిష్ఠానంగా ఉన్నవాడు. |
| సర్వపార్శ్వముఖః | = | ఐదు దిక్కుల ఐదు ముఖాలు కలవాడు. |
| త్ర్యక్షః | = | చంద్రసూర్యాగ్నులు నేత్రములుగా కలవాడు. |
| ధర్మసాధారణోవరః | = | పుణ్యాలనుబట్టి అనుగ్రహించువాడు. |
| చరాచరాత్మా | = | తిరిగివచ్చుట, రాకుండుట - అను రెండు మార్గములు కలిగినవాడు. ''దివి పంథా శ్చలా చలః'' అని మంత్రం. |
| సూక్ష్మాత్మా | = | రెండు మార్గములకు అందనివాడు. |
| అమృతో గోవృషేశ్వరః | = | నిష్కామధర్మమునకు మోక్షరూపమైన ఫలము నిచ్చువాడు. |

సాధ్యర్షిః = దేవతలకు దేవతలు సాధ్యులు. వారికి కూడా ఆచార్యుడు.

వసురాదిత్యః = అదితియొుక్క పుత్రుడైన వసువనే దేవుని రూపంలో ఉండువాడు. 900

వివస్వాన్ సవితామృతః = కిరణజాలవుుచే భువనాన్ని కప్పువాడు వివస్వంతుడు. సవిత యనగా యజ్ఞము నందు పుట్టింప బడువాడు. అమృతః - అనగా అమృత సాధనరూపుడు. అనగా సోముడే వివస్వంతుడు, అమృతుడు కూడా.

వ్యాసః = పురాణ ఇతిహాసాదులను వ్రాసిన వ్యాస రూపంలో ఉండువాడు.

సర్గః సుసంక్షేపః విస్తరః = అతడే సూత్రరూపంలో (బ్రహ్మసూత్రాలు) సంక్షేపంగానూ, పురాణాదిరూపంలో విస్తారం గానూ ప్రవచించువాడు. మూడూ ఒకే నామం.

పర్యయో నరః = నరునిగా జీవరూపంలో, సమష్టిగా వైశ్వానర రూపంలో అంతటా వ్యాపించియుండువాడు.

ఋతుః = ఋతురూపంలో ఉండువాడు.

సంవత్సరః = సంవత్సరరూపంలో ఉండువాడు.

మాసః = మాస రూపంలో ఉండువాడు.

పక్షః = పక్షరూపంలో ఉండువాడు.

సంఖ్యాసమాపనః = ఋతువు, సంక్రాంతి, దర్శపూర్ణమాసాది రూపంలో ఉండువాడు.

కలాః = కలా రూపంలో ఉండువాడు. 910

కాష్ఠాః = కాష్ఠ రూపంలో ఉండువాడు.

లవాః = లవ రూపంలో ఉండువాడు.

మాత్రాః = మాత్ర రూపంలో ఉండువాడు.

| | | |
|---|---|---|
| మూహూర్తాహః క్షపాః | = | ముహూర్తము, పగలు, రాత్రి రూపములో ఉండువాడు. |
| క్షణాః | = | ఋతువులు మొదలగునవి కాలావయవ రూపాలు. త్రుటి యనగా వాడియైన సూదిమొనచే తామర పుష్పదళమును గ్రుచ్చినంత కాలము. 100 త్రుటులు = ఒక లవము. 30 లవములు = 1 నిమేషము - అప్పపాటు కాలము. 18 నిమేషములు = 1 కాష్ఠ. 30 కాష్ఠలు = 1 కల. 30 కలలు = 1 క్షణము. 12 క్షణములు = 1 మూహూర్తము. 10 గుర్వక్షరములు ఉచ్చారణ కాలము = 1 ప్రాణము. 6 ప్రాణములు = 1 వినాడి (విఘటిక). 60 విఘటికలు = 1 ఘటిక. 60 ఘటికలు = 1 దినము. |
| విశ్వక్షేత్రం | = | బ్రహ్మండ వృక్షానికి పాదుగా, చిన్మాత్ర రూపునిగా ఉండువాడు. |
| ప్రజాబీజం | = | మాయతో కూడిన విశిష్టచైతన్యరూపంలో అనగా అవ్యక్తరూపంలో ప్రజాబీజంగా ఉన్నాడు. |
| లింగం | = | మహత్తత్త్వరూపంలో ఉండువాడు. |
| ఆద్యో నిర్గమః | = | అంకురరూపంలో మొదట తోచువాడు. |
| సత్ | = | కార్యరూపంలో ఉండువాడు. *920* |
| అసత్ | = | కారణరూపంలో ఉండువాడు. |
| వ్యక్తం | = | ఇంద్రియముల ద్వారా తెలిసికొనదగినవాడు. |
| అవ్యక్తం | = | నేను తెలిసికోవడం లేదు అనేది అందరి అనుభవంలో ఉంది కదా! ఆ అజ్ఞానమే అవ్యక్తం. |
| పితా | = | తండ్రిరూపంలో ఉండువాడు. |
| మాతా | = | తల్లిరూపంలో ఉండువాడు. |

పితామహః = తాతరూపంలో ఉండువాడు.

స్వర్గద్వారం = తపోరూపంలో ఉండువాడు.

ప్రజాద్వారం = రాగరూపంలో ఉండువాడు.

మోక్షద్వారం = వైరాగ్యరూపంలో ఉండువాడు.

త్రివిష్టపం = స్వర్గసాధన ధర్మరూపంలో ఉండువాడు. 930

నిర్వాణం = మోక్షరూపంలో ఉండువాడు.

హ్లాదనః = సంతోషపెట్టువాడు.

బ్రహ్మలోకః = సత్యలోకరూపంలో ఉండువాడు.

పరాగతిః = దానికంటె పొందదగిన ఉత్తమగతిరూపంలో ఉండువాడు.

దేవాసుర వినిర్మాతా = దేవాసురులను సృష్టించువాడు.

దేవాసుర పరాయణః = దేవాసురులకు పరాయణుడు.

దేవాసుర గురుః = వారి గురువులైన బృహస్పతి, శుక్రుల రూపములో ఉండువాడు.

దేవః = జయించువాని రూపంలో ఉండువాడు.

దేవాసుర నమస్కృతః = దేవాసురులచే నమస్కరింపబడినవాడు.

దేవాసుర మహామాత్రః = పైవారికి కూడ శ్రేష్ఠుడు. 940

దేవాసుర గణాశ్రయః = పైవారిచే ఆశ్రయింపదగినవాడు.

దేవాసుర గణాధ్యక్షః = ఇంద్ర విరోచనాది రూపంలో దేవాసుర గణాలకు అధ్యక్షుడయ్యాడు.

దేవాసురగణాగ్రణీః = కార్తికేయరూపంలో, కేశి అనే దైత్యరూపంలో ఉండువాడు.

దేవాతిదేవః = ఇంద్రియాలను అతిక్రమించి స్వయంగా ప్రకాశించువాడు.

దేవర్షిః = దేవఋషియైన నారదుని రూపంలో ఉండువాడు.

దేవాసురవరప్రదః = బ్రహ్మరుద్రాది రూపంలో దేవాసురులకు వరాన్నిచ్చువాడు.

| | | |
|---|---|---|
| దేవాసురేశ్వరః | = | దేవాసురులకు అంతర్యామి. |
| విశ్వః | = | జగత్తు గర్భమునందు కలవాడు. |
| దేవాసుర మహేశ్వరః | = | ఈశ్వరునకు కూడా అధిష్ఠానంగా (ఆశ్రయంగా) ఉంటూ మహేశ్వరునిగా ఉన్నవాడు. |
| సర్వదేవమయః | = | సర్వదేవతామయుడు. ''అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ'' అని మంత్రం. 950 |
| అచింత్యః | = | ఇంతకంటె చింతింపదగినవాడు లేడు. లేదా, తనకు చింతింపదగినవాడు లేడు. |
| దేవతాత్మా | = | దేవతలకు అంతరాత్మగా ప్రత్యగ్రూపంలో ఉన్నవాడు. |
| ఆత్మసంభవః | = | స్వయంగా సిద్ధుడు. |
| ఉద్భిత్ | = | ఛేదించుకొని పుట్టువానిరూపంలో అనగా స్థావరంగా, అనగా చెట్టు మొదలైనవాని రూపంలో, లేదా ఫలము నిచ్చునట్టి యజ్ఞ రూపంలో గాని ఉండువాడు. |
| త్రివిక్రమః | = | మూడు భువనాలను ఆక్రమించిన వామన రూపంలో ఉండువాడు. |
| వైద్యః | = | విద్యావంతుడు. భవమనెడి రోగమునకు చికిత్స చేయువాడు. |
| విరజః | = | నిర్మలుడు. |
| నీరజః | = | రజోగుణము లేనివాడు. |
| అమరః | = | నాశము లేనివాడు. |
| ఈడ్యః | = | స్తోత్రము చేయదగినవాడు. 960 |
| హస్తీశ్వరః | = | వాయులింగరూపములో కాళహస్తీశ్వరునిగా ప్రసిద్ధుడు. |
| వ్యాఘ్రః | = | వ్యాఘ్రేశ్వరుడుగా లింగరూపుడై ఉండువాడు. |

| | | |
|---|---|---|
| దేవసింహః | = | దేవతలలో కూడా పరాక్రమవంతుడు. |
| నరర్షభః | = | నరులలో కూడా శ్రేష్ఠుడు. |
| విబుధః | = | విద్వాంసుడు. |
| అగ్రవరః | = | యజ్ఞభాగాలను ముందుగా కోరువాడు. |
| సూక్ష్మః | = | చూడ శక్యముకానివాడు. |
| సర్వదేవః | = | ఆ యా దేవతల యందు పూర్తిగా నిండి యుండు వాడు. |
| తపోమయః | = | తపస్సే ప్రధానంగా కలవాడు. |
| సుయుక్తః | = | బాగా సిద్ధముగా ఉన్నవాడు. 970 |
| శోభనః | = | కల్యాణ రూపుడు. |
| వజ్రీ | = | వజ్రాయుధం కలవాడు. |
| ప్రాసానాం ప్రభవః | = | ఆయుధ విశేషాలకు పుట్టుక స్థానము. |
| అవ్యయః | = | ఏకాగ్రచిత్తంవల్లనే పొందదగినవాడు. |
| గుహః | = | కుమారస్వామిరూపంలో ఉండువాడు. |
| కాంతః | = | సుఖంయొక్క చివరిరూపాన్ని ఇతనిలోనే దర్శించగలం. |
| నిజః సర్గః | = | సృజింపబడునది సర్గము. అనగా సృష్టి తానే యైనవాడు. |
| పవిత్రం | = | పవియనగా పిడుగు. దానితో సమానమైనది మృత్యు దుఃఖం, దానినుండి రక్షించువాడు. |
| సర్వపావనః | = | అందువల్ల సర్వపావనుడు. బ్రహ్మాదులను కూడా శుద్ధిచేయువాడు. |
| శృంగీ | = | ఎద్దు మొదలగు కొమ్ముగల జంతువులలో ఉండువాడు. 980 |
| శృంగప్రియః | = | పర్వతశిఖరాన్ని ఆశ్రయించినవాడు. |

| | | |
|---|---|---|
| బభ్రుః | = | శనిగ్రహరూపంలో ఉండువాడు. |
| రాజరాజః | = | కుబేర రూపంలో ఉండువాడు. |
| నిరామయః | = | దోషము లేనివాడు. |
| అభిరామః | = | ప్రీతిని పుట్టించువాడు. |
| సురగణః | = | దేవతల సంఘముయొక్క రూపంలో ఉండువాడు. |
| విరామః | = | అన్నీ ఇతనియందు విశ్రమిస్తాయి. |
| సర్వసాధనః | = | అన్ని ఆశ్రమకర్మలు, ఎవనిని పొందుటకు సాధనములో, అవి ఎవనియందు కలవో అట్టివాడు. |
| లలాటాక్షః | = | ఫాలనేత్రుడు. |
| విశ్వదేవః | = | బ్రహ్మాండాలను బంతులుగా చేసి క్రీడించువాడు. 990 |
| హరిణః | = | మృగరూపంలో ఉన్నవాడు. |
| బ్రహ్మవర్చసః | = | విద్యాతపస్సులవల్ల పుట్టిన తేజస్సు కలవాడు. |
| స్థావరాణాం పతిః | = | హిమాచలాది రూపంలో ఉండేవాడు. |
| నియమేంద్రియ వర్ధనః | = | నియమాలచేత ఇంద్రియాలను నిగ్రహింపజేసి, అందువలన క్షీణించిన మనస్సువల్ల పొందిన సమాధికలవాడు. |
| సిద్ధార్థః | = | మోక్షము నిత్యసిద్ధమైనదే. క్రొత్తగా ఎక్కణ్ణుంచో వచ్చేది కాదు. అట్టి తత్త్వజ్ఞానార్థి రూపంలో ఉండేవాడు. |
| సిద్ధ భూతార్థః | = | అజ్ఞానం తొలగింపబడగా సిద్ధమైన వస్తువు మోక్షము. దాని రూపంలో ఉండువాడు. |
| అచింత్యః | = | అందువల్ల అచింత్యుడు. చింతించుటకు, ఉపాసించుటకు శక్యముగాని ప్రత్యగాత్మగా ఉంటున్నాడు. "తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే." - అని మంత్రం. |

సత్యవ్రతః = సత్యమనగా బ్రహ్మ. అట్టి బ్రహ్మను గురించిన తపస్సులు ఎవనికి కలవో అట్టి వాని రూపములో ఉండేవాడు.

శుచిః = నిర్మలచిత్తుడు.

వ్రతాధిపః = ఆ యా వ్రతఫలాల నిచ్చువాడు. 1000

పరం = విశ్వ, తైజస, ప్రాజ్ఞు లనెడు అపర బ్రహ్మలకంటె పరమైనవాడు. ''శివమద్వైతం చతుర్థం మన్యంతే,'' అని మంత్రం.

బ్రహ్మ = అందువల్ల అతడు బ్రహ్మముగా కీర్తింపబడ్డాడు. దేశ, కాల, వస్తు విభాగ శూన్యమైన స్థితి అది. అఖండైకరస మది. సజాతీయ, విజాతీయ, స్వగత భేదం లేని స్థితి అది.

భక్తానాం పరమాగతిః = భక్తులకు పరమగతిగా ఉంటున్నవాడు. విశ్వ తైజస ప్రాజ్ఞులుగా ఉండే జీవునకు ఒక్కొక్క అవస్థను మరొక్క దాంట్లో లయింపచేసి అనగా స్థూల శరీరాన్ని సూక్ష్మశరీరంలోను, సూక్ష్మశరీరాన్ని కారణ శరీరంలోనూ లీనమగునట్లుగా చేయిస్తు న్నాడు పరమాత్మ. ఉప్పుగడ్డ నీటిలోవేయగా అది కరిగినట్లు లీనం చేయిస్తున్నాడన్నమాట. అనగా కైవల్యగతిని భక్తులకు పొందింపచేయిస్తున్నాడు.

విముక్తః = దేహాంతమందు ముక్తుడైన రూపంలో ఉంటున్నాడు.

ముక్తతేజాః = లింగశరీరమునుండి విముక్తిని కలిగించు వాడు.

శ్రీమాన్ = యోగి మృత్యువును జయిస్తాడు. తన ఇచ్ఛాను సారంగా భీష్ముని మాదిరిగా ఈ లోకంలోనే కొంత కాలం ఉంటాడు. లేదా, తలనున్న నాడి ద్వారా బ్రహ్మలోకాన్ని పొందుతాడు. ఇక్కడే సూక్ష్మ శరీరాన్ని కుబుసంమాదిరిగా విడిచి పెట్టి, విశుద్ధమైన కైవల్యాన్ని పొందుతున్నాడు.

అట్లా అతడు శ్రీవంతుడు. అట్టి యోగైశ్వర్యవంతుని రూపంలో స్వామి ఉంటాడు.

శ్రీవర్ధనః = జీవునికి శ్రీకలిగినా, దేనివలన శ్రీని వృద్ధి పొందిస్తున్నాడు? మూడువేదాలలో కర్మకాండ, జ్ఞానకాండ, ఉపాసనాకాండ లున్నాయి. వాటిని భక్తులద్వారా ఆచరణలో పెట్టిస్తూ శ్రీని వృద్ధి పొందునట్లు చేయిస్తున్నాడు. వేదమే శ్రీయని మంత్రం. ''ఋచః సామాని యజూగ్ంషి సా హిశ్రీరమృతా సతామ్.''

జగత్ = అవ్యాకృతమునుండి ఘటమువరకూ ఉన్న వస్తువులన్నీ నశించేవే. నిత్యమూ మరొక రూపాన్ని పొందుతున్నాయి. కనుక, ఈ కనబడేదంతా జగత్తని పిలువబడుతోంది. అన్నింటికీ చలనమున్నది. కాని చలనములేనివాడు స్థిరుడని మొదటి నామం చెబుతోంది. చివరగా అతడే జగత్తని చెప్పడం జరిగింది. స్థిరంగా ఉండేవాడు కదిలే జగత్తులో ఎట్లా ఉంటాడని శంక. స్థిరుడైన పరమాత్మయందు ఈ జగత్తు కల్పింపబడిందని, ఈ జగత్తు ఉన్నట్లుగా కన్పిస్తోందని, ఇది కాదని తాత్పర్యం. ఇదే అద్వైత సిద్ధాంతం, (నీరే తరంగంగా కన్పిస్తోంది. తరంగం - అని ఒక పేరు పెట్టాం. తరంగంలో ఉన్నది నీరే కదా.) ''ఆత్మైవేదం సర్వం బ్రహ్మైవేదం సర్వం'', ''తత్త్వమసి'', ''అహం బ్రహ్మాస్మి'', ''అయమాత్మా'' మొదలగు అనేక మంత్రాలు అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్నాయి. *1008.*

ఇతిశమ్.

శ్రీ మహాగణాధిపతయే నమః

# శివ సహస్రనామావళి

ఓం స్థిరాయ నమః
ఓం స్థాణవే నమః
ఓం ప్రభవే నమః
ఓం భీమాయ నమః
ఓం ప్రవరాయ నమః
ఓం వరదాయ నమః
ఓం వరాయ నమః
ఓం సర్వాత్మనే నమః
ఓం సర్వవిఖ్యాతాయ నమః
ఓం సర్వస్మై నమః 10
ఓం సర్వకరాయ నమః
ఓం భవాయ నమః
ఓం జటినే నమః
ఓం చర్మిణే నమః
ఓం శిఖండినే నమః
ఓం సర్వాంగాయ నమః
ఓం సర్వభావనాయ నమః
ఓం హరాయ నమః
ఓం హరిణాక్షాయ నమః
ఓం సర్వభూతహరాయ నమః 20
ఓం ప్రభవే నమః
ఓం ప్రవృత్తయే నమః
ఓం నివృత్తయే నమః
ఓం నియతాయ నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం ధ్రువాయ నమః
ఓం శ్మశానవాసినే నమః
ఓం భగవతే నమః
ఓం ఖచరాయ నమః
ఓం గోచరాయ నమః 30
ఓం అర్ధనాయ నమః
ఓం అభివాద్యాయ నమః
ఓం మహాకర్మణే నమః
ఓం తపస్వినే నమః
ఓం భూతభావనాయ నమః
ఓం ఉన్మత్తవేషప్రచ్ఛన్నాయ నమః
ఓం సర్వలోకప్రజాపతయే నమః
ఓం మహారూపాయ నమః
ఓం మహాకాయాయ నమః
ఓం వృషరూపాయ నమః 40
ఓం మహాయశసే నమః
ఓం మహాత్మనే నమః
ఓం సర్వభూతాత్మనే నమః
ఓం విశ్వరూపాయ నమః
ఓం మహాహనవే నమః
ఓం లోకపాలాయ నమః
ఓం అంతర్హితాత్మనే నమః
ఓం ప్రసాదాయ నమః
ఓం హయగర్ధభయే నమః
ఓం పవిత్రాయ నమః 50
ఓం మహతే నమః
ఓం నియమాయ నమః

ఓం నియమాశ్రితాయ నమః
ఓం సర్వకర్మణే నమః
ఓం స్వయంభూతాయ నమః
ఓం ఆదయే నమః
ఓం ఆదికరాయ నమః
ఓం నిధయే నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం విశాలాక్షాయ నమః 60
ఓం సోమాయ నమః
ఓం నక్షత్రసాధకాయ నమః
ఓం చంద్రాయ నమః
ఓం సూర్యాయ నమః
ఓం శనయే నమః
ఓం కేతవే నమః
ఓం గ్రహాయ నమః
ఓం గ్రహపతయే నమః
ఓం వరాయ నమః
ఓం అత్రయే నమః 70
ఓం అత్ర్యాః నమస్కర్త్రే నమః
ఓం మృగబాణార్పణాయ నమః
ఓం అనఘాయ నమః
ఓం మహాతపసే నమః
ఓం ఘోరతపసే నమః
ఓం అదీనాయ నమః
ఓం దీనసాధకాయ నమః
ఓం సంవత్సరకరాయ నమః
ఓం మంత్రాయ నమః
ఓం ప్రమాణాయ నమః 80
ఓం పరమతపసే నమః
ఓం యోగినే నమః
ఓం యోజ్యాయ నమః
ఓం మహాబీజాయ నమః
ఓం మహారేతసే నమః
ఓం మహాబలాయ నమః
ఓం సువర్ణరేతసే నమః
ఓం సర్వజ్ఞాయ నమః
ఓం సుబీజాయ నమః
ఓం బీజవాహనాయ నమః 90
ఓం దశబాహవే నమః
ఓం అనిమిషాయ నమః
ఓం నీలకంఠాయ నమః
ఓం ఉమాపతయే నమః
ఓం విశ్వరూపాయ నమః
ఓం స్వయంశ్రేష్ఠాయ నమః
ఓం బలవీరాయ నమః
ఓం అబలోగణాయ నమః
ఓం గణకర్త్రే నమః
ఓం గణపతయే నమః 100
ఓం దిగ్వాససే నమః
ఓం కామాయ నమః
ఓం మంత్రవిదే నమః
ఓం పరమమంత్రాయ నమః
ఓం సర్వభావకరాయ నమః
ఓం హరాయ నమః
ఓం కమండలుధరాయ నమః
ఓం ధన్వినే నమః

ఓం బాణహస్తాయ నమః
ఓం కపాలవతే నమః 110
ఓం అశనినే నమః
ఓం శతఘ్నినే నమః
ఓం ఖడ్గినే నమః
ఓం పట్టిశినే నమః
ఓం ఆయుధినే నమః
ఓం మహతే నమః
ఓం స్రువహస్తాయ నమః
ఓం సురూపాయ నమః
ఓం తేజసే నమః
ఓం తేజస్కరనిధయే నమః 120
ఓం ఉష్ణీషిణే నమః
ఓం సువక్త్రాయ నమః
ఓం ఉదగ్రాయ నమః
ఓం వినతాయ నమః
ఓం దీర్ఘాయ నమః
ఓం హరికేశాయ నమః
ఓం సుతీర్థాయ నమః
ఓం కృష్ణాయ నమః
ఓం సృ(శృ)గాలరూపాయ నమః
ఓం సిద్ధార్థాయ నమః 130
ఓం ముండాయ నమః
ఓం సర్వశుభంకరాయ నమః
ఓం అజాయ నమః
ఓం బహురూపాయ నమః
ఓం గంధధారిణే నమః
ఓం కపర్దినే నమః
ఓం ఊర్ధ్వరేతసే నమః
ఓం ఊర్ధ్వలింగాయ నమః
ఓం ఊర్ధ్వశాయినే నమః
ఓం నభఃస్థలాయ నమః 140
ఓం త్రిజటినే నమః
ఓం చీరవాససే నమః
ఓం రుద్రాయ నమః
ఓం సేనాపతయే నమః
ఓం విభవే నమః
ఓం అహశ్చరాయ నమః
ఓం నక్తంచరాయ నమః
ఓం తిగ్మమన్యవే నమః
ఓం సువర్చసాయ నమః
ఓం గజఘ్నే నమః 150
ఓం దైత్యఘ్నే నమః
ఓం కాలాయ నమః
ఓం లోకధాత్రే నమః
ఓం గుణాకరాయ నమః
ఓం సింహశార్దూలరూపాయ నమః
ఓం ఆర్ద్రచర్మాంబరావృతాయ నమః
ఓం కాలయోగినే నమః
ఓం మహానాథాయ నమః
ఓం సర్వకామాయ నమః
ఓం చతుష్పథాయ నమః 160
ఓం నిశాచరాయ నమః
ఓం ప్రేతచారిణే నమః
ఓం భూతచారిణే నమః
ఓం మహేశ్వరాయ నమః
ఓం బహుభూతాయ నమః
ఓం బహుధరాయ నమః

ఓం స్వర్భానవే నమః
ఓం అమితాయ నమః
ఓం గతయే నమః
ఓం నృత్యప్రియాయ నమః 170
ఓం నిత్యనర్తాయ నమః
ఓం నర్తకాయ నమః
ఓం సర్వలాలసాయ నమః
ఓం ఘోరాయ నమః
ఓం మహాతపసే నమః
ఓం పాశాయ నమః
ఓం నిత్యాయ నమః
ఓం గిరిరుహాయ నమః
ఓం నభాయ నమః
ఓం సహస్రహస్తాయ నమః 180
ఓం విజయాయ నమః
ఓం వ్యవసాయాయ నమః
ఓం అతంద్రితాయ నమః
ఓం అధర్షణాయ నమః
ఓం ధర్షణాత్మనే నమః
ఓం యజ్ఞఘ్నే నమః
ఓం కామనాశకాయ నమః
ఓం దక్షయాగాపహారిణే నమః
ఓం సుసహాయ నమః
ఓం మధ్యమాయ నమః 190
ఓం తేజోపహారిణే నమః
ఓం బలఘ్నే నమః
ఓం ముదితాయ నమః
ఓం అర్థాయ నమః
ఓం అజితాయ నమః
ఓం అవరాయ నమః
ఓం గంభీరఘోషాయ నమః
ఓం గంభీరాయ నమః
ఓం గంభీరబలవాహనాయ నమః
ఓం న్యగ్రోధరూపాయ నమః 200
ఓం న్యగ్రోధాయ నమః
ఓం వృక్షకర్ణస్థితయే నమః
ఓం విభవే నమః
ఓం సుతీక్ష్ణదశనాయ నమః
ఓం మహాకాయాయ నమః
ఓం మహాననాయ నమః
ఓం విష్వక్సేనాయ నమః
ఓం హరయే నమః
ఓం యజ్ఞాయ నమః
ఓం సంయుగాపీడవాహనాయ నమః 210
ఓం తీక్ష్ణతాపాయ నమః
ఓం హర్యశ్వాయ నమః
ఓం సహాయాయ నమః
ఓం కర్మకాలవిదే నమః
ఓం విష్ణుప్రసాదితాయ నమః
ఓం యజ్ఞాయ నమః
ఓం సముద్రాయ నమః
ఓం బడబాముఖాయ నమః
ఓం హుతాశన సహాయాయ నమః
ఓం ప్రశాంతాత్మనే నమః 220
ఓం హుతాశనాయ నమః
ఓం ఉగ్రతేజసే నమః
ఓం మహాతేజసే నమః

ఓం జన్యాయ నమః
ఓం విజయకాలవిదే నమః
ఓం జ్యోతిషామయనాయ నమః
ఓం సిద్ధయే నమః
ఓం సర్వవిగ్రహాయ నమః
ఓం శిఖినే నమః
ఓం ముండినే నమః 230
ఓం జటినే నమః
ఓం జ్వాలినే నమః
ఓం మూర్తిజాయ నమః
ఓం మూర్ధగాయ నమః
ఓం బలినే నమః
ఓం వైణవినే నమః
ఓం పణవినే నమః
ఓం తాలినే నమః
ఓం ఖలినే నమః
ఓం కాలకటంకటాయ నమః 240
ఓం నక్షత్రవిగ్రహమతయే నమః
ఓం గుణవృద్ధయే నమః
ఓం లయాయ నమః
ఓం అగమాయ నమః
ఓం ప్రజాపతయే నమః
ఓం విశ్వబాహవే నమః
ఓం విభాగాయ నమః
ఓం సవర్గాయ నమః
ఓం అముఖాయ నమః
ఓం విమోచనాయ నమః 250
ఓం సుసరణాయ నమః
ఓం హిరణ్యకవచోద్భవాయ నమః
ఓం మేఢ్రజాయ నమః
ఓం బలచారిణే నమః
ఓం మహీచారిణే నమః
ఓం స్రుతాయ నమః
ఓం సర్వతూర్యనినాదినే నమః
ఓం సర్వాతోద్యపరిగ్రహాయ నమః
ఓం వ్యాళరూపాయ నమః
ఓం గుహావాసినే నమః 260
ఓం గుహాయ నమః
ఓం మాలినే నమః
ఓం తరంగవిదే నమః
ఓం త్రిదశాయ నమః
ఓం త్రికాలధృశే నమః
ఓం సర్వకర్మబంధవిమోచనాయ నమః
ఓం అసురేంద్రాణాం బంధనాయ నమః
ఓం యుధి శత్రువినాశనాయ నమః
ఓం సాంఖ్యప్రసాదాయ నమః
ఓం దుర్వాససే నమః 270
ఓం సర్వసాధునిషేవితాయ నమః
ఓం ప్రస్కందనాయ నమః
ఓం విభాగజ్ఞాయ నమః
ఓం అతుల్యాయ నమః
ఓం యజ్ఞభాగవిదే నమః
ఓం సర్వవాసాయ నమః
ఓం సర్వచారిణే నమః
ఓం దుర్వాససే నమః
ఓం వాసవాయ నమః
ఓం అమరాయ నమః 280
ఓం హైమాయ నమః

ఓం హేమకరాయ నమః
ఓం అయజ్ఞాయ నమః
ఓం సర్వధారిణే నమః
ఓం ధరోత్తమాయ నమః
ఓం లోహితాక్షాయ నమః
ఓం మహాక్షాయ నమః
ఓం విజయాక్షాయ నమః
ఓం విశారదాయ నమః
ఓం సంగ్రహాయ నమః 290
ఓం నిగ్రహాయ నమః
ఓం కర్త్రే నమః
ఓం సర్వచీరనివాసనాయ నమః
ఓం ముఖ్యాయ నమః
ఓం అముఖ్యాయ నమః
ఓం దేహాయ నమః
ఓం కాహలయే నమః
ఓం సర్వకామదాయ నమః
ఓం కాలప్రసాదాయ నమః
ఓం సుబలాయ నమః 300
ఓం బలరూపధృతే నమః
ఓం సర్వకామవరాయ నమః
ఓం సర్వదాయ నమః
ఓం సర్వతోముఖాయ నమః
ఓం ఆకాశనిర్విరూపాయ నమః
ఓం నిపాతినే నమః
ఓం అవశాయ నమః
ఓం ఖగాయ నమః
ఓం రౌద్రరూపాయ నమః
ఓం అంశవే నమః 310
ఓం ఆదిత్యాయ నమః
ఓం బహురశ్మయే నమః
ఓం సువర్చసినే నమః
ఓం వసువేగాయ నమః
ఓం మహావేగాయ నమః
ఓం మనోవేగాయ నమః
ఓం నిశాచరాయ నమః
ఓం సర్వవాసినే నమః
ఓం శ్రియావాసినే నమః
ఓం ఉపదేశకరాయ నమః 320
ఓం అకరాయ నమః
ఓం మునయే నమః
ఓం ఆత్మనిరాలోకాయ నమః
ఓం సంభగ్నాయ నమః
ఓం సహస్రదాయ నమః
ఓం పక్షిణే నమః
ఓం పక్షరూపాయ నమః
ఓం అతిదీప్తాయ నమః
ఓం విశాంపతయే నమః
ఓం ఉన్మాదాయ నమః 330
ఓం మదనాయ నమః
ఓం కామాయ నమః
ఓం అశ్వత్థాయ నమః
ఓం అర్థకరాయ నమః
ఓం యశసే నమః
ఓం వామదేవాయ నమః
ఓం వామాయ నమః
ఓం ప్రాచే నమః
ఓం దక్షిణాయ నమః

ఓం వామనాయ నమః 340
ఓం సిద్ధయోగినే నమః
ఓం మహర్షయే నమః
ఓం సిద్ధార్థాయ నమః
ఓం సిద్ధసాధకాయ నమః
ఓం భిక్షవే నమః
ఓం భిక్షురూపాయ నమః
ఓం విపణాయ నమః
ఓం మృదవే నమః
ఓం అవ్యయాయ నమః
ఓం మహాసేనాయ నమః 350
ఓం విశాఖాయ నమః
ఓం షష్టిభాగాయ నమః
ఓం గవాంపతయే నమః
ఓం వజ్రహస్తాయ నమః
ఓం విష్కంభినే నమః
ఓం చమూస్తంభనాయ నమః
ఓం వృత్తావృత్తకరాయ నమః
ఓం తాలాయ నమః
ఓం మధవే నమః
ఓం మధుకలోచనాయ నమః 360
ఓం వాచస్పత్యాయ నమః
ఓం వాజసనాయ నమః
ఓం నిత్యమాశ్రమపూజితాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం లోకచారిణే నమః
ఓం సర్వచారిణే నమః
ఓం విచారవిదే నమః
ఓం ఈశానాయ నమః
ఓం ఈశ్వరాయ నమః
ఓం కాలాయ నమః 370
ఓం నిశాచారిణే నమః
ఓం పినాకవతే నమః
ఓం నిమిత్తస్థాయ నమః
ఓం నిమిత్తాయ నమః
ఓం నందయే నమః
ఓం నందికరాయ నమః
ఓం హరయే నమః
ఓం నందీశ్వరాయ నమః
ఓం నందినే నమః
ఓం నందనాయ నమః 380
ఓం నందివర్ధనాయ నమః
ఓం భగహారిణే నమః
ఓం నిహంత్రే నమః
ఓం కాలాయ నమః
ఓం బ్రహ్మణే నమః
ఓం పితామహాయ నమః
ఓం చతుర్ముఖాయ నమః
ఓం మహాలింగాయ నమః
ఓం చారులింగాయ నమః
ఓం లింగాధ్యక్షాయ నమః 390
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం యోగాధ్యక్షాయ నమః
ఓం యుగావహాయ నమః
ఓం బీజాధ్యక్షాయ నమః
ఓం బీజకర్త్రే నమః

ఓం అధ్యాత్మానుగతాయ నమః
ఓం బలాయ నమః
ఓం ఇతిహాసాయ నమః
ఓం సకల్పాయ నమః
ఓం గౌతమాయ నమః 400
ఓం నిశాకరాయ నమః
ఓం దంభాయ నమః
ఓం అదంభాయ నమః
ఓం వైదంభాయ నమః
ఓం వశ్యాయ నమః
ఓం వశకరాయ నమః
ఓం కలయే నమః
ఓం లోకకర్త్రే నమః
ఓం పశుపతయే నమః
ఓం మహాకర్త్రే నమః 410
ఓం అనౌషధాయ నమః
ఓం అక్షరాయ నమః
ఓం పరమంబ్రహ్మణే నమః
ఓం బలవతే నమః
ఓం శక్రాయ నమః
ఓం నీతయే నమః
ఓం అనీతయే నమః
ఓం శుద్ధాత్మనే నమః
ఓం శుద్ధాయ నమః
ఓం మాన్యాయ నమః 420
ఓం గతాగతాయ నమః
ఓం బహుప్రసాదాయ నమః
ఓం సుస్వప్నాయ నమః
ఓం దర్పణాయ నమః
ఓం అమిత్రజితే నమః
ఓం వేదకారాయ నమః
ఓం మంత్రకారాయ నమః
ఓం విదుషే నమః
ఓం సమరమర్దనాయ నమః
ఓం మహామేఘనివాసినే నమః 430
ఓం మహాఘోరాయ నమః
ఓం వశినే నమః
ఓం కరాయ నమః
ఓం అగ్నిజ్వాలాయ నమః
ఓం మహాజ్వాలాయ నమః
ఓం అతిధూమ్రాయ నమః
ఓం హుతాయ నమః
ఓం హవిషే నమః
ఓం వృషణాయ నమః
ఓం శంకరాయ నమః 440
ఓం నిత్యంవర్చస్వినే నమః
ఓం ధూమకేతనాయ నమః
ఓం నీలాయ నమః
ఓం అంగలుబ్ధాయ నమః
ఓం శోభనాయ నమః
ఓం నిరవగ్రహాయ నమః
ఓం స్వస్తిదాయ నమః
ఓం స్వస్తిభావాయ నమః
ఓం భాగినే నమః
ఓం భాగకరాయ నమః 450
ఓం లఘవే నమః

ఓం ఉత్సంగాయ నమః
ఓం మహాంగాయ నమః
ఓం మహాగర్భపరాయణాయ నమః
ఓం కృష్ణవర్ణాయ నమః
ఓం సువర్ణాయ నమః
ఓం సర్వదేహినాం ఇంద్రియాయ నమః
ఓం మహాపాదాయ నమః
ఓం మహాహస్తాయ నమః
ఓం మహాకాయాయ నమః 460
ఓం మహాయశసే నమః
ఓం మహామూర్ధ్నే నమః
ఓం మహామాత్రాయ నమః
ఓం మహానేత్రాయ నమః
ఓం నిశాలయాయ నమః
ఓం మహాంతకాయ నమః
ఓం మహాకర్ణాయ నమః
ఓం మహోష్ఠాయ నమః
ఓం మహాహనవే నమః
ఓం మహానాసాయ నమః 470
ఓం మహాకంబవే నమః
ఓం మహాగ్రీవాయ నమః
ఓం శ్మశానభాజే నమః
ఓం మహావక్షసే నమః
ఓం మహోరస్కాయ నమః
ఓం అంతరాత్మనే నమః
ఓం మృగాలయాయ నమః
ఓం లంబనాయ నమః
ఓం లంబితోష్ఠాయ నమః
ఓం మహామాయాయ నమః 480
ఓం పయోనిధయే నమః
ఓం మహాదంతాయ నమః
ఓం మహాదంష్ట్రాయ నమః
ఓం మహాజిహ్వాయ నమః
ఓం మహాముఖాయ నమః
ఓం మహానఖాయ నమః
ఓం మహారోమ్ణే నమః
ఓం మహాకోశాయ నమః
ఓం మహాజటాయ నమః
ఓం ప్రసన్నాయ నమః 490
ఓం ప్రసాదాయ నమః
ఓం ప్రత్యయాయ నమః
ఓం గిరిసాధనాయ నమః
ఓం స్నేహనాయ నమః
ఓం అస్నేహనాయ నమః
ఓం అజితాయ నమః
ఓం మహామునయే నమః
ఓం వృక్షాకారాయ నమః
ఓం వృక్షకేతవే నమః
ఓం అనలాయ నమః 500
ఓం వాయువాహనాయ నమః
ఓం గండలినే నమః
ఓం మేరుధామ్నే నమః
ఓం దేవాధిపతయే నమః
ఓం అథర్వశీర్షాయ నమః
ఓం సామాస్యాయ నమః
ఓం ఋక్సహస్రామితేక్షణాయ నమః

ఓం యజుః పాదభుజాయ నమః
ఓం గుహ్యాయ నమః
ఓం ప్రకాశాయ నమః 510
ఓం జంగమాయ నమః
ఓం అమోఘార్థాయ నమః
ఓం ప్రసాదాయ నమః
ఓం అభిగమ్యాయ నమః
ఓం సుదర్శనాయ నమః
ఓం ఉపకారాయ నమః
ఓం ప్రియాయ నమః
ఓం సర్వస్మై నమః
ఓం కనకాయ నమః
ఓం కాంచనచ్ఛవయే నమః 520
ఓం నాభయే నమః
ఓం నందికరాయ నమః
ఓం భావాయ నమః
ఓం పుష్కరస్థ పతయే నమః
ఓం స్థిరాయ నమః
ఓం ద్వాదశాయ నమః
ఓం త్రాసనాయ నమః
ఓం ఆద్యాయ నమః
ఓం యజ్ఞాయ నమః
ఓం యజ్ఞసమాహితాయ నమః 530
ఓం నక్తాయ నమః
ఓం కలయే నమః
ఓం కాలాయ నమః
ఓం మకరాయ నమః
ఓం కాలపూజితాయ నమః
ఓం సగణాయ నమః
ఓం గణకారాయ నమః
ఓం భూతవాహ నసారథయే నమః
ఓం భస్మశయాయ నమః
ఓం భస్మగోప్త్రే నమః 540
ఓం భస్మభూతాయ నమః
ఓం తరవే నమః
ఓం గణాయ నమః
ఓం లోకపాలాయ నమః
ఓం అలోకాయ నమః
ఓం మహాత్మనే నమః
ఓం సర్వపూజితాయ నమః
ఓం శుక్లాయ నమః
ఓం త్రిశుక్లాయ నమః
ఓం సంపన్నాయ నమః 550
ఓం శుచయే నమః
ఓం భూతనిషేవితాయ నమః
ఓం ఆశ్రమస్థాయ నమః
ఓం క్రియావస్థాయ నమః
ఓం విశ్వకర్మమతయే నమః
ఓం వరాయ నమః
ఓం విశాలశాఖాయ నమః
ఓం తామ్రోష్ఠాయ నమః
ఓం అంబుజాలాయ నమః
ఓం సునిశ్చలాయ నమః 560
ఓం కపిలాయ నమః
ఓం కపిశాయ నమః
ఓం శుక్లాయ నమః

ఓం ఆయుషే నమః
ఓం పరస్మై నమః
ఓం అపరాయ నమః
ఓం గంధర్వాయ నమః
ఓం అదితయే నమః
ఓం తార్క్ష్యాయ నమః
ఓం సువిజ్ఞేయాయ నమః 570
ఓం సుశారదాయ నమః
ఓం పరశ్వధాయుధాయ నమః
ఓం దేవాయ నమః
ఓం అనుకారిణే నమః
ఓం సుబాంధవాయ నమః
ఓం తుంబవీణాయ నమః
ఓం మహాక్రోధాయ నమః
ఓం ఊర్ధ్వరేతసే నమః
ఓం జలేశయాయ నమః
ఓం ఉగ్రాయ నమః 580
ఓం వంశకరాయ నమః
ఓం వంశాయ నమః
ఓం వంశనాదాయ నమః
ఓం అనిందితాయ నమః
ఓం సర్వాంగరూపాయ నమః
ఓం మాయావినే నమః
ఓం సుహృదే నమః
ఓం అనిలాయ నమః
ఓం అనలాయ నమః
ఓం బంధనాయ నమః 590
ఓం బంధకర్త్రే నమః
ఓం సుబంధన విమోచనాయ నమః
ఓం సయజ్ఞారయే నమః
ఓం సకామారయే నమః
ఓం మహాదంష్ట్రాయ నమః
ఓం మహాయుధాయ నమః
ఓం బహుధా నిందితాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం శంకరాయ నమః
ఓం విశ్వలోచనాయ నమః 600
ఓం అధనాయ నమః
ఓం అమరేశాయ నమః
ఓం మహాదేవాయ నమః
ఓం విశ్వదేవాయ నమః
ఓం సురారిఘ్నే నమః
ఓం అహిర్బుధ్న్యాయ నమః
ఓం అనిలాభాయ నమః
ఓం చేకితానాయ నమః
ఓం హవిషే నమః
ఓం అజైకపాదే నమః 610
ఓం కాపాలినే నమః
ఓం త్రిశంకవే నమః
ఓం అజితాయ నమః
ఓం శివాయ నమః
ఓం ధన్వంతరయే నమః
ఓం ధూమకేతవే నమః
ఓం స్కందాయ నమః
ఓం వైశ్రవణాయ నమః
ఓం ధాత్రే నమః

ఓం శక్రాయ నమః 620
ఓం విష్ణవే నమః
ఓం మిత్రాయ నమః
ఓం త్వష్ట్రే నమః
ఓం ధ్రువాయ నమః
ఓం ధరాయ నమః
ఓం ప్రభవాయ నమః
ఓం సర్వగో వాయవే నమః
ఓం అర్యమ్ణే నమః
ఓం సవిత్రే నమః
ఓం రవయే నమః 630
ఓం ఉషంగవే నమః
ఓం విధాత్రే నమః
ఓం మాంధాత్రే నమః
ఓం భూతభావనాయ నమః
ఓం విభవే నమః
ఓం వర్ణవిభావినే నమః
ఓం సర్వకామగుణావహాయ నమః
ఓం పద్మనాభాయ నమః
ఓం మహాగర్భాయ నమః
ఓం చంద్రవక్త్రాయ నమః 640
ఓం అనిలాయ నమః
ఓం అనలాయ నమః
ఓం బలవతే నమః
ఓం ఉపశాంతాయ నమః
ఓం పురాణాయ నమః
ఓం పుణ్యచంచవే నమః
ఓం యై నమః
ఓం కురుకర్త్రే నమః
ఓం కురువాసినే నమః
ఓం కురుభూతాయ నమః 650
ఓం గుణౌషధాయ నమః
ఓం సర్వాశయాయ నమః
ఓం దర్భచారిణే నమః
ఓం సర్వేషాం ప్రాణినాం పతయే నమః
ఓం దేవదేవాయ నమః
ఓం సుఖాసక్తాయ నమః
ఓం సతే నమః
ఓం అసతే నమః
ఓం సర్వరత్నవిదే నమః
ఓం కైలాసగిరివాసినే నమః 660
ఓం హిమవద్గిరిసంశ్రయాయ నమః
ఓం కూలహారిణే నమః
ఓం కూలకర్త్రే నమః
ఓం బహువిద్యాయ నమః
ఓం బహుప్రదాయ నమః
ఓం వణిజాయ నమః
ఓం వర్ధకినే నమః
ఓం వృక్షాయ నమః
ఓం వకుళాయ నమః
ఓం చందనాయ నమః 670
ఓం ఛదాయ నమః
ఓం సారగ్రీవాయ నమః
ఓం మహాజత్రవే నమః
ఓం అలోలాయ నమః
ఓం మహౌషధాయ నమః

ఓం సిద్ధార్థకారిణే నమః
ఓం సిద్ధార్థాయ ఛందోవ్యాకరణోత్తరాయ నమః
ఓం సింహనాదాయ నమః
ఓం సింహదంష్ట్రాయ నమః
ఓం సింహగాయ నమః 680
ఓం సింహవాహనాయ నమః
ఓం ప్రభావాత్మనే నమః
ఓం జగత్కాలస్థాలాయ నమః
ఓం లోకహితాయ నమః
ఓం తరవే నమః
ఓం సారంగాయ నమః
ఓం నవచక్రాంగాయ నమః
ఓం కేతుమాలినే నమః
ఓం సభావనాయ నమః
ఓం భూతాలయాయ నమః 690
ఓం భూతపతయే నమః
ఓం అహోరాత్రాయ నమః
ఓం అనిందితాయ నమః
ఓం సర్వభూతానాం వాహిత్రే నమః
ఓం నిలయాయ నమః
ఓం విభవే నమః
ఓం భవాయ నమః
ఓం అమోఘాయ నమః
ఓం సంయతాయ నమః
ఓం అశ్వాయ నమః 700
ఓం భోజనాయ నమః
ఓం ప్రాణధారణాయ నమః
ఓం ధృతిమతే నమః
ఓం మతిమతే నమః
ఓం దక్షాయ నమః
ఓం సత్కృతాయ నమః
ఓం యుగాధిపాయ నమః
ఓం గోపాలినే నమః
ఓం గోపతయే నమః
ఓం గ్రామాయ నమః 710
ఓం గోచర్మవసనాయ నమః
ఓం హరయే నమః
ఓం హిరణ్యబాహవే నమః
ఓం ప్రవేశినాం గుహాపాలాయ నమః
ఓం ప్రకృష్టారయే నమః
ఓం మహాహర్షాయ నమః
ఓం జితకామాయ నమః
ఓం జితేంద్రియాయ నమః
ఓం గాంధారాయ నమః
ఓం సువాసాయ నమః 720
ఓం తపస్సక్తాయ నమః
ఓం రతయే నమః
ఓం నరాయ నమః
ఓం మహాగీతాయ నమః
ఓం మహానృత్యాయ నమః
ఓం అప్సరోగణసేవితాయ నమః
ఓం మహాకేతవే నమః
ఓం మహాధాతవే నమః
ఓం నైకసానుచరాయ నమః
ఓం చలాయ నమః 730

ఓం ఆవేదనీయాయ నమః

ఓం ఆదేశాయ నమః

ఓం సర్వగంధసుఖావహాయ నమః

ఓం తోరణాయ నమః

ఓం తారణాయ నమః

ఓం వాతాయ నమః

ఓం పరిధినే నమః

ఓం పతిఖేచరాయ నమః

ఓం సంయోగోవర్ధనాయ నమః

ఓం వృద్ధాయగుణాధికాయ నమః 740

ఓం అతివృద్ధాయ నమః

ఓం గుణాధికాయ నమః

ఓం నిత్య ఆత్మసహాయాయ నమః

ఓం దేవాసురపతయే నమః

ఓం పతయే నమః

ఓం యుక్తాయ నమః

ఓం యుక్తబాహవే నమః

ఓం దేవో దివిసుపర్వణాయ నమః

ఓం ఆషాఢాయ నమః

ఓం సుషాఢాయ నమః 750

ఓం ధ్రువాయ నమః

ఓం హరిణాయ నమః

ఓం హరాయ నమః

ఓం ఆవర్తమానేభ్యః వపుషే నమః

ఓం వసుశ్రేష్ఠాయ నమః

ఓం మహాపథాయ నమః

ఓం శిరోహారీ విమర్శాయ నమః

ఓం సర్వలక్షణలక్షితాయ నమః

ఓం అక్షరథయోగినే నమః

ఓం సర్వయోగినే నమః 760

ఓం మహాబలాయ నమః

ఓం సమామ్నాయాయ నమః

ఓం అసమామ్నాయాయ నమః

ఓం తీర్థదేవాయ నమః

ఓం మహారథాయ నమః

ఓం నిర్జీవాయ నమః

ఓం జీవనాయ నమః

ఓం మంత్రాయ నమః

ఓం శుభాక్షాయ నమః

ఓం బహుకర్కశాయ నమః 770

ఓం రత్నప్రభూతాయ నమః

ఓం రక్తాంగాయ నమః

ఓం మహార్ణవనిపానవిదే నమః

ఓం మూలాయ నమః

ఓం విశాలాయ నమః

ఓం అమృతాయ నమః

ఓం వ్యక్తావ్యక్తాయ నమః

ఓం తపోనిధయే నమః

ఓం ఆరోహణాయ నమః

ఓం అధిరోహాయ నమః 780

ఓం శీలధారిణే నమః

ఓం మహాయశసే నమః

ఓం సేనాకల్పాయ నమః

ఓం మహాకల్పాయ నమః

ఓం యోగాయ నమః

ఓం యుగకరాయ నమః

ఓం హరయే నమః
ఓం యుగరూపాయ నమః
ఓం మహారూపాయ నమః
ఓం మహానాగహనాయ నమః 7 9 0
ఓం వధాయ నమః
ఓం న్యాయనిర్వాపణాయ నమః
ఓం పాదాయ నమః
ఓం పండితాయ నమః
ఓం అచలోపమాయ నమః
ఓం బహుమాలాయ నమః
ఓం మహామాలాయ నమః
ఓం శశిహరసులోచనాయ నమః
ఓం విస్తారోలవణః కూపాయ నమః
ఓం త్రియుగాయ నమః 8 0 0
ఓం సఫలోదయాయ నమః
ఓం త్రిలోచనాయ నమః
ఓం విషణ్ణాంగాయ నమః
ఓం మణివిద్ధాయ నమః
ఓం జటాధరాయ నమః
ఓం బిందవే నమః
ఓం విసర్గాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం శరాయ నమః
ఓం సర్వాయుధాయ నమః 8 1 0
ఓం సహాయ నమః
ఓం నివేదనాయ నమః
ఓం సుఖజాతాయ నమః
ఓం సుగంధారాయ నమః
ఓం మహాధనవే నమః
ఓం గంధపాలీ భగవతే నమః
ఓం సర్వకర్మణాం ఉత్థానాయ నమః
ఓం మంథానో బహులో వాయవే నమః
ఓం సకలాయ నమః
ఓం సర్వలోచనాయ నమః 8 2 0
ఓం తలాయ నమః
ఓం కరస్థాలినే నమః
ఓం ఊర్ధ్వసంహననాయ నమః
ఓం మహతే నమః
ఓం ఛత్రాయ నమః
ఓం సుచ్ఛత్రాయ నమః
ఓం విఖ్యాతోలోకాయ నమః
ఓం సర్వాశ్రయః క్రమాయ నమః
ఓం ముండాయ నమః
ఓం విరూపాయ నమః 8 3 0
ఓం వికృతాయ నమః
ఓం దండినే నమః
ఓం కుండినే నమః
ఓం వికుర్వణాయ నమః
ఓం హర్యక్షాయ నమః
ఓం కకుభాయ నమః
ఓం వజ్రిణే నమః
ఓం శతజిహ్వాయ నమః
ఓం సహస్రపాదే నమః
ఓం దేవేంద్రాయ నమః 8 4 0
ఓం సర్వదేవమయాయ నమః
ఓం గురవే నమః

ఓం సహస్రబాహవే నమః
ఓం సర్వాంగాయ నమః
ఓం శరణ్యాయ నమః
ఓం సర్వలోకకృతే నమః
ఓం పవిత్రాయ నమః
ఓం త్రికకున్మంత్రాయ నమః
ఓం కనిష్ఠాయ నమః
ఓం కృష్ణ పింగళాయ నమః 850
ఓం బ్రహ్మాండ వినిర్మాత్రే నమః
ఓం శతఘ్నిపాశశక్తిమతే నమః
ఓం పద్మగర్భాయ నమః
ఓం మహాగర్భాయ నమః
ఓం బ్రహ్మగర్భాయ నమః
ఓం జలోద్భవాయ నమః
ఓం గభస్తయే నమః
ఓం బ్రహ్మకృతే నమః
ఓం బ్రహ్మణే నమః
ఓం బ్రహ్మవిదే నమః 860
ఓం బ్రాహ్మణాయ నమః
ఓం గతయే నమః
ఓం అనంతరూపాయ నమః
ఓం నైకాత్మనే నమః
ఓం తిగ్మతేజాః స్వయంభువాయ నమః
ఓం ఊర్ధ్వగాత్మనే నమః
ఓం పశుపతయే నమః
ఓం వాతరంహసే నమః
ఓం మనోజవాయ నమః
ఓం చందనినే నమః 870
ఓం పద్మనాళాగ్రాయ నమః
ఓం సురభ్యుత్తరణాయ నమః
ఓం నరాయ నమః
ఓం కర్ణికార మహాస్రగ్విణే నమః
ఓం నీలమౌళయే నమః
ఓం పినాకధృతే నమః
ఓం ఉమాపతయే నమః
ఓం ఉమాకాంతాయ నమః
ఓం జాహ్నవీధృతే నమః
ఓం ఉమాధవాయ నమః 880
ఓం వరో వరాహాయ నమః
ఓం వరదాయ నమః
ఓం వరణీయాయ నమః
ఓం సుమహాస్వనాయ నమః
ఓం మహాప్రసాదాయ నమః
ఓం దమనాయ నమః
ఓం శత్రుఘ్నే నమః
ఓం శ్వేతపింగళాయ నమః
ఓం పీతాత్మనే నమః
ఓం పరమాత్మనే నమః 890
ఓం ప్రయతాత్మనే నమః
ఓం ప్రధానధృతే నమః
ఓం సర్వపార్శ్వముఖాయ నమః
ఓం త్ర్యక్షాయ నమః
ఓం ధర్మసాధారణవరాయ నమః
ఓం చరాచరాత్మనే నమః
ఓం సూక్ష్మాత్మనే నమః
ఓం అమృతో గోవృషేశ్వరాయ నమః

ఓం సాధ్యర్షయే నమః
ఓం వసురాదిత్యాయ నమః 900
ఓం వివస్వతే సవితామృతాయ నమః
ఓం వ్యాసాయ నమః
ఓం సర్గాయ సుసంక్షేపాయ విస్తరాయ నమః
ఓం పర్యయెూపాయ నరాయ నమః
ఓం ఋతవే నమః
ఓం సంవత్సరాయ నమః
ఓం మాసాయ నమః
ఓం పక్షాయ నమః
ఓం సంఖ్యాసమాపనాయ నమః
ఓం కలాయై నమః 910
ఓం కాష్ఠాయై నమః
ఓం లవాయై నమః
ఓం మాత్రాయై నమః
ఓం ముహూర్తాహః క్షపాభ్యో నమః
ఓం క్షణేభ్యో నమః
ఓం విశ్వక్షేత్రాయ నమః
ఓం విశ్వబీజాయ నమః
ఓం లింగాయ నమః
ఓం ఆద్యో నిర్గమాయ నమః
ఓం సతే నమః 920
ఓం అసతే నమః
ఓం వ్యక్తాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం పిత్రే నమః
ఓం మాత్రే నమః
ఓం పితామహాయ నమః
ఓం స్వర్గద్వారాయ నమః
ఓం ప్రజాద్వారాయ నమః
ఓం మోక్షద్వారాయ నమః
ఓం త్రివిష్టపాయ నమః 930
ఓం నిర్వాణాయ నమః
ఓం హ్లాదనాయ నమః
ఓం బ్రహ్మలోకాయ నమః
ఓం పరాగతయే నమః
ఓం దేవాసురవినిర్మాత్రే నమః
ఓం దేవాసుర పరాయణాయ నమః
ఓం దేవాసుర గురవే నమః
ఓం దేవాయ నమః
ఓం దేవాసుర నమస్కృతాయ నమః
ఓం దేవాసుర మహామాత్రాయ నమః 940
ఓం దేవాసుర గణాశ్రయాయ నమః
ఓం దేవాసుర గణాధ్యక్షాయ నమః
ఓం దేవాసుర గణాగ్రణ్యే నమః
ఓం దేవాతిదేవాయ నమః
ఓం దేవర్షయే నమః
ఓం దేవాసురవరప్రదాయ నమః
ఓం దేవాసురేశ్వరాయ నమః
ఓం విశ్వాయ నమః
ఓం దేవాసురమహేశ్వరాయ నమః
ఓం సర్వదేవమయాయ నమః 950
ఓం అచింత్యాయ నమః
ఓం దేవతాత్మనే నమః

ఓం ఆత్మసంభవాయ నమః
ఓం ఉద్భిదే నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం వైద్యాయ నమః
ఓం విరజాయ నమః
ఓం నీరజాయ నమః
ఓం అమరాయ నమః
ఓం ఈడ్యాయ నమః 960
ఓం హస్తీశ్వరాయ నమః
ఓం వ్యాఘ్రాయ నమః
ఓం దేవ సింహాయ నమః
ఓం నరర్షభాయ నమః
ఓ విబుధాయ నమః
ఓం అగ్రవరాయ నమః
ఓం సూక్ష్మాయ నమః
ఓం సర్వదేవాయ నమః
ఓం తపోమయాయ నమః
ఓం సుయుక్తాయ నమః 970
ఓం శోభనాయ నమః
ఓం వజ్రిణే నమః
ఓం ప్రాసానాం ప్రభవాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం గుహాయ నమః
ఓం కాంతాయ నమః
ఓం నిజాయసర్గాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం సర్వపావనాయ నమః
ఓం శృంగిణే నమః 980

ఓం శృంగప్రియాయ నమః
ఓం బభ్రవే నమః
ఓం రాజరాజాయ నమః
ఓం నిరామయాయ నమః
ఓం అభిరామాయ నమః
ఓం సురగణాయ నమః
ఓం విరామాయ నమః
ఓం సర్వసాధనాయ నమః
ఓం లలాటాక్షాయ నమః
ఓం విశ్వదేవాయ నమః 990
ఓం హరిణాయ నమః
ఓం బ్రహ్మవర్చసాయ నమః
ఓం స్థావరాణాంపతయే నమః
ఓం నియమేంద్రియ వర్ధనాయ నమః
ఓం సిద్ధార్థాయ నమః
ఓం సిద్ధ భూతార్థాయ నమః
ఓం అచింత్యాయ నమః
ఓం సత్యవ్రతాయ నమః
ఓం శుచయే నమః
ఓం వ్రతాధిపాయ నమః 1000
ఓం పరాయ నమః
ఓం బ్రహ్మణే నమః
ఓం భక్తానాం పరమాగతయే నమః
ఓం విముక్తాయ నమః
ఓం ముక్తతేజసే నమః
ఓం శ్రీమతే నమః
ఓం శ్రీవర్ధనాయ నమః
ఓం జగతే నమః

ఇతి శమ్.